# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 03 జూన్, 2025 | 16 పేజీలు




6లో

మేడారం వనదేవతలకు కొత్త ఈవో మొక్కులు..!!







2లో

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు..

అభివృద్ధిలో పరుగులు తీస్తున్న ములుగు జిల్లా

మిస్ వరల్డ్ సుందరి మన్ననలను ఆకట్టుకున్న రామప్ప శిల్పాలుజిల్లా

అధికారులు చేస్తున్న సేవలను మరవలేము

12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో సీతక్క

ములుగు, జూన్ 2, ప్రభాతవార్త : ములుగు జిల్లా అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్నదని, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న అధికారుల సేవలను ఎన్నటికీ మర్చిపోలేమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

## రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



16లో



2లో

## పాలకులం కాదు మేము సేవకులం

ప్రజా సంక్షేమమే మా మొదటి కర్తవ్యం : మంత్రి పొంగులేటి

మేము పాల కులం కాదని సేవకులమని ప్రజా సంక్షేమం, శ్రేయస్సే మా మొదటి కర్తవ్యం అని రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, హౌసింగ్ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని కిలా వరంగల్ మైదానంలో జాతీయ జెండా ఎగురవేశారు అనంతరం ఆయన ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన ఉద్యమకారులకు, నగర ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, విద్యార్థులకు, పాత్రికేయులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

# పాలకులం కాదు మేము సేవకులం

## ప్రజా సంక్షేమమే మా మొదటి కర్తవ్యం : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త :** మేము పాల కులం కాదని సేవకులమని ప్రజా సంక్షేమం, శ్రేయస్సే మా మొదటి కర్తవ్యం అని రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, హౌసింగ్ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని కిలా వరంగల్ మైదానంలో జాతీయ జెండా ఎగురవేశారు అనంతరం ఆయన ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్బంగా ఇక్కడికి విచ్చేసిన ఉద్యమకారులకు, నగర ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, విద్యార్థులకు, పాత్రికేయులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రిగా ఈ వేడుకల్లో రెండవసారి పాలుపంచకోవడం నాకెంతో ఆనందంగా ఉతెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను అర్థం చేసుకొని దశాబ్దాల మన తెలంగాణ ఏర్పాటు కలను సాకారం చేసిన నాటి యూపీఏ ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ కి, నాటి ప్రధానమంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్ కి మరోసారి తెలంగాణ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నీళ్ళు, నిధులు, నియామకాలు నినాదంతో మనం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దకాలం దాటిపోయింది. డిసెంబర్ 7, 2023న ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పుడు మనం రెండో ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి యువత, మహిళలు, రైతుల ఆశలు నెరవేర్చడానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వచ్చాం. అదే సందర్భంలో అమరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి పలు కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నాం. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేము ప్రమాణస్వీకారం చేసిన నాడే చెప్పాం... మేము పాలకులం కాదు... సేవకులమని. నాటి నుంచీ నేటివరకూ అదేమాటకు మేము కట్టుబడి ఉన్నాం. ప్రజాశ్రేయస్సే ప్రథమ కర్తవ్యంగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నాం. ప్రజాప్రభుత్వం ఏర్పడేనాటికి తెలంగాణ రాష్ట్రానికి అధికారికంగా ఒక గీతం లేకపోవడం లోపంగా కనిపించింది. అందుకే, ఉద్యమకాలంలో ఉవ్వెత్తున స్ఫూర్తి రగిల్చిన సహజ కవి అందెశ్రీ రచించిన "జయజయహే తెలంగాణ



జననీ జయకేతనం.." గీతాన్ని అధికారిక గీతంగా ప్రకటించుకున్నాం. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షల ప్రతిరూపంగా 'తెలంగాణ తల్లి' నిలువెత్తు విగ్రహాన్నిరాష్ట్రానికి గుండెకాయవంటి సచివాలయంలో ఆవిష్కరించుకున్నాం. రాష్ట్రాన్ని సూచించే సంక్షి    ప్త అక్షరాలను టి.ఎస్ స్థానంలో టిజీగా పునరుద్ధరించాం. హైదరాబాద్ కోటీలోని మహిళా యూనివర్సిటీకి తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా నామకరణం చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు చేపట్టాం ఈ నేపథ్యంలో ఏడాదిన్నర క్రితం మన ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో పారదర్శక పాలన సాగించాలన్న మా సంకల్పానికి అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై శాసన సభ వేదికగా శ్వేతపత్రం సమర్పించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పదేళ్లలో విధ్వంసమైన ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకుంటూ అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను క్రమక్రమంగా అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

*అభివృద్ధిలో పరుగులు తీస్తున్న ములుగు జిల్లా*

*మిస్ వరల్డ్ సుందరి మన్ననలను ఆకట్టుకున్న రామప్ప శిల్పాలు.*

*జిల్లా అధికారులు చేస్తున్న సేవలను మరవలేము.*

*12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క*

**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :** ములుగు జిల్లా అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్నదని, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న అధికారుల సేవలను ఎన్నటికీ మర్చిపోలేమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సోమవారం 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తంగడి మైదానంలో జరిగిన కార్యక్రమంలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం పోలీసు వందనము స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ప్రజలను ఉద్దేశించి సీతక్క మాట్లాడుతూ పేదల సంక్షేమం, సమగ్ర పాలసీ ల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్ లక్ష్యాలను సాధించడానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పేరుతో ముందుకు సాగుతున్నదని, ఈ డివిజన్ డాక్యుమెంట్ భవిష్యత్తు తెలంగాణకు భగవద్గీతగా మారి తెలంగాణ రాష్ట్ర రూపు రేఖలు మార్చేస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో పలు పథకాలను అందచేయడం జరుగుతుందని, దీంతో పాటు మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణం చేయడానికి మహాలక్ష్మి ృ పథకాన్ని అమలు చేస్తున్నదని అన్నారు. అంతేకాకుండా ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలని లక్ష   ్యంతో 500 రూపాయలకే వంట గ్యాస్ అందచేయడం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తును అందించడం జరుగుతున్నదని అన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం అందించడంతో పాటు చిన్నారి పిల్లలకు బాలామృతం అందజేయడం జరుగుతుందని, గతంలో వికలాంగులను గుర్తించడం కోసం ఏడు రకాల వైఫల్యాలు మాత్రమే సదరం క్యాంపుల్లో గుర్తించగా నేడు 21 రకాల వైకల్యాలను గుర్తించి గుర్తింపు పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కల్యాణ లక్ష్మి ృ / షాదీ ముబారక్ పథకం ద్వారా పేదలకు ఒక లక్ష 116 రూపాయలు అందించడం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పేదలకు పని దినాలు కల్పించడం, రైతు రుణమాఫీ కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. పౌరసరఫరాల శాఖ ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, ఈ నెల ఒకటో తేదీ నుండి ఆగస్టు వరకు మూడు నెలలకు సరిపడా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఎస్సీ వర్గీకరణ చేయడంతో పాటు రాష్ట్రంలో కుల గణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఒక సంవత్సరంలోనే రాష్ట్రంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అన్ని కులాల విద్యార్థినీ విద్యార్థులు ఒకే చోట విద్యాభ్యాసం చేయడానికి యంగ్ ఇండియా సమీకృత నిర్మించడం జరుగుతున్నదని, నిరుపేదలకు సొంతింటి కల నిజం చేయాలన్న ఉద్దేశంతో 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం చురుకుగా కొనసాగుతున్నదని, గిరిజనుల భూములకు సాగునీరు, విద్యుత్ సదుపాయం కల్పించడం కోసం ఇందిరా సౌర గిరిజల వికాసం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ప్రపంచ సుందరీమణుల పోటీలను రాష్ట్రంలో నిర్వహించి విజ యం సాధించడంతో పాటు 33 దేశాల సుందరిమణులు యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించి ఫిదా అయ్యారని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భూ భారతి చట్టం తెచ్చి రైతులకు ఇబ్బందులు కలగకుండా పట్టాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో నూతనంగా మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వం వైద్యశాలల ద్వారా మెరుగైన వైద్య సేవలను అందిం చడం జరుగుతుందని అన్నారు. గిరిజన అభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రహదారులు భవనాల శాఖ ద్వారా పలు రకాల భవనాలను నిర్మించడంతో పాటు లింక్ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేస్తున్నామని, నూతన కలెక్టర్ భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అటవీ శాఖ ద్వారా జిల్లాలో బ్లాక్ బెర్రీ ఐలాండ్ అరణ్య క్యాంప్, లక్నవరం జంగిల్ క్యాంప్, ట్రెక్కింగ్ మార్గాలు, బోగత జలపాతం, రాక్షస గుహలతో పాటు పలుచోట పర్యాటక ప్రాంతాలను ఏర్పాటు చేసి దేశ విదేశాలను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దడం జరిగిందని వివరించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని, రానున్న రోజులలో జిల్లా అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని సీతక్క తెలిపారు.




## ఐఐటి అడ్వాన్స్డ్ ఫలితాలలో

# "అల్ఫోర్స్" అద్భుత విజయం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

ఐఐటి అడ్వాన్స్డ 2025 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిద క్యాటగిరీలలో జాతీయస్థాయిలో అద్బుత ర్యాంకులు సాదించినట్లుఅల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం కరీంనగర్ అల్ఫోర్స్ లో ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు... అందులోఅజ్మీరాపురుషోత్తం నాయక్ 166వ ర్యాంకు సాదించగా, పి.ఎన్. సాయిధృవ 557, ఎన్. అనిరుద్సాయి 657, బి. అదిత్యా 945, బి.చైశ్రవ్ రాజు 1640, ఇ. శశిలాల్ 1899, కె. విరేంద్రప్రసాద్ 2120, డి. కార్తిక్ 2150, ఎస్. విఘ్నేష్ 2293, డి. అభిరామ్ 2349, ఎ. శశిప్రితమ్ 2463, ఇ. అంకీత్సాయి 2613, మహ్మద్బులాక్ 2766, డి. విశాల్ 2917 ర్యాంకులు సాదించి "అల్ఫోర్స్" ఖ్యాతిని మరింత పెంచారని ఆయన తెలిపారు. 1,000 లోపు 4 మంది విద్యార్థులు, 2,000 లోపు 11 మంది విద్యార్థులు, 3,000 లోపు 19 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడము విశేషమన్నారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల ఆహర్నిష కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయన్నారు. ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ అందించిన ఐఐటి కోచింగ్ ద్వారా ప్రతిష్టాత్మక ఐఐటిలలో సీట్లు సాదించే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. నీట్, ఎప్సెట్లలో కూడా అల్ఫోర్స్ చిన్నారులు అద్బుతంగా రాణించారనీ అన్నారు. ఐఐటి2025 ఫలితాలలో అద్బుత ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ అణిముత్యాలను, వారి తల్లిదండ్రులను మన:స్ఫూర్తిగా అభినందిస్తున్నాను అని చెప్పారు. ఇంతటి ఘనవిజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. సోమవారం కరీంనగర్జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్లో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా అడిషనల్ కలెక్టర్ లక్షీ   ృ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ృ ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఖాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా మునిసిపల్, మెప్మా సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ సువార్త, అసిస్టెంట్ కమిషనర్ వేణు, మెప్మా పీడీ వేణుమాధవ్ పాల్గొన్నారు.



## నేటి నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

ఐనవోలు,జూన్ 02,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమ స్యల పరిష్కారం కోసం నేటి నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వ హించడం జరుగుతుందని తాసిల్దా ర్ విక్రమ్ కుమార్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.గ్రామా ల్లో నేటి నుండి ఈనెల 19వ తేదీ వరకు రెవెన్యూ సదస్సు లు నిర్వహి స్తున్నట్లు తెలిపారు.రెవెన్యూ సద స్సులు గ్రామాల వారిగా వివరాలు ఇలా ఉన్నాయి.తేది. 03.06.2025 మంగళవారం పున్నేలు గ్రామ పం చాయతీ కార్యాలయం.తేదీ 04. 06.2025 బుధవారం రోజున వన మాల కనపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం.తేది: 05.06.2025 గురువారం రోజున పంతిని గ్రామపంచాయతీ కార్యాలయం. తేది :06.06.2025 శుక్రవారం రోజున వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు, తేదీ 09.06. 2025 సోమవారం రో జున నందనం గ్రామ పంచాయతీ నందు,తేది:10.06.2025 మంగళ వారం రోజున నందనం రెవెన్యూ శి వారులో గ్రామ పంచాయతీ లింగ మోరి గూడెం నందు,తేదీ:11.06. 2025 బుధవారం రోజున శ్రీబీ సింగారం నందు,తేదీ:12.06.2025 గురువారం రోజున కొండపర్తి రైతు వేదికనందు, తేదీ 13.06.2025 శుక్రవారం రోజున కొండపర్తి రైతు వేదిక నందు,తేదీ:16.06.2025 సోమవారం రోజున గ్రామ పంచా యతీ కార్యాలయం కక్కిరాలపల్లి నందు,తేది :17.06.2025 మంగ ళవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయం గర్మిళ్లపల్లి నందు, తేది :18.06.2025 బుధవారం రోజున రైతు వేదిక ఐనవోలు నం దు.తేది: 19.06.2025 గురువారం రోజున రైతు వేదిక ఐనవోలు నం దు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు .

## నేరాలు-దారుణాలు

## కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో, ప్రభాతవా

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా వరంగల్ లోని కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ పి. వి. నంద కుమార్ రెడ్డి జాతీయ జెండా ఎగుర వేసారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ లో వైద్య విద్యా అభివృద్ధి కోసం మన వంతు క్రుషి చేయాలని సందేశం ఇచ్చారు.



## గీసుకొండ మండలం మెజిస్ట్రేట్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు.

గీసుకొండ,జూన్ 02,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా గీసుకొండ ఎమ్మార్వో ఆఫీసులో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మార్వో గారు వారి యొక్క సిబ్బందితో కలిసి జండా ఆవిష్కరణ



గావించారు ఈ వేడుక చాలా ఆనందంతో ఉత్సాహంతో మండల ప్రజల మరియు అధికారులు అందరూ కలిసి చాలా గొప్పగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఎమ్మార్వో గారు మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దినోత్సవం జరుపుకుంటున్నాందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఎందుకంటే తెలంగాణ ప్రజల అభివృద్ధి జీవన విధానము మెరుగుపడుతుంది అని అన్నారు. మేము ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని ప్రజలు మా విభాగానికి సంబంధించిన సమస్యలు ఏమున్నా వాటిని మాకు తెలియవరచాలని మేము వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేశారు.ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి వారి సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు.

## నిరక్షరాస్యులకు అక్షర సామర్థ్యాలను పెంపొందించాలి.

**డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య, ఇల్లంద హెచ్ఎం విజయ.**

వరంగల్ కలెక్టరేట్ జూన్ 2 (ప్రభాతవార్త):

గ్రామాల్లో చదువురాని నిరక్షరాస్యులను గుర్తించి, వారికి అక్షర సామర్థ్యాలను పెంపొందించుటకు గ్రామైక్య సంఘాల అధ్యక్షులు వివో ఏ లు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమన్వయ సహకారంతో కృషి చేయాలని సెర్ప్డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య, ఇల్లంద కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయ లు సూచించారు సోమవారం జిల్లాలోని వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో నల్లబెల్లి ఉప్పరపల్లి చెన్నారం కట్య్రాల ఇల్లంద కుమ్మరిగూడెం కడారిగూడెం రామ్దాన్ తండా చంద్రుతండా గ్రామాల ప్రధానోపాధ్యాయులకు వివో ప్రతినిధులకు టాస్, ఉల్లాస్ కార్యక్రమం పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ... వివిధ కారణాల చేత పదవ తరగతి ఇంటర్ చదవకుండా చదువు మానేసిన వారిని గుర్తించి టాస్ కార్యక్రమంలో భాగంగా ఓపెన్ స్కూల్లో చదువుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. ఓపెన్ స్కూల్లో ఉత్తీర్ణులైన వారు కూడా రెగ్యులర్ విద్యతో సమానమేనని తెలియవరచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. 2023 మూడు నుండి కేంద్ర ప్రభుత్వం 2026 వరకు అమలు చేస్తున్న ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. గ్రామంలో 20 సంవత్సరాల పైబడి 60 సంవత్సరాల లోపు గల నిరక్షరాస్యులను గ్రామ ఐక్య సంఘానికి 60 మంది చొప్పున గుర్తించి అందులో పది మందికి ఒకరి చొప్పున ట్యూటర్లను నియమించుటకు గ్రామైక్య సంఘాల ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నిర్దేశించిన గడువులోగా ఉల్లాస్ కార్యక్రమాన్ని పూర్తి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ గోలి కొమరయ్య ఇల్లంద హెచ్ఎం విజయ కాంప్లెక్స్ పరిధిలోని నల్లబెల్లి ఉప్పరపల్లి కడారిగూడెం రామోజీ కుమ్మరిగూడెం కట్య్రాల రామ్దాన్ తండా చంద్రు తండా ల ప్రధానోపాధ్యాయులు విఓ అధ్యక్షులు అప్సర స్వప్న కట్ట రజిత వివోఏలు కత్తి స్రవంతి పద్మ ఆకుల స్రవంతి హైమ మమత రమ తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గీసుకొండ,జూన్ 02,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ లో భాగంగా 2 6 2025 రోజు రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు అందులో భాగంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రాథమిక పాఠశాల



ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరణలు చేశారు ఈ కార్యక్రమంలో సహోదయోగులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని కనుల పండుగగా నిర్వహించుకున్నారు విద్యార్థిని విద్యార్థులు ఆనందోత్సవాలను వెలిబుచ్చారు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీటిలో పాల్ గారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల యొక్క డ్రాప్ అవుట్ ను తగ్గించి పాఠశాలలో నూతన విద్యార్థులను చేర్పించడానికి అహర్నిశలు మా ఉపాధ్యాయ బృందం అంతా కృషి చేస్తామని అన్నారు అదేవిధంగా విద్య బోధనలో నూతన మెలకువలు ప్రదర్శిస్తూ బోధించాలని మరియు విద్యార్థులు అధిక మార్పులు సాధించడానికి ప్రయత్నించాలని దీనిలో విద్యార్థులలో దీనితో విద్యార్థులలో ఆక్టివిటీస్ ను డెవలప్ చేయాలని ఉపాధ్యాయ బృందాన్ని కోరారు

## ఎల్కతుర్తి లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

ప్రభాత వార్త ఎల్కతుర్తి.

మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో తో పాటు ప్రభుత్వ కార్యాలయ ల్లో తాసిల్దార్ కార్యాలయం వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి అధికారులు అనాధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రవీణ్ కుమార్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జగత్ సింగ్ జండా ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు..



## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ముహూర్తం ఖరారు.......

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలంలోని దామెర గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను పూర్తి చేసుకున్నట్లు కమిటీ అధ్యక్షులు గుర్రపు శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 076 2025 శనివారం రోజున జరిగే విగ్రహ ఆవిష్కరణ సందర్భంగాదామెర. గ్రామంలో ఉంటుందని ప్రజలు మేధావులు అణగారిన వర్గాల నాయకులు ఎస్సీ, బీసీ మైనారిటీల నాయకులు కవులు కళాకారులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా అన్నారు సోమవారం రోజున పోస్టర్ ఆవిష్క ఆవిష్కరణలో భాగంగా వివేకరులతో మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

## గీసుకొండ మండల రక్షక బట నిలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

గీసుకొండ,జూన్ 02,ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ కార్యక్రమంలో భాగంగా గీసుకొండ మండలంలోని పోలీస్ స్టేషన్లో తెలంగాణ అవతరణ దినోత్సవం చాలా ఘనంగా జరిగింది .ఇన్స్పెక్టర్ మహేందర్ గారు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ వేడుకలలో ఎస్సైలు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని, దిగ్విజయం చేయడం జరిగింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా ఇనిస్పెక్టర్ గారు మాట్లాడుతూ గీసిగొండ మండలంలో శాంతి భద్రతలను కాపాడటమే మా యొక్క విధి అంటూ ప్రజలకు మా మీద ఉన్న నమ్మకాన్ని ఎప్పుడు వమ్ము చేయమని తెలిపారు అదే విధంగా ప్రజల యొక్క శాంతి భద్రతల పరిరక్షణకు ఎల్లవేళలా కృషి చేయగలమని సిబ్బందికి సలహాలు సూచనలు ఎల్లప్పుడూ ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని, అహర్నిశలు ప్రజా సేవలో నిమగ్నమవుతామని తెలిపారు






# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**-కాటారం తహశీల్దార్ నాగరాజు**

**-నేటి నుండి 20వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు**

కాటారం, జూన్ 2, ప్రభాతవార్త

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు ప్రకటనలో పేర్కొన్నారు. భూభారతి చట్టం అమలులో భాగంగా నేటి నుండి ఈనెల 20వ తేదీ వరకు కాటారం మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి రెవెన్యూ సదస్సులో భూయజమానులు రైతులు తమ భూమి రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, ఏ ఇతర భూసమస్యలు ఉన్న నేటి తేదీ నుండి నిర్వహించే రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కావున ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

-రెవెన్యూ సదస్సులు రోజు వారి షెడ్యూల్ వివరాలు...



నేడు బయ్యారం, ఆదివారంపేట గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 4న బొప్పారం, దామెరకుంట గ్రామాల్లోని సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, 5వ తేదీ చిదినేపల్లి, ధన్వాడ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, 6న చింతకాని, ధర్మసాగర్ గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, 9న దేవరాంపల్లి, గూడురు గ్రామాలకు సంబంధించిన గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, 10న గారెపల్లి, గుమ్మళ్లపల్లి గ్రామాలకు సంబంధించిన గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, 11న కంబాలపాడ్‌కు సంబంధించిన సదస్సు కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అదేవిధంగా గుండ్రాత్‌పల్లి సదస్సు గుండ్రాత్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో, 12న కాటారం సదస్సు కాటారం రైతువేదికలో అదేవిధంగా జాదరావుపేట రెవెన్యూ సదస్సు జాదరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో, 13న కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో, మల్లారం సదస్సు ప్రైమరీ స్కూల్ మల్లారంలో, 16న మేడిపల్లి, ఒడిపిలవంచ గ్రామల సదస్సులు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, 17న నస్తూర్‌పల్లి, రఘుపల్లి గ్రామల రెవెన్యూ సదస్సులు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, 18న నల్లగుంట(డిసర్టేడ్ విలేజ్), పోతులవాయి సదస్సులు ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అదేవిధంగా రేగులగూడెం రెవెన్యూ సదస్సు రేగులగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో, 19న మోరేపల్లి(డిసర్టేడ్ విలేజ్) సదస్సు ప్రతాపగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో, వీరాపూర్ రెవెన్యూ సదస్సు వీరాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో, 20న సుందరాజ్‌పేట సదస్సు కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో, విలాసాగర్ రెవెన్యూ సదస్సు విలాసాగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ నాగరాజు తెలిపారు. కావున సంబంధీకులు పైన పేర్కొన్న షెడ్యూల్ జాబితా ప్రకారం ఆయా తేదీలల్లో హాజరై తమ సమస్యలను దరఖాస్తు ద్వారా సమర్పించుకోవాలని తెలిపారు.

## పిఏసిఎస్ ఆధ్వర్యంలో అవతరణ దినోత్సవ వేడుకలు

**-జెండాను ఆవిష్కరించిన చైర్మన్ తోటపల్లి ప్రశాంత్**

కాటారం, జూన్ 2, ప్రభాతవార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారేపల్లి (కె) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా అధ్యక్షులు తోటపల్లి ప్రశాంత్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ మహోత్సవం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, వైస్ చైర్మన్ దబ్బేట స్వామి, మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి-రమేష్, డైరెక్టర్లు జక్కుల అజయ్ కుమార్, బాసాని హిమాకర్, వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బండి రమేష్, దండ్రు రాజయ్య మరియు గద్దె సమ్మిరెడ్డి, చీమల సందీప్, చీమల రాజు, కుంభం రమేష్ రెడ్డి, అంగజాల అశోక్ కుమార్, భూపెల్లి రాజు, కొట్టె ప్రభాకర్, వెంకట్ రెడ్డి, ఎలుబాక సుజాత, నాయిని శ్రీనివాస్, గౌని సుధాకర్, తిరుపతి రెడ్డి, కడారి విక్రమ్, మరియు సీఈఓ ఎడ్ల సతీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మహాముత్తారం, జూన్ 2, ప్రభాతవార్త



ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు మహాముత్తారం మండలంలో ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ జెండాను ఎగురవేయగా, ఎంపీడీఓ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు జెండాను ఏ గుర వేశారు. పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సోమా శాంత కుమార్ జెండాను ఎగురవేశారు. మండలకేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి జెండాను ఎగురవేశారు. మండలంలోని ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు జెండాలను ఎగురవేసి స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఆయా శాఖల అధికారులు, ఆయా పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## సబ్ పోస్ట్ మాస్టర్‌గా బుర్రి శ్రీనివాస్

మహాముత్తారం, జూన్ 2, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ పోస్టాఫీస్ కార్యాలయానికి సబ్ పోస్ట్ మాస్టర్‌గా బుర్రి శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..స్వంత గ్రామంలో విధులు నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. సబ్ పోస్టాఫీసు పరిధిలోని ప్రతి ఇంటికి పోస్టాఫీసు పథకాలను చేరవేసేలా కృషి చేస్తానని తెలిపారు. సేవింగ్స్ బ్యాంక్, రికవరింగ్, డిపాజిట్, సుకన్య, ఆర్‌పిఎల్‌ఐ వంటి పథకాలను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మతిస్థిమితం లేని మహిళా దుర్మరణం

మహదేవపూర్, జూన్ 2, ప్రభాతవార్త

ఒక సంవత్సరం కాలం నుండి మతిస్థిమితం సరిగా లేక రోడ్డుపైన తిరుగుతుండే సుంకే గౌరక్క అనే మహిళా ఆదివారం సుమారు రాత్రి 8గంటలకు మహాదేవపూర్‌లోని పెట్రోల్ బంక్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొన్నట్లు మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తెలిపారు. కాగా ఆమెకు తలకు రక్త గాయం అయిందని, వెంటనే మహదేవపూర్‌లోని గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకొని రాగా డాక్టర్ పరిశీలించి మెరుగైన చికిత్స కోసం 100 పడకల ఆసుపత్రి భూపాలపల్లికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ చనిపోయినట్లు డాక్టర్ నిర్ధారించినట్లు తెలిపారు. మృతురాలి కొడుకు అయిన సుంకే రాజన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే.పవన్ కుమార్ తెలిపారు.

## నేటి నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

మహాముత్తారం, జూన్ 2, ప్రభాతవార్త

నేటి నుండి ఈనెల 17వరకు మహాముత్తారం మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని మహాముత్తారం తహశీల్దార్ దండు శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున సంబంధిత ప్రజలు ఇట్టి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.

## మంతెన శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటాం

**-పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ**

**-గంగారంలో వారి కుటుంబానికి పరామర్శ**

కాటారం, జూన్ 2, ప్రభాతవార్త



కాటారం మండలంలో పర్యటించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ గంగారంలో ఇటీవల మృతి చెందిన మంతెన శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలల్లో పారిశుద్ధ్య పనులల్లో విధులు నిర్వహించిన శ్రీనివాస్ ఎండ దెబ్బతో మృతి చెందగా సోమవారం వారి కుటుంబాన్ని పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని ఎంపి హామీ ఇచ్చారు.

# గిరిజన కుటుంబం భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పూల్‌సింగ్**

**-కాటారం తహశీల్దార్ నాగరాజుకు వినతి**

కాటారం, జూన్ 2, ప్రభాతవార్త



సామ బాలచందర్, వారి కుటుంబ సభ్యులు నకిలి పత్రాలు సృష్టించిన వారి ద్వారా భూమిని కొనుగోలు చేసి రెవెన్యూ రాకార్డులలో నమోదు చేసుకొని గిరిజన కుటుంబం భూమిని కబ్జా చేయుటకు ప్రయత్నిస్తున్న సదరు వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరుతూ కాటారం తహశీల్దార్ నాగరాజుకు సోమవారం వినతి పత్రాన్ని అందజేసినట్లు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్‌సింగ్ ప్రకటనలో ఆరోపించారు. కాటారం మండలం బయ్యారం గ్రామానికి చెందిన నాయకపోడ్ కులానికి చెందిన రామినేని లక్ష్మయ్య 1950నుండి ప్రభుత్వ భూమిని పోడు చేసుకొని వ్యవసాయం చేసుకుంటూ వివిధ రకాల పంటలను పండిస్తూ ఫలితంను అనుభవిస్తూ కుటుంబంను పోషించుకునేవారని తెలిపారు. అంతేకాకుండా కాస్తుకు, కబ్జాకు ఉంటూ భూమి శిస్తులు చెల్లించి రెవెన్యూ రికార్డులలోని సేత్వార్, పహణీలలో ఉంటూ పట్టా పాసుబుక్‌లను పొంది 1961నుండి 1975వరకు పట్టాదారుగా ఉన్నారని కానీ వారు కాని వారి కుటుంబ సభ్యులు గాని ఎవ్వరికీ అమ్మలేదని, వీరి ఆధీనంలోనే ఉందన్నారు. సర్వ హక్కులు కలిగి వారసత్వంగా వచ్చిన వీరి ఆధీనంలో ఉన్న భూమిపై కొంతమంది వచ్చి పంటలను నాశనం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నకిలి పత్రాల ద్వారా రెవెన్యూ రికార్డులలో అక్రమంగా నమోదు చేసుకొని కబ్జా చేయుటకు ప్రయత్నిస్తున్న వారి వాస్తవాలు, రుజువుల ఆధారంగా రికార్డులను పరిశీలించి గిరిజన కుటుంబం భూమిని కబ్జా చేయుటకు ప్రయత్నిస్తున్న సదరు వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పూల్‌సింగ్‌తో పాటు జాతీయ మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జెల్ల ప్రభాకర్, మాల మహానాడు జిల్లా నాయకులు బొబ్బిలి రాజు, నాయకపోడు సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ పోషయ్య తదితరులు ఉన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్త సుభేదారి:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎగురవేశారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. త్రివర్ణ పతాకం ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ స్వరాష్ట్రం సాధించేందుకు పోరాడిన అమరవీరుల త్యాగాలను రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో స్మరించుకుంటున్నామని పేర్కొన్నారు. తెలంగాణ దేశంలోనే యంగెస్ట్ రాష్ట్రం అని, అన్ని రంగాల్లో రాష్ట్రం ముందుకెళుతుందన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు రాష్ట్రం అభివృద్ధికి సంక్షేమానికి మరింత కృషి చేసి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్కౌట్స్, గైడ్స్ కు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.






## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఏఐసిసి సభ్యులు బుద్ధిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

### ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త సుబేదారి:

స్వరాష్ట్ర సాధనలో ప్రాణత్యాగులైన అమరవీరులను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు..ఈ సందర్భంగా బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధన ఏర్పాటుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన శ్రీమతి సోనియా గాంధీ గారికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. తెలంగాణ ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు..తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియామ్మకు తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు.. స్వరాష్ట్ర సాధనలో సబ్బండా వర్గాలు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు కలలుగానే మిగిలిపోయాయని అన్నారు.... తెలంగాణ రాష్ట్రం పుష్కరకాలంలో అడుగులు వెస్తున్న క్రమంలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రజాపాలనలో కార్యరూపం దాలుస్తున్నాయని బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు....ఈ కార్యక్రమంలో గ్రేటర్ కార్పోరేషన్ కాంగ్రేసు పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, నాయిని లక్కారెడ్డి,ఐయన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కూర వెంకట్, యువజన నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి,మల్లికాంభ మనోవికాస కేంద్రం రాంలీలా,కళ్యాన్,యువజన కాంగ్రెస్ నాయకులు కౌటిల్ రెడ్డి. తుమ్మటి బుచ్చి రాజు డివిజన్ అధ్యక్షులు శోభన బోయిన కుమార్ యాదవ్, సంక్షేమ సంఘాల నాయకులు, కాంగ్రెస్ మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బీసి సెల్, ఎస్సి సెల్,మైనారిటీ సెల్,లేబర్ సెల్ నాయకులు, విళీగి। నాయకులు, సేవదళ్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్,పాటు మల్లికాంబ మనోవికాస కేంద్రం ఉపాధ్యాయులు, సంవరక్షులు తదితరులు పాల్గొన్నారు..



## తెలంగాణకు శాపం నాడు నేడు కాంగ్రెస్సే

**మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు**

**తెలంగాణకు పునర్ అంకితం అవుదాం**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, దాస్యం వినయ్ భాస్కర్**

జూన్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహించారు. మొదట జాతిపిత మహాత్మా గాంధీ ఫోటో కు పూల మాల వేశారు, అనంతరం జాతీయ జెండాను ముఖ్య అతిథి మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు ఆవిష్కరించారు.పార్టీ కార్యాలయ ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి, తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్ చారి ఫోటోకు, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఫొటోకు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోకు, పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ జెండాను దాస్యం వినయ్ భాస్కర్ ఎగరవేశారు.ముఖ్యఅతిథి కెప్టెన్ లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ... 60 ఏళ్ల తెలంగాణ కలను సహకారం చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు.నాలుగున్నర కోట్ల ప్రజలు పోరాటం, అమరవీరుల బలిదానాలు, టీఆర్ఎస్ పార్టీ పోరాటం తెలంగాణ స్వరాష్ట్రాన్ని సహకారం చేసింది. నాడు నేడు కాంగ్రెస్ తెలంగాణకు చేసిందేమీ లేదు.10 ఏళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. ఈ 18 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైంది.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...తెలంగాణకు పునర్ అంకితం అవుదాం...తెలంగాణ ను కొట్లాడి సాధించుకున్నాం, సాధించిన తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే అగ్ర భాగాన నిలిపిన నేత కేసిఆర్, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేడు అంగరంగ వైభంగా గులాబీ శ్రేణులు రాష్ట్ర అవతరణ వేడుకలు కేసీఆర్ నాయకత్వంలో నిర్వహించుకోవడం జరుగుతుంది.తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ నాటి ఉద్యమ స్మృతులను ఉద్యమకారులందరూ నేడు మరొకసారి నెమర వేసుకుంటున్నారు. నాడు ఎట్లుండే తెలంగాణ... పదేళ్ల కేసీఆర్ పాలన తరువాత అద్భుతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది..నాడు 14 ఏళ్ల క్రితం కేసీఆర్ ఒక్కడి గా మొదలై కోట్లాది మంది ప్రజలను పోగుచేసి తెలంగాణ స్వరాష్ట్ర కలను సహకారం చేశారు. కేసీఆర్ 10 ఏండ్ల పాలనలో తెలంగాణలో విద్యా వైద్య విప్లవాన్ని తీసుకొచ్చారు. దండుగన్న సాగును పండుగ చేశారు. రానున్న రోజుల్లో పార్టీ నిర్మాణం లో మరింత బలోపేతం చేసుకుందాం.మళ్లీ కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేసుకుందాం, కాంగ్రెస్ పార్టీ అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ ఆగమవుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన... 420 హామీలు, ఆరు గ్యారెంటీలను 18 నెలల కాలంలో అమలు చేసిన పాపాన పోలేదు,ఆత్మహత్యల తెలంగాణ, ఆకలికేకల తెలంగాణ మళ్ళీ వస్తోంది.



## ఘనంగా రాష్ట్ర ఆవిర్బవ దినోత్సవ వేడుకలు

పరకాల జూన్ 2( ప్రభాత వార్త)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పరకాలలో ఘనంగా నిర్వహించారు.సోమవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమర ధామం వద్ద నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దాల నిరీక్షణ ఫలితం ఎన్నో ప్రాణ త్యాగాలకు సమాధానం మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొట్లాడు తెచ్చుకున్న మన తెలంగాణలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ లోని బడుగు బలహీన వర్గాల, దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారి ఆర్థిక అభివృద్ధితోపాటు, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ పెంచుతూ అభివృద్ధి,సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తున్నామన్నారు.ఇది మీ ప్రజా ప్రభుత్వం, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలకుల నిర్వాహకం వల్ల, అవినీతి వల్ల ఆంధ్ర నాయకత్వాని కంటే ఎక్కువగా కెసిఆర్ కుటుంబం దోచుకుతిన్నారని అన్నారు.16వేల కోట్ల మిగులు బడ్జెట్ తో ఏర్పడిన రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారన్నారు.ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ స్ఫూర్తిని కాపాడే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీజేపీ ఆద్వర్యంలో...**

భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల పట్టణ శాఖ కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని, జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొని నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రజల శ్రమ, త్యాగం, ఆత్మగౌరవానికి ప్రతీకగా అవతరినించిన చారిత్రాత్మక మైలురాయి, మన పోరాట శక్తిని, ప్రజల అభివృద్ధి లక్షాన్ని, ఆత్మగౌరవాన్ని గర్వంగా గుర్తుచేసే పవిత్రమైన రోజు అని అన్నారు . తెలంగాణకు బిజెపి మద్దతు ఇవ్వడంలో తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ కీలక పాత్ర పోషించారని, తెలంగాణ ఉద్యమం సమయంలో ఆమె పార్లమెంట్‌లో తెలంగాణ గొంతుకను బలంగా వినిపించారనితెలిపారు.తెలంగాణ ప్రజలు తెలంగాణ చిన్నమ్మగా పిలుచుకుంటారని, 2017 చివర్లో జరిగిన పారిశ్రామిక వేత్తల సదస్సులో మాట్లాడిన ఆమె “నేను మీ తెలంగాణ చిన్నమ్మను” అనగానే సభ చప్పట్లతో మార్మోగిందని గుర్తుకు చేశారు. తెలంగాణ రాష్ట్రం 60 ఏళ్లుగా ప్రసవ వేదన చెందుతుందని, తల్లి గర్భం నుంచి తెలంగాణ బయటకు వచ్చేందుకు నానా యాతన పడుతుందని ఆ తల్లి పడుతున్న వేదనను అర్థం చేసుకున్న సుష్మ స్వరాజ్ తెలంగాణ ఉద్యమం సమయంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాష్ట్ర ఏర్పాటుకు మొదట నుంచి అండ దండగా ఉంటూ వచ్చిన మహిళ నేత సుష్మ స్వరాజ్ అన్నారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన ప్రతి ఆందోళనలకు హాజరై రాష్ట్ర ఏర్పాటుకు తొలి నుంచి ఆమె అండగా నిలబడ్డారని చెప్పారు.ఎన్నో త్యాగాల మీద విద్యార్థుల బలిదానాల మధ్య అనేక మంది ప్రజా పోరాటాలతో తెలంగాణ ఆవిర్భవించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్,బిజెపి నాయకులు రాజ్ పురోహి జయంత్ లాల్, మార్త రాజభద్రయ్య , బెజ్జంకి పూర్ణ చారి, ఎర్రం రామన్న, మార్త బిక్షపతి, పావుశెట్టి శ్రీనివాస్, కుక్కల విజయ్ కుమార్, సంగా పురుషోత్తం, మిడిదొడ్డి నరేష్,మారేడుగొండ భాస్కరా చారి, దంచనాదుల సత్యనారాయణ, పాలకుర్తి తిరుపతి, మేకల రాజా వీరు, దార్న సునీల్ కుమార్, మరాఠీ నర్సింగరావు, పల్లెబోయిన భద్రయ్య, ఆకుల రాంబాబు, ఆకుల శ్రీధర్, సారంగ నరేష్, సాదా మధుకర్, దాసరి వెంకటేశ్వర్లు, కక్కు రాజు తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మీ మ్మపురం లో...**

పరకాల మండలం లక్ష్మీ మ్మపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి రెహనా రిజ్వానా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ పాల్గొని గ్రామ ప్రజలకు గ్రామ పంచాయితీ సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధికి అన్ని వర్గాల వారు సహకరించాలి

**పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు.**
**తెలంగాణ ఉద్యమంలో పాత్రికేయులది కీలక పాత్ర**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో రాష్ట్రం లోని పాత్రికేయులు కీలక పాత్ర పోషించారని, సబ్బండ వర్గాల వారి ఉద్యమాన్ని గ్రహించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ములుగు జిల్లా అభివృద్ధికి అన్ని వర్గాల వారు సహకరించాలని, ఇక్కడి పర్యాటక ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఇవ్వని హామీలను అమలు చేస్తున్నదని, సంక్షేమ ఫలాలను అందించడానికి ఆరూలను గుర్తించడం జరుగుతున్నదని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నప్పటికీ నిజమైన అర్హులకు ఇల్లు కేటాయించడం జరిగిందని, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించిన వారి పేర్లు నమోదు కావడంతో ప్రస్తుతం నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం లేదని, ఈ విషయం ఈనెల 5న జరగనున్న మంత్రి మండలి వర్గ సమావేశంలో చర్చించడం జరుగుతుందని, ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఆందోళన చెంద´వద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై నిరంతరం సమావేశాలు నిర్వ హించడమే కాకుండా ప్రతి మండలానికి ప్రత్యేక అధికారిని నిర్మించాలని కలెక్టర్ ను ఆదేశించారు. రానున్న మహా మేడారం జాతరను పురస్కరించుకొని ఇప్పటికే 35 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు జరుగు తున్నాయని, మరో 100 కోట్ల రూపాయలతో శాశ్వత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆరు కోట్ల రూపాయలతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా పలు జంక్షన్ లలో సింబల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఐదు కోట్ల రూపాయలతో మేడారంలోని జంపన్న వాగుపై సుందరీకరణ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో కోటిన్నర రూపాయలతో ఏటూరు నాగారం మండల కేంద్రంలో కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాల వద్దకు తరలించడానికి చొరవ చూపి కాలేజీ స్థలంలో ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేయాలని కలెక్టర్ కు సూచించారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి.జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో జిల్లాలోని రైతులు లైసెన్సు కలిగిన విత్తన దుకాణంలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో రైతులకు అవగాహన కల్పించడానికి వారం రోజులపాటు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి రైతు విత్తనాలు కొనుగోలు చేయగానే రసీదు తీసుకోవాలని సూచించారు. రానున్న రోజులలో విత్తనాలు అమ్మే వ్యాపారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, లూజుగా విత్తనాలు అమ్మకం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మకాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశామని, దీనిపై సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయని, లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, పారదర్శకంగా ఇండ్లను కేటాయిస్తున్నామని అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. మొదటి దశలో 3 వేల 500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఐటీడీఏ పరిధిలో మరో 15 వందల ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోతు రవిచందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, డిపిఆర్ఓ రఫిక్ పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీతక్క.**

**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి సీతఇ్కందిరామ్మ ఇండ్లు ఒంటరి



మహిళలు, వితంతువు, పిడబ్ల్యుడి (15) సభ్యులకు, భు భారతి ప్రొసీడింగ్స్ (10) మంది లబ్ధిదారులకు, ఫౌండేషన్ విత్తన సీడ్స్ మినీ కిట్స్ పంపిణీ.ఎస్ హెచ్ జి మహిళా సమూహాల జంబో చెక్కుల పంపిణీటి జి పి ఎస్ సి ప్రశంసల పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఏ ఆర్ అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలపై ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**
మండలంలోని ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో రైతుల పంట పొలాలకు వెళ్లే విద్యుత్ తీగలపై, ట్రాన్స్ఫార్మర్స్ పై చెట్టు కొమ్మలు తగలడంతో విద్యుత్ సప్లై వారం రోజుల నుండి త్రీఫేస్, సింగల్ ఫేస్ విద్యుత్ కు అంతరాయం ఏర్పడు తుందని రైతులు వాపోయారు. అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం దక్కలేకపోయిందని, విద్యుత్ శాఖ అధికారులు సమస్య పరిష్కారం చేయలేదని, దింతో ఏమి చేయలేక గ్రామంలోని విలేజ్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ కామ అశోక్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన చెవుల శ్రీను మరియు నక్క యాకయ్య కలసి 11 కేవి విద్యుత్ తీగలపై, ట్రాన్స్ఫారంపై వాలి పడిన వేప చెట్టుని తొలగించి గ్రామానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. విద్యుత్ అంతరాయం సమస్యను పరిష్కరించడంతో ఎలాంటి స్వార్థం లేకుండా గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న వీరిని గ్రామస్తులు అభినందించారు.





# ములుగు వార్త

## పిఏసిఎస్ కార్యాలయ భవనం ప్రారంభం

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**



మండలంలోని నర్సాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ మొదటి అంతస్తు భవనం, కాంపౌండ్ వాలును సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. 25 లక్షల నిధులతో కార్యాలయ మొదటి అంతస్తు భవనం అలాగే 10 లక్షల నిధులతో కాంపౌండ్ వాల్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రమేష్, డిసిఓ సర్దార్ సింగ్, తహసిల్దార్ గిరిబాబు, ఎంపిడిఓ రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :**



బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సానికొమ్మ రమేష్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు.తదనంతరం మాజీ జడ్పి చైర్ పర్సన్, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం మొక్కవోని దీక్షతో ఉద్యమించి, లక్ష్యాన్ని సాధించడమే ఒక్క మహోన్నతమైన విజయం, అక్కడితో ఆగిపోకుండా సాధించిన రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కూడా కేసీఆర్ దే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి , ఎంతో మంది యువకుల ఆత్మ బలిదానాల త్యాగాలు ఫలితం, ఎన్నో కేసుల, ఎన్నో అవమానాలు,జీవితం మొత్తం తెలంగాణ రాష్ట్రం కోసం దార పోసిన నాయకుడు తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. రాష్ట్ర సాధన కోసం తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో అమర నిరాహార దీక్ష చేపట్టి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసి పడేలాగా చేసి తెలంగాణ రాష్ట్ర సాధించిన గొప్పనాయకుడు కేసీఆర్. నీళ్లు నిధులు నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు కొనసాగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, కాకుల మర్రి, ప్రదీప్ రావు, పోరిక పోమా నాయక్, మస్రగాని వినయ్ కుమార్, భూక్య మురళి నాయక్ వేల్పురి సత్యం, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, టౌన్ అధ్యక్షుడు చేన్న విజయ్, మండల ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు,మాజీ ఎంపీటీసీలు పోరిక విజయరాం నాయక్, గొర్రె సమ్మయ్య, మసిపెద్ది సత్యనారాయణ రావు, ముసినపల్లి మోహన్, ఎండి యూనిస్, సీనియర్ నాయకులు గరిగే రఘు, బుల్లెట్ ఓదెలు, గడ్డమీద భాస్కర్, రాజా హుస్సేన్, ఏర్ల వెంకన్న, అనుమల సురేష్, వాంకుడోతు రాందాస్, సూరబోయిన సాంబయ్య, రామంచు రాణా ప్రతాప్, మెరుగు సంతోష్, మాదరి రామయ్య, కలాలీ అనిల్, మద్ది సంపత్, మేకల కుమారస్వామి, సూరం రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య అమర్ సింగ్, తప్పెట్ల గణపతి, కొండ బోయిన దిలీప్, ఎండి ఖాసిం, అజార్, వైకుంఠం మహేందర్, కొమురయ్య, నూనావత్ రాజశేఖర్, బిక్షపతి, సోషల్ మీడియా నాజర్ ఖాన్, బిఆర్ఎస్వి నాయకులు కోనుగంటి ప్రశాంత్, హరిచర్ల రాజేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఆకుంటిత పోరాటంతోనే తెలంగాణ సాకారం

### భారాస మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** 60 ఏళ్ల తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కలను ఆకుంటిత పోరాటంతో సాకారం చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ కె దక్కుతుందని భారాస మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తాళ్లపాడు సెంటర్ జాతీయ పతాకాన్ని మరియు పార్టీ పథకాన్ని ఆయన ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం చేపట్టామని, కేసిఆర్ సారథ్యంలో సాధించుకున్నామని, ఎక్కడో ఉన్న కాళేశ్వరం నుండి ప్రాజెక్ట్ ల ద్వారా వందల కిలోమీటర్లు సాగు, తాగు నీళ్లు తెచ్చుకున్నామ్మని, అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ను దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. మాయమాటలతో అధికారం లోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఎక్కడో ఉన్న తెలంగాణ ను వెనక్కి తీసుకెళ్ళాడని, దేశంలోనే విఫల ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి చరిత్ర లో నిలిచి పోయాడని, కేసిఆర్ అధికారంలో లేకపోవడంతో ఎం కోల్పోయామో తెలంగాణ ప్రజలు



గమనించారని, కేసిఆర్ కోసం తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారని, తెలంగాణ ఉద్యమంలో ములుగు జిల్లా కీలక పాత్ర పోషించిందని, ఉద్యమాల గడ్డ గా వెంకటాపూర్, ములుగు లు నిలిచిపోయాయని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది ఎందరో ఉద్యమ నాయకుల ప్రాణ త్యాగంతో ఏర్పడిందని ఆనాడు కేసీఆర్ గారు తన ప్రాణాలను పణంగా పెట్టి చావును సైతం ముద్దాడి సబ్బండ వర్గాలను ఏకతాటిపై తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ప్రస్తుత పిఏసిఎస్ చైర్మన్లు డైరెక్టర్లు, అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సారధి మంత్రి సీతక్క.

### సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి.



**మంగపేట జూన్2, ప్రభాత వార్త.** సంక్షేమ సారధి దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించే శ్రామికురాలు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ గృహాల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జనారంజక పాలన కొనసాగిస్తుందని సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోందని అన్నారు. వెనుకబడిన ములుగు జిల్లా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలతో ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు అనంతరం ఇందిరమ్మ పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆమని కారోబార్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ మోయనుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి, దూలిపాల బాలకృష్ణ, లక్కీ వెంకన్న, కటుకూరి శేషయ్య, చెట్టుపల్లి పూలమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మేడారం వనదేవతలకు కొత్త ఈ వో మొక్కులు

### బాత్యలుచేపట్టిన నూతన ఈవో మేకల వీరస్వామి

**తాడ్వాయి,ప్రభాతవార్త (జూన్ 02.):** దేశంలోనే అతి పెద్ద జాతర సమ్మక్క, సారలమ్మ, వన దేవతల మహా జాతర కార్యనిర్వాహణ అధికారిగా (్ర) గత పది సంవత్సరముల నుండి 5 మహా చేతలను విజయవంతం చేసిన ఈవో రాజేంద్ర గత నెల 31న పదవీ విరమణ చేశాడు. ఆయన స్థానంలో ఖమ్మం జిల్లా దేవాదాయ, ధర్మాదాయ, శాఖ సహాయ కమిషనర్ గా వీధులు నిర్వ హిస్తున్న మేకల వీరస్వామి,ని ప్రభుత్వం మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర( నివీ )కార్యనిర్వకధికారిగా నియమించింది. వీరస్వామి మే 31న వరంగల్ ఎండోమెంట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఆయన తొలిసారిగా సోమవారం, మేడారం, వచ్చారు. ఈ సందర్భంగా మేడారం దేవతల పూజారులు దేవాలయం ఉద్యోగులు ఆయనను చాలువల తో సత్కరించి. ఘన స్వాగతం పలికారు.



డోలు వాయిద్యాల నడుమ గద్దెల వరకు తీసుకెళ్లారు. ఆయన వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఎండోమెంట్ సిబ్బంది. పూజా రులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, సారలమ్మ పూజారి కాక సారయ్య, సమ్మక్క పూజారి చందా గోపాల్ రావు, పూజారులు, చందార ఘుతి, మునెందర్ కొక్కరకృష్ణ,రాణారమేష్ ఎండోమెంట్ సిబ్బంది క్రాంతి కుమార్ ,రాజేశ్వరరావు బాలకృష్ణ ,మదు వీన్న సంపత్ పాల్గొన్నారు

# ఘనంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్టపన.

### హాజరైన కాంగ్రెస్ యువనేత కుంజా సూర్య.



**మంగపేట జూన్2, ప్రభాత వార్త.**మంగపేట మండలంలోని బాలన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని నరేంద్రరావుపేట గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం జరిగింది ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజలతో ప్రత్యేక పూజలు నిర్వహించి పూజా కార్యక్రమాల్లో మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య పాల్గొన్నారు.అదే విధంగా శనగకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు సుధాకర్ గారి నాన్న గారు చిన్న నర్సయ్య గారు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యం తో స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్దకు వచ్చి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దశదిన కర్మలకు గాని 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి అన్ని విధాలా వారి కుటుంభానికి కాంగ్రెస్ పార్టీ అండగా వింటూ వారిని ఆదుకుంటుంది అని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమం లోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా డైరెక్టర్ వసంత శ్రీనివాస్ జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్లు పేదలకు ఇవ్వరా.?

### మంగపేట జూన్2 ప్రభాత వార్త,

మంగపేట మండలంలోని నర్సింహాసాగర్ గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ కీ ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరిగాయని డబ్బులు, పొలాలు, భవంతులు ఉన్న వారి పేర్లు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో ఉన్నాయని ఇది ఏవిధంగా చేశారని నాయకులు చెప్పిన వారి పేర్లు అందరూ పొలాలు ఆస్తులు ఉన్నవారికే ఇల్లులు ఇచ్చారని పంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా మండలంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు.

### గోవిందరావుపేట ప్రభాతవార్త




మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో , తెలంగాణ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘణంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో పురస్క రించుకుని మండల కేంద్రమైన లోని తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, బిజెపి జాతీయ పార్టీ,జాతీయ కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, వివిధ కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. పలువురు అమరుల త్యాగ పలమే తెలంగాణ రాష్ట్రమని, రాష్ట్రం కోసం విలువైన ప్రాణాలనర్పించిన అమరుల త్యాగాలను ఉజ్వలంగా స్మరించుకోవలన్నారు. రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటాలను గుర్తు చేస్తూ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సృజన్ కుమార్, మండల ప్రత్యేక అధికారి బి. జయరాజ్, ఎంపీ ఓ. ఎంపిడిఓ ఇంచార్జ మమత, సూపర్డెంట్ లక్ష్మీ ప్రసన్న, పిఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు మార్త సతీష్, మెరుగు సత్యనారాయణ,బిజెపి నాయకులు, కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.

# జాతీయ జెండాపై ఇంత నిరక్ష్యమా...

### ప్రిన్సిపాల్ తీరుపై అధికారుల ఆగ్రహం..

**వాజేడు ప్రభాత వార్త** జాతీయ జెండాను సగర్వంగా గౌరవించాల్సిన అధికారులే నిరక్ష్యంగా వ్యవహరించిన ఘటన వాజేడు మండల వ్యాప్తంగా తీవ్ర చర్చంశనియమైంది.జాతీయ పతాకాన్ని సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఎగురవేయాలనే నిబంధనకు నీళ్లు ఒదిలారు. విషయం పూర్వపరాలలోకి వెళితేతెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల వెంకటాపురం పేరు మీద వాజేడులో ఉన్న గురుకులం పాఠశాల యందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఘనంగా ఆవిష్కరించిన జాతీయ జెండాను సూర్యాస్తమయం మించిపోయిన జాతీయ జెండా కిందికి దింపకుండా నిరక్ష్యంగా రాత్రి వరకు ఉంచడం పై పలువురు విద్యావంతులు గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల తీరుపై ముక్కున వేలేసుకుంటున్నారు.దీనికి కారకురాలైన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని పలువురు జాతీయవాదులు కోరుతున్నారు.జాతీయ జెండా ఫ్లాగ్ కోడ్ 2002 చట్టం ప్రకారం సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉంచాల్సిన జాతీయ జెండాను సూర్యాస్తమయం సమయం అయినా దింపకపోవడం ప్రిన్సిపాల్ నిరక్ష్య ధోరణికి నిలువుటద్దంలా నిలుస్తోందని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించి ఇటువంటి ఘటన పునరావత్వం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్**

**-రైతులకు విత్తనాల పంపిణీ**

**-ఆకట్టుకున్న నృత్యాలు**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ మొదటగా జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, అదనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పో, కె.వీరబ్రహ్మచారిలతో కలిసి స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లో పోలీస్ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించి మహనీయుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. పదోవతరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శాలువా, షీల్డ్‌లతో సత్కరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047విజన్‌తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500 లకే వంటగ్యాస్ సరఫరా, 200యూనిట్లకే ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో పాటు తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్‌లను కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దేశ చరిత్రలో నిలిచిపోయేలా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8నెలల్లోనే 25లక్షల35వేల 964మంది రైతులను రుణవిముక్తులను చేయడం జరిగిందన్నారు. రైతుభరోసా కింద ఎకరానికి రూ.12వేలు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడానికై ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేసిన 24గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. అకాల వర్షాలకు పంటనష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలు ఇస్తున్నామన్నారు. సన్నరకం ధాన్యానికి రూ.500బోనస్ చెల్లిస్తున్నామన్నారు. భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ.12వేలు ఆర్థికసాయం అందజేయడం జరుగుతుందన్నారు. యువత భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 60వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం



జరిగిందన్నారు. రాష్ట్రంలో భూమి హక్కుల రికార్డులను పారదర్శకంగా సులభంగా నిర్వహించడానికి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. డయాగ్నోస్టిక్ సెంటర్‌లను అందు బాటులోకి తీసుకొచ్చామన్నారు. గతేడాది పదోవ తరగతి ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా 99.29శాతం సాధించి రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్‌లను నియోజకవర్గానికి ఒకటి చొప్పున మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్‌లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వికలాంగులను వివాహం చేసుకున్న వారికి వివాహ ప్రోత్సహంగా రూ.1లక్ష ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కొత్త మున్సిపాలిటిలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ద్వారా గుడుంబా, నల్లబెల్లం, గంజాయి సాగు, రవాణా జరుగకుండా నియంత్రణ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అభివృద్ధిలో తమ వంతు సహకారం అందిస్తూ భాగస్వాములు అవుతున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ వేడుకల్లో ఆర్డీవో కృష్ణవేణి, డిఎస్పి తిరుపతిరావు, ఆయాశాఖల జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి ఎన్ని నిధులైనా ఇస్తాం

**-ఆదర్శంగా భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో: నియోజకవర్గానికి ఎన్ని నిధులైనా ఇస్తామని, ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సుభాష్ కాలనీ, సింగరేణి కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉత్తర్వులు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ద్వారా 120 కోట్లతో రహదారి పనులు, కమ్యూనిటీ హాల్స్ ఇచ్చామని, 5 కోట్లతో చెల్పూర్ వద్ద బస్ స్టాండ్, అన్ని రోడ్లను బిటి రోడ్లుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గణపురం వద్ద 40 ఎకరాలలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. ధరణి వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ధరణిని రద్దు చేసి నిరుపేదలకు అందుబాటులోకి భూ భారతి చట్టం తెచ్చామని తెలిపారు. మంగళవారం నుండి జరుగనున్న భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు తమ దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. వర్గీకరణ 30 సంవత్సరాలు నుండి జరుగుతుందని, సుప్రీంకోర్టు తీర్మానాన్ని అమలు చేయడానికి



ఏ,బి,సి,డి వర్గీకరణ చేసినట్లు తెలిపారు. బిసి వర్గాలకు 48 శాతం రిజర్వేషన్స్ కల్పించనున్న ట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గానికి 3046 ఇందిరమ్మ ఇండ్లు, సాయంపేట మండలానికి 454 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి, చిట్యాల, గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి, టేకుమట్ల, మొగుళ్ల పల్లి మండలాల్లోని 211 మహిళా సంఘాలకు 16.50 కోట్లు, మున్సిపల్ పరిధిలోని 12 సంఘాలకు 2 కోట్లు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడించిందని ఈ కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. 4వేల కోట్ల రూపాయలతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోలు ఉచితంగా చొప్పున సన్న బియ్యం ఇస్తున్నామని పేదోళ్ళు కడుపునిండా అన్నం తింటున్నారని అన్నారు. డిబియం 38 ద్వారా బీడు భూములను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. 14 కోట్లతో ప్రభుత్వ ప్రధాన వైద్య శాలలకు మూడవ అంతస్తు, అలాగే 203 వైద్యులు, సిబ్బంది పోస్టులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉండాలని, మీ నమ్మకాన్ని వమ్ము చేయక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా ఇందిర మహిళ శక్తి, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టిసి బస్సులు, మహిళల స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అభివృద్ధి పనులు చేపట్టిన తెలిపారు. నిరుపేదలను ప్రామాణికంగా తీసుకొని పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా జరిగినట్లు తెలిపారు. అర్హుల జాబితాను గెజిటెడ్ అధికారుల ద్వారా లబ్ధిదారుల విచారణ నిర్వహించి ఎంపీడీవోల ద్వారా నుండి తనకు జాబితా వచ్చిందని అట్టి జాబితా ఆధారంగా తీసుకొని నిరుపేదలైన ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటి నిర్మాణాన్ని కోసం అవసరమైన వారు బ్యాంకు లింకేజీ రుణాన్ని వినియోగించుకోవచ్చని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందజేశారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పిడీ లోకీలాల్, డిఆర్డిఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, చిట్యాల, రేగొండ మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కిష్టయ్య, గణపురం సింగిల్ విండో చైర్మన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పి కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా ఎస్పి కార్యాలయంలో ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాలను త్యాగం చేసి అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయం అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్‌శాఖ పాత్ర కీలకమన్నారు.అందుకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది మరింత క్రమశిక్షణతో జాతీయస్థాయిలో జిల్లాకు మంచిపేరు తీసుకరావాలని కోరారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలీస్ పతాకాలు అందజేశారు.

## అంధకారంలో సరస్వతి ఘాట్

**నదిహారతికి ఆదరణ కరువు**

**వెక్కిరిస్తున్న వీధి దీపం**

కాళేశ్వరం, జూన్ 2,ప్రభాతవార్త





మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం లో గత నెల 15 నుండి 26 వరకు అంగరంగ వైభవంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సరస్వతి పుష్కరాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి విజయవంతమైన కాశీ పండితుల నదిహారతి ఈ నది హారతి కార్యక్రమాన్ని రోజు సాయంకాలం సమయంలో జ్ఞాన సరస్వతి ఘాట్ వద్ద పుష్కరాలలో కొనసాగించిన విధంగా కొనసాగాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు అంత బాగానే ఉన్న... నది హారతి కార్యక్రమం రోజు నిర్వహించుట బాగానే ఉన్నా హారతి నిర్వహించే సరస్వతి ఘాట్ వద్ద కనీస విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో పండితులు అర్చకులు నదిహారతి నిర్వహిస్తున్నారు ఈ తతంగమంతా దేవస్థాన అధికారులకు తెలిసిన అటువైపు కన్నెత్తి చూడడంలో ఆంతర్యం ఏమిటో అంతుచిక్కడం లేదు హారతికి ఆదరణ కరువు.... సరస్వతి పుష్కరాలలో 12 రోజులపాటు విద్యుత్ కాంతుల్లో కాశీ పండితులచే అంగరంగ వైభవంగా నిర్వహించిన సప్త హారతి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది హారతికి కొనసాగింపుగా పుష్కరాల మరుసటి రోజు నుండి కాళేశ్వర పండితులు అర్చకులుచే నిర్వహిస్తున్న గోదావరి హారతికి భక్తుల నుండి ఆదరణ కరువైంది దేవస్థానం నుండి ఎలాంటి ఏర్పాట్లు లేకపోవడం నది హారతి భక్తులను ఆకట్టుకోలేక పోతుంది

## మేలురకం విత్తనాలతో అధిక దిగుబడులు

**-నర్సంపేట, ఎమ్మెల్యే దొంతి**

నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త



రైతులు మేలైన విత్తనాలు వాడితేనే అధిక దిగుబడులు పొందవచ్చు నని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మేలైన విత్తన ఉత్పత్తి కోసం రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి సిద్ది రకం వరి 190 ప్యాకెట్లు, వరంగల్ 121 కంది(95) విత్తనాలను ఆదర్శ రైతులకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేలురకమైన విత్తనాలను వాడాలని వ్యవసాయ శాఖ మూలవిత్తనాలను రైతులకు అందించడం అభినందనీయమన్నారు. రైతులు నాణ్యమైన విత్తనోత్పత్తి చేపట్టి వచ్చే సీజన్‌కు తయారు చేసి తక్కువ ధరకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఏడిఏ దామోదర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బొమ్మల రమణారెడ్డి, స్థానిక వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, డివిజన్‌లోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యం తోనే వంద రోజుల ప్రణాళిక విజయవంతం

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని**

**వంద రోజుల ప్రణాళిక పోస్టర్ ను ఆవిష్కరించిన మేయర్**

**ఎమ్మెల్యే కమిషనర్**

**వంద రోజుల అమలుపై అవగాహన ర్యాలీ ప్రారంభించిన**

**మేయర్, ఎమ్మెల్యే..**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ నగర ప్రజల భాగస్వామ్యం తోనే వంద రోజుల ప్రణాళిక విజయవంతం అవుతుందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిలు పిలుపునిచ్చారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో 100 రోజుల ప్రణాళిక అమలు పై తెలంగాణ రైజింగ్ 2047ఖి లో భాగం గా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ,మేయర్, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి పాల్గొని ఇందుకోసం రూపొందిన పోస్టర్ ను ఆవిష్కరించి కార్యక్రమ అమలుకు సంబంధించిన ప్రతిజ్ఞను అధికారులు సిబ్బంది చే నిర్వహింపజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి నగరం పచ్చదనంగా పరిశుభ్రంగా ఉండాలని ఆకాంక్షి ంచి 100 రోజుల కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందని, నగరాల్లో అమలు చేయాలన్న సంకల్పం తో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ మార్గ నిర్దేశం ప్రకారం వంద రోజులలో చేపట్టే కార్యక్రమాలను మున్సిపల్ కార్పొరేషన్ తరపున చేపట్టడం జరుగు తుందని, ఇందులో భాగం గా పర్యావరణాన్ని పరిరక్షి ంచడానికి మొక్కలను నాటడం, భువన్ అప్ ద్వారా భవనాల వాస్తవ విస్తీర్ణ సమాచార నమోదు, పన్నులు చెల్లించడం, వర్షాకాలం నేపథ్యంలో నగరం ముంపుకు గురికాకుండా వంద రోజులపాటు నిరంతరం గా డిసిల్టేషన్ కార్యక్రమాలను నిర్వహించడం, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా మలేరియా విభాగం నుండి ఫాగింగ్ తో పాటు దోమల నియంత్రణకు మురికి నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం గంబుసియ చేపలను పెంచడం, జంక్షన్ల అభివృద్ధి చేయడం, నగరం లో రెండు ఒక పార్కులను ఎంపిక చేసుకొని వారంలోగా అభివృద్ధి చేసి ప్రారంభించుకోవడం, బల్దియా తరపు నిరంతరం కొనసాగే కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం సూచించిన 100 రోజుల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమాలను 66 డివిజన్ల వ్యాప్తం గా ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు వారి డివిజన్ లలో అధికారులు సిబ్బంది సమన్వయంతో చేపట్టి 100 రోజుల్లో వరంగల్ నగరాన్ని స్వచ్ఛ నగరంగా క్లీన్ సిటీ గా తీర్చిదిద్దేలా కృషి చేస్తామని అన్నారు. ప్రజల భాగస్వామ్యం తోనే కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, కార్పొరేటర్లు అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి 100 రోజుల కార్యక్రమాల్ని విజయవంతం చేయాల్సి న అవసరం ఉందని, కమిషనర్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని మేయర్ ఆకాంక్షి ంచారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా మార్పు అనేది వరంగల్ జిల్లాలో తీసుకురావాల్సి న అవసరం ఉందని, కార్పొరేషన్ తో పాటు ప్రజలు కూడా ఇందులో భాగస్వామ్యులై మార్పు తీసుకురావాలని కోరుతున్నానని, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా తీసుకొని పాల్గొనాలని, ఏదైనా పని మొదలు పెట్టి కొనసాగిస్తే అది అలవాటుగా మారుతుందని, ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా నాంది పలుకాల్సి ఉందని, రొటీన్ గా కార్యక్రమాలు చేపడితే అభివృద్ధి కనిపించదని, మొక్కుబడిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే విజయవంతం కాలేవని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. కమిషనర్ మాట్లాడుతూ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎం ఏ యు డి నుండి నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమంలో శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, విభాగాలలో స్పెషల్ యాక్టివిటీస్ లో భాగం గా డీసిల్టేషన్ డ్రైన్ లలో చెత్తను తొలగించడం, వాటర్ ట్యాంకులను శుభ్రపరచడం తో పాటు శానిటేషన్ కార్యక్రమం లో భాగం గా 100 రోజుల ప్రారంభ కార్యక్రమం సందర్భంగా నగరంలోని ఒక ప్రాంతాన్ని ఎన్నుకొని శుభ్రపరిచే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భం గా కమిషనర్ తెలిపారు. ఈ సందర్భం గా సిబ్బందికి పి పి ఈ కిట్ లను మేయర్ ఎమ్మెల్యే కమిషనర్ లు అందజేశారు. వందరోజుల కార్యక్రమ అవగాహన పై ఏర్పాటుచేసిన ర్యాలీని మేయర్ ఎమ్మెల్యే కమిషనర్లు సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భం గా సిబ్బంది ప్లకార్డులు చేతబూని కొనసాగిన ర్యాలీ కే ఎం సి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్ కార్పొరేటర్లు దేవర కొండ విజయ లక్ష్మి సురేందర్ కావేటి కవిత ముష్కమల్ల అరుణ పల్లం పద్మ సురేష్ జోషి మరుపల్ల రవి అరుణ విక్టర్ భైరబోయిన ఉమా గుండు చందన పూర్ణచందర్ నల్ల స్వరూపారాణి చింతాకుల అనిల్ కుమార్ విజయ శ్రీ రజాలే వేముల శ్రీనివాస్ జక్కుల రవీందర్ యాదవ్ ఇమ్మడి లోహిత మానస రాంప్రసాద్ దిడ్డి కుమారస్వామి బాల్నే సురేష్ పాల్గొన్నారు.



# సోనియా ఇచ్చింది కాదు.... కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ:

**మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్**

*భీమదేవరపల్లి జూన్ 2 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రం సోనియా ఇచ్చింది కాదు కొట్లాడి తెచ్చుకున్నదని హనుమకొండ మాజీ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. సోమవారం రోజున అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్స వ వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ హాజరై జెండా ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అధికార పార్టీ కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు వ్యతిరేకులని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలో ఉండి సంక్షేమాన్ని అభివృద్ధిని జోడు ఎడ్ల లాగా చేసామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అర్రస్పాడి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ అధికారంలో ఉండి అనేక సంక్షేమ పథకాలు అయినా రైతు బంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు కెసిఆర్ చచ్చుడో తెలంగాణ తెచ్చుడో అనే నినాదంతో ప్రాణ త్యాగనికైనా సిద్ధపడ్డారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో ఉండడం బిజెపికి ఇష్టం లేదని, తెలంగాణ రాష్ట్రాన్ని స్వార్థంతో పాలన జరపడం కాంగ్రెస్ నైజం అని ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పడినప్పుడు ప్రధాని మోడీ పిల్లను తెచ్చి తల్లిని చంపారని గుర్తు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్ మాజీ ఎంపీపీ సంఘ సంపత్ టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి సీనియర్ నాయకులు దార్నా శ్రీనివాస్ అప్పని బిక్షపతి మాడిశెట్టి కుమారస్వామి ఎద్దులాపురం సంపత్ గుడికందుల రాజు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

*భీమదేవరపల్లి జూన్ 2 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజున మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజేష్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం, మండల విద్యా కార్యాలయంలో ఇన్చార్జి ఎంఈఓ సునీత రాణి, సబ్ రిజిస్టార్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ కిషన్ నాయక్ ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయి బాబు, మిగతా మండల పరిధిలోని గ్రామపంచాయతీలో కార్యాలయాల్లో అధికారులు త్రివర్ణ పతాకం ఎగరవేసి ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ వార్త

# హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ ప్రావీ**

*హనుమకొండ కలెక్టరేట్:*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వ వేడుకలను హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎగురవేశారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. త్రివర్ణ పతాకం ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ స్వరాష్ట్రం సాధించేందుకు పోరాడిన అమరవీరుల త్యాగాలను రాష్ట్ర అవతరణ దినోత్స వ వేడుకలలో స్మరించుకుంటున్నామని పేర్కొన్నారు. తెలంగాణ దేశంలోనే యంగెస్ట్ రాష్ట్రం అని, అన్ని రంగాల్లో రాష్ట్రం ముందుకెళుతుందన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు రాష్ట్రం అభివృద్ధికి సంక్షేమానికి మరింత కృషి చేసి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్కౌట్స్, గైడ్స్ కు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లో కాంగ్రెస్

*భీమదేవరపల్లి జూన్ 2 ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్స వం కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



చిట్టంపల్లి ఐలయ్య జాతీయ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ,, మాజీ ఉపసర్పంచ్ కొలుగురి రాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్, గజ్జల సురేష్ గజ్జల రమేష్ దస్తరి కిషోర్ ఘన బోయిన కొమురయ్య మాదుగుల గోపి పోగుల శ్రీకాంత్ మండల పార్టీ మహిళా విభాగఅధ్యక్షురాలు చిదురాల స్వరూప, మండల మహిళా ప్రధాన కార్యదర్శి సుహాసిని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శారద మండల మహిళ ఉపాధ్యక్షురాలు బొక్కల స్రవంతి, అన్నపూర్ణ కవిత తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

*నడికూడ,జూన్ 2, ప్రభాతవా*

త్తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వ వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎం పి డి ఓ



విమల జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.అలాగే ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు సిబ్బంది పాల్గొన్నారు.






# వైభవంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## - రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ సంకల్పం

## - ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ సమగ్రాభివృద్ధే ప్రభుత్వ సంకల్పమని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలతో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని, ముందుగా అమరవీరుల స్థూపంవద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తరువాత జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఐలయ్య మాట్లాడుతూ ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా ప్రగతిపై సందేశాన్నిచ్చారు. తెలంగాణ రైజింగ్ 2047విజన్‌లో పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన వంటి కీలక అంశాలే లక్ష్యంగా అధిక ప్రాధాన్యతతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళల పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ లతో మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి, రైతులకు భరోసా కల్పించామన్నారు. సన్నబియ్యం పంపిణీతో నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించేందుకు అండగా నిలుస్తోందని వెల్లడించారు.

- తెలంగాణ రైజింగ్-2047 కీలకాంశాలు:

తెలంగాణ రైజింగ్-2047 విజన్‌లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయని, పేదల సంక్షేమం, సమగ్రపాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారన్నారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలుచర్యలు చేపట్టిందని, తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జిపాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత లాంటిదన్నారు. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుందని తెలిపారు.

-ఆడబిడ్డలకు అండదండలు:

ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందని, అందుకే, రాష్ట్రంలో కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటుచేయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళాశక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారని, శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలుచేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయటం జరిగిందని తెలిపారు.

-రైతులకు రుణవిముక్తి :

దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25లక్షల 35వేల 964మంది రైతులను రుణవిముక్తులను చేయడం జరిగిందని, 20,617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. రైతుకు పెట్టుబడిసాయం పెంచి, రైతుభరోసా పథకంకింద ఎకరానికి 12వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలుచేసిన 24గంటల్లో రైతు ఖాతాలో నగదు జమచేయడం జరుగుతోందన్నారు. గత ఏడాది 2.90కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10వేల రూపాయలు పరిహారం ఇస్తున్నామన్నారు. సన్నధాన్యానికి క్వింటాల్‌కు 500రూపాయల బోనస్ చెల్లిస్తున్నాం. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతోందని తెలిపారు.

- ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం - యువతకు ఉపాధి ఉద్యోగాలు:

సంక్షేమంతోపాటు సామాజికన్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోందని, దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలిరాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. పారదర్శకంగా కులగణన నిర్వహించి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అలాగే రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలని, వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మొదటి ఏడాదిలోనే 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేసిందని తెలిపారు. 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటురంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నామని, రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టాం. 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. 58 పాఠశాలల నిర్మాణం చేపట్టాం. పాఠశాలల అభివృద్ధికి విద్యాకమీషన్ ఏర్పాటుచేశామని తెలిపారు.

- విద్యా శాఖ:

2024-25విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో గతంలో ఎన్నడు లేని విధంగా విజయోత్సవ, ప్రేరణ కార్యక్రమాల్ని చేపట్టడం వల్ల ఈ సారి ఫలితాల్లో 98.81శాతంతో రాష్ట్రస్థాయిలో జిల్లా మూడవ స్థానాన్ని సాధించడం జరిగిందని తెలిపారు. 129పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాదించాయని, 291మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 545పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. బాలిక విద్యను బలోపేతం చేయడంలో భాగంగా జిల్లాలోని 12 కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్ విద్య అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అమ్మఆదర్శ పాఠశాల పథకం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పన ధ్యేయంగా రూ.9.25 కోట్లతో 320పాఠశాలల్లో మూత్రశాలలు, తాగునీరు, మరమ్మత్తులు, కరెంటు ఇతర అవసరాలను సమకూర్చడం జరిగిందన్నారు. స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి నియోజకవర్గాలలో 400కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల పనులను త్వరలో ప్రారంభిస్తున్నామని తెలిపారు.

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ :

జిల్లాలో ఒక వైద్యశాల, ఒక మాతా శిశు ఆరోగ్య కేంద్రం, బస్తీ దవాఖాన, 16ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 104 ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా నిరుపేదలకు వైద్య సేవలు



అందుతున్నాయని, జిల్లాకు ఓమెడికల్ కళాశాల మంజూరు కాగా, నిర్మాణ పనులు ఇప్పటి వరకు 60శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. వైద్యారోగ్య శాఖలో ప్రభుత్వం నూతనంగా 58మంది నర్సింగ్ ఆఫీసర్లు, 18మంది వైద్యుల నియామకం శాశ్వత ప్రాతిపదికన పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద 40మందికి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్, నర్సింగ్ ఆఫీసర్ల నియామకం చెయ్యడం జరిగిందని, జిల్లాకు నూతనంగా నర్సింగ్ కళాశాల ఏర్పాటు కాగా అందులో 58 మంది విద్యార్థులకు భోదన చేయడం జరుగుతుందన్నారు. అలాగే మొట్టమొదటి సారిగా ట్రాన్సెండర్లకు ట్రాన్స్ క్లినిక్ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోని దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జనగామ మండలంలోని సిద్దెంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు (ఎన్క్వాస్) సర్టిఫికేషన్ పొందడం జరిగిందని తెలిపారు. అలాగే మాతా శిశు సంరక్షణ సేవలలో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీ లను నమోదు చేసుకుని ప్రథమ, ద్వితీయ, తృతీయ నాల్గవ పరిక్షలు తప్పనిసరిగా ప్రభుత్వ వైద్యులచే చేయించి సురక్షితంగా ప్రసవాలు చేయడం జరుగుతుందని, దీనిలో భాగంగా మన జిల్లాలో 6వేల 175ప్రసవాలు కాగా, ఇందులో 4 వేల 221 ప్రసవాలు ప్రభుత్వ దవాఖానలో జరిగాయని తెలిపారు.

- వ్యవసాయం..:

జనగామ జిల్లాలో వానాకాలం 2025-26 పంట సాగు విస్తీర్ణం సుమారు 3లక్షల 51వేల 530 ఎకరాలకు గాను ముఖ్యంగా వరిసాగు 2లక్షల 15 వేల ఎకరాలు, పత్తి 1లక్ష 25వేల ఎకరాలు, మొక్కజొన్న 3వేల 670ఎకరాలు, కందులు 3వేల 500ఎకరాలు, ఇతర పంటలు 4వేల 360ఎకరాలకు ప్రణాళికా సిద్ధం చేయడం జరిగిందన్నారు. వీటికి సరిపడ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, వరిపంటకు గాను 14వేల క్వింటాళ్ళు, పత్తిపంటకు గాను 2లక్షల 65వేల 954ప్యాకెట్లు, జీలుగ విత్తనాలు 5వేల క్వింటాళ్ళు రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. నకిలీ విత్తనాల క్రయ విక్రయాలను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖలచే టాస్క్ ఫోర్సు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

-పురపాలక సంఘం:

జిల్లా వ్యాప్తంగా ఎల్.ఆర్.ఎస్.కు 61వేల 861దరఖాస్తులు రాగ అందులో 14వేల 185మంది దరఖాస్తుదారులు 25రాయితీని సద్వినియోగం చేసుకున్నారని, దీని ద్వారా 25కోట్ల 35లక్షల ఆదాయం లభించిందన్నారు. పట్టణంలో వివిధ రకాల పన్నులరూపేణ 1కోటి 1లక్ష 38వేల రూపాయలు వసూలు చేయడం జరిగిందన్నారు. 15వ ఆర్థిక ప్రణాళిక సంఘం నిధుల కొరకు జనగామ మునిసిపాలిటి అర్హత సాధించిందని, జిల్లా కేంద్రంలో పలు సుందరీకరణ పనులలో భాగంగా పట్టణంలో 100ఎల్ఈడి వీధి దీపాల ఏర్పాటు పూర్తయినట్లు, 1కోటి 50లక్షల రూపాయలతో జనగామ పట్టణంలో గల బతుకమ్మ కుంటలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. 40లక్ష రూపాయలతో పట్టణంలోని ప్రధాన రహదారుల యందు గల డివైడర్లలో శిల్పాలు, 52లక్షల రూపాయలతో జాతీయ రహదారి, హైదరాబాద్, హన్మకొండ వైపుల నుండి జనగామ పట్టణమునకు ప్రవేశించే చోట స్వాగత తోరణాలను త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

- వివిధ సంక్షేమశాఖల అధ్వర్యంలో జరిగిన అభివృద్ధి :

గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదివే మొత్తము 1వేయి 440మంది విద్యార్థిని, విద్యార్థులకు డైట్ ఛార్జీల కింద 2కోట్ల 75లక్షల రూపాయలు మంజూరయ్యాయి. 1 వేయి 260 మంది విద్యార్థినిలకు కాస్మోటిక్ ఛార్జీల కింద 8లక్షల 22 వేల రూపాయలు మంజూరు కాగా, షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ద్వారా పాఠశాల, కళాశాలల, వసతి గృహాల 704 మంది విద్యార్థిని, విద్యార్థులకు డైట్, కాస్మోటిక్స్ ఛార్జీల కోసం 3 లక్షల 18వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ద్వారా 806మంది విద్యార్థిని, విద్యార్థులకు డైట్, కాస్మోటిక్స్ ఛార్జీల కోసం 3లక్షల 79వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సంప్రదాయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన గేయాలకు కేజీబీవీ విద్యార్థులు చేసిన నర్తనలు వీక్షకులను అలరించాయి. అనంతరం ఈ వేడుకల సందర్భంగా మే 31వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడలు, ఆటల పోటీల్లో మహిళల విభాగం (షాట్ పుట్)లో ఎం. తిరుమల, (మ్యూజికల్ చైర్)లో రమ్య, (లెమన్ అండ్ స్పూన్)లో శ్రీదేవి, (టగ్ ఆఫ్ వార్)లో సరళబృందం గెలుపొందారు. అదే విధంగా పురుషుల విభాగం (షాట్ పుట్)లో బి. నాగరాజు, (బ్యాడ్మింటన్)లో బి. సాయికుమార్ బి. కరుణాకర్, (టగ్ ఆఫ్ వార్)లో పోలీసు శాఖ, (క్రికెట్)లో పోలీసుశాఖ గెలిచారు. వీరందరికీ మెడల్స్ తో పాటు కప్పులను అందజేయడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 30మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వుల పత్రాలను అందజేశారు. అలాగే సీఎం కప్ 2024లో భాగంగా నిర్వహించిన పోటీల్లో రాష్ట్రస్థాయికి వెళ్లి అక్కడ చక్కటి ప్రతిభ కనబరిచి, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడళ్లను సాధించిన క్రీడాకారులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుకరించారు. అనంతరం వ్యవసాయ శాఖకు సంబంధించి పలువురు రైతులకు విత్తనాల సంచులను అందజేశారు. అదే విధంగా జిల్లాలో గల 707స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజ్ కింద రూ.60కోట్ల 90లక్షల చెక్కును మహిళలకు అందించారు. అనంతరం పలు శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ లను సందర్శించి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకొని, వారిని ఎంతగానో అభినందించారు. తదనంతరం జిల్లాకు నూతనంగా కేటాయించిన అగ్నిమాపక యంత్రాన్ని ముఖ్య అతిథి ఆరంభించి, తానే స్వయంగా బండిని నడిపించారు. తదనంతరం జిల్లా చరిత్రపై ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, తహసీల్దార్లు, ప్రజలు, విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించి అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సబ్బండ వర్గాల ప్రజలు ఉద్యమం చేయడం ద్వారా యూపిఏ ప్రభుత్వం సోనియా గాంధీ నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమి లేదని, నేడు ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి 5లక్షల రూపాయల ఇందిరమ్మ ఇల్లు నర్సంపేట నియోజకవర్గంలో 3500ఇండ్లను మంజూరు చేశామని, 175కోట్ల





రూపాయలు నియోజకవర్గంలో ఇళ్లకు ఖర్చు చేస్తున్నామని, మున్సిపాలిటీ పరిధిలో 500 ఇండ్లు 25కోట్ల పైచిలుకు రూపాయలు ఖర్చు పెట్టి పేదవారికి ఇండ్లు కట్టించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుద్యోగైన యువతీ యువకులతో పాటు రైతులకు సైతం లబ్ది చేకూరే విధంగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, ఎన్ఎస్‌యుఐ, ఐఎన్‌టియుసి, కిసాన్ సెల్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**నెక్కొండలో.....**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో నర్సంపేట నియోజకవర్గ టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి జాతీయ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయం గుడి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, మండల సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, నేతుల సారంగపాణి, పొట్లపల్లి వీరస్వామి, తాళ్లపల్లి భాస్కర్‌గౌడ్, మూసిన సారయ్యగౌడ్, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ఖానాపురంలో....**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఖానాపురం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్ఐ రఘుపతి, ఎంపిడివో కార్యాలయంలో సునిల్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఆయా పార్టీల కార్యాలయాల్లో నాయకులు, పిఏసిఎస్‌లో చైర్మన్ జెండాలను ఆవిష్కరించారు.

## నర్సంపేట వార్త

### పరిసరాల పరిశుభ్రత ఎంతో ప్రాముఖ్యం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త*

పట్టణ ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం అమృత్ 20 యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మెప్మా సభ్యులు పరిసరాల పరిశుభ్రతపై మహిళలకు అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరు బాధ్యతగా పరిశుభ్రతతో పాటు వన మహోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ప్రజల సహకారంతో ప్రభుత్వం చేపట్టిన అమృత్ వంద రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కాటం భాస్కర్, ఎఇ రాజేష్, మేనేజర్ సంపత్, శానిటరి ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఏడిఎం వహిద, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సభ్యులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త*

11వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం నందు వరంగల్ కూడలిలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సర్పంచ్ నల్ల మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు డా. లెక్కల విద్యాసాగర్ రెడ్డి, బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రుద్ర ఓంప్రకాష్, మాజీ కౌన్సిలర్స్ బండి రమేష్, మండల శ్రీనివాస్, బండి ప్రవీణ్, ఎండి పాషా, నాగిశెట్టి ప్రసాద్, రాయిడి దుష్యంత్ రెడ్డి, గందె చంద్రమౌళి, దేవజు సదానందం, రామా సహాయం సుధాకర్ రెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, వాసం సాంబయ్య, స్వామి, నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అదేవిధంగా టిజెఎస్ డివిజన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే జావిద్ జెండావిష్కరణ చేయగా ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, గుంటి రాంచందర్, బొనగాని రవీందర్, సోల్తి సాయికుమార్‌లు పాల్గొన్నారు. రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవిచందర్‌రెడ్డి, సొసైటిలో చైర్మన్ బొమ్మల రమణారెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కాట భాస్కర్ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జెండావిష్కరణలు చేశారు.

**చెన్నారావుపేటలో....:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ



దినోత్సవ వేడుకలు మండలంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల ఇంచార్జి బాల్నె వెంకన్న జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అలాగే ఎంతో మంది యువకులు, విద్యార్థుల ప్రాణత్యాగం, పోరాటం ఎప్పటికి మరిచిపోలేమన్నారు. అలాంటి ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి ఫలాలు కేసిఆర్ ద్వారానే సాధ్యమయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పత్తినాయక్, సొసైటి చైర్మన్ చింతకింది వంశీ, మండల యూత్ ఇంచార్జి కందికృష్ణచైతన్య, తూటి శ్రీనివాస్, కుండెమల్లయ్య, అనుముల కుమారస్వామి, ఎంఎ గఫర్, కుసుమ నరేందర్, కందకట్ల సాంబయ్య, కొండవీటి ప్రదీప్‌కుమార్, మహేందర్‌రెడ్డి, హరినాయక్, విజయరామరాజు, సురేష్, రమేష్, నర్సింగరావు, మురళినాయక్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....:** అమరవీరుల త్యాగఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎంతో మంది తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పొన్నం మొగిళి, నాయకులు పూస రమేష్, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఊరటి రవి, గుండెకారి రంగారావు, కామిశెట్టి ప్రశాంత్, ఊరటి మైపాల్‌రెడ్డి, బూర చందుగౌడ్, లాండె రమేష్, గుండెకారి రవీందర్, మోహన్‌రావు, నల్లబెల్లి శోభన్‌బాబు, శంకేషి కమలాకర్, నగనబోయిన తిరుపతియాదవ్, కట్టయ్య, బిక్షపతి, యాదగిరి మధు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రత్యేకాధికారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రొట్టె రమేష్, కొలిపాక భాస్కర్, గ్రామ ప్రత్యేకాధికారి మాధవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రొట్టె రమేష్, కొలిపాక భాస్కర్, దండు శ్రీనివాస్, నిరంజన్‌రెడ్డి, అలువాల బాలయ్య, మామునూరి స్వామి, కొలిపాక వెంకటేశ్వర్లు, గిన్నె స్వామి, అశోక్, రడం కవిత, గ్రామ పంచాయతీ సిబ్బంది గంగాడి అశోక్‌రెడ్డి, బాబుమియా, ఇక్బాల్, నాగెల్లి సూరయ్య తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంపిడివో డా. లెక్కల అరుందతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, సూపరిండెంట్ రవికుమార్, శత్రజ్ఞ, రేణుకదేవి, స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మల్లయ్య, రాంబాబు, రవీందర్, శరత్, సునిత, నవ్య, మురళి, రంజిత్, సారంగం తదితరులు పాల్గొన్నారు. కాగా మండల కేంద్రం స్థానిక పోలీస్టేషన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రూరల్ సిఐ సాయిరమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, రామకృష్ణ, పోలీసులు రాజశేఖర్, రాకేష్, రవికుమార్, సరిత, శరీష, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో జాతీయ పతకావిష్కరణ కార్యక్రమం చేపట్టడంతో పాటు ఆనందోత్సవాల మధ్య మండల ప్రజలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవిరణంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో ఎంపిడివో నర్సింహమూర్తి, మథర్‌థెరిస్సా మహిళా సమాఖ్య కార్యాలయం ఆవరణంలో అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి, పోలీస్టేషన్ ఆవరణంలో ఎస్ఐ వి. గోవర్ధన్, ప్రాథమిక సహకార సంఘం ప్రాంగణంలో చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణంలో పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అధ్యక్షతన మాజీ జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు వివిధ కార్యాలయాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.




# ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు

భూపాలపల్లి, జూన్ 02, ప్రభాతవార్త

భూపాలపల్లి ఐ ఎన్ టి యు సి యూనియన్ ఆఫీస్ నందు భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్ మాట్లాడుతూ దశాబ్దాల కలను సాకారం చేస్తూ, ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితంగా, సోనియా గాంధీ చొరవతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. రక్షణతో కూడిన ఉత్పత్తికై సింగరేణియుల కుటుంబాల పరిరక్షణకై సూచనలు, సలహాలను స్వీకరించి నేషనల్ సేఫ్టీ గైడెలెన్స్ ప్రకారం చట్టబద్ధమైన రక్షణతో కూడిన ఉత్పత్తికి యాజమాన్యం కృషి చేయాలని కోరారు. సింగరేణి ఇప్పటివరకు బొగ్గు ఉత్పత్తి , విద్యుత్ ఉత్పత్తి మరియు సోలార్ ఉత్పత్తి చేస్తుంది ఫలితాలు ఆశ జనకంగా



ఉన్నాయని వారు ప్రసంగించారు. భూపాలపల్లి లో నూతనంగా కంపెనీలోకి వచ్చిన బదిలీ వర్కర్లు ఆబ్సెంటిజం ఎక్కువగా చేస్తున్నారు. కాబట్టి గైర్హాజర్ తగ్గించి రక్షణతో కూడినటువంటి ఉత్పత్తి తీయాలని అన్నారు. పెర్క్స్ పైన ఉన్న ఆదాయపన్ను (ఇన్‌కమ్ ట్యాక్స్) మాఫీ, సొంత ఇంటి పథకం అమలు, కార్పొరేట్ మెడికల్ బోర్డ్ మార్పు, మెడికల్ అటెండెన్స్ నిబంధనల్లో సవరణ, డిస్మిస్ అయిన కార్మికుల సమస్యలు, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, సింగరేణిలో ఐటి కంపెనీ స్థాపన, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు వంటి అంశాలను సీఎండీ దృష్టికి గౌరవనీయులు ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ తీసుకెళ్లారు. అంతేకాక, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 3,700 కంటే కంటే ఎక్కువ ఉద్యోగ సంబంధిత కేసుల పరిష్కారానికి ఒకే విడతలో లోక్ అదాలత్ నిర్వహించాలన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగా బుచ్చయ్య , డిప్యూటీ జనరల్ సెక్రటరీ రత్నం సమ్మి రెడ్డి, ఏరియా స్ట్రక్చర్ కమిటీ సభ్యులు షేక్ హుస్సేన్, బ్రాంచ్ నాయకులు బొడ్డు అశోక్ , నాయకులు అజీమ్, దుర్గం రవి, నాయకులు మండల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

భూపాలపల్లి, జూన్ 02, ప్రభాతవార్త



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయం భూపాలపల్లి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, అడిషనల్ కలెక్టర్ (ఎల్బీ) ఎల్.ఎల్ విజయలక్ష్మి  మ్ చేతుల మీద జాతీయ జెండా పతాకావిష్కరణ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొని రాష్ట్ర అవతరణ సమయంలో ప్రాణ త్యాగాలు చేసినటువంటి అందరిని మరించుకోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటు వంటి 100 రోజులు యాక్షన్ ప్లాన్ లో భాగంగా మొదటి రోజు పురపాలక సంఘ కార్యాలయము భూపాలపల్లి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు పచ్చ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. తదుపరి అంబేద్కర్ సెంటర్లో మానవహారం చేసి ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గారు 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా విధివిధానాలను ప్రజలకు తెలియపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షులుగా ఎల్లావుల రాజు

రేగొండ జూన్ 2 ప్రభాతవార్త :



మండలం బిజెపి ఉపాధ్యక్షులుగా నారాయణపూర్ గ్రామానికి చెందిన ఎల్లావుల రాజును నియమించినట్టు మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి అనంతరం కమిటీని ఏకగ్రీవంగా నియమించినట్లు ఆయన తెలిపారు. అనంతరం రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించిన భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి శ్రీ చందుపట్ల కీర్తి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి, జిల్లా నాయకులకు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నాకు నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు నా వంతు బాధ్యతగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.

## అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల ఏర్పాట్లు పూర్తి

భూపాలపల్లి, జూన్ 02, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సీసీటీవీ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తామని పరీక్షల నిర్వహణ కొరకు పోలీసు, వైద్యము, విద్యుత్తు, మునిసిపల్, పోస్టల్, రవాణా శాఖ అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలియజేశారు. అదేవిధంగా పరీక్షా కేంద్రంలో అన్ని మౌలిక వసతుల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, పరీక్షల నిర్వహణ కొరకు చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారి, ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలియజేశారు. పరీక్షలు పకడ్బందీగా ఎటువంటి నిరక్ష్యాన్లికి తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారు. తెలుగు 73 హిందీ 11 ఆంగ్లం 9 గణితం 112 సామాన్య శాస్త్రము 109 సాంఘిక శాస్త్రం 25 మంది విద్యార్థులు పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

భూపాలపల్లి, జూన్ 02, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగుకోట్ల ప్రజల ఆకాంక్ష, 60 ఏండ్ల ఆరాటం,ప్రజల అస్తిత్వపు ఆత్మగౌరవ పోరాటం, ఈ తెలంగాఅమరవీరుల పోరాట ఫలితంగా....చిన్నమ్మ సుష్మా స్వరాజ్ వంటి ఎందరో మహనీయుల యోగ దానంతో స్వరాష్ట్రమై పులకించిన పుడమి తల్లి నా తెలంగాణ మహనీయుల ఆశయాలతో ఆశయ సిద్ధికై అమరవీరుల ఆత్మార్పణ ఫలితంగా అవతరించిన నేల తెలంగాణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బట్టు రవి, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాదరావు, దొంగల రాజేందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలీఫ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు జగ్గయ్య, జిల్లా నాయకులు శివరాత్రి వేను, సామల మధుసూదన్ రెడ్డి, మాచినేని రవీందర్, సు తాటి వేణు, ఊరటి మునేందర్ , కంచం నరసింహామూర్తి, కరివేద మనోహరు రెడ్డి, కోరే సుధాకర్ , గట్ల శ్రీనివాస్, ఘనపూర్ మండల అధ్యక్షులు నవీన్ రావు, అజ్మీర రాజు నాయక్ , నాయకులు ఎర్ర రాకేష్ రెడ్డి, శివకృష్ణ, రాజు నాయక్, శ్రీనివాస్ నరసింహామూర్తి , మొండయ్య, శంకర్, పొన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అవతరణ వేడుకలు

భూపాలపల్లి, జూన్ 02, ప్రభాతవార్త



తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశానుసారం, భూపాలపల్లి టిఆర్ఎస్ అర్బన్ పార్టీ అధ్యక్షులు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ని మాజీ ఎంపీపీ, పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కల్లెపు రఘుపతి రావు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కటకం జనార్దన్ మరియు రఘుపతి రావు మాట్లాడుతూ సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ లో తెలంగాణా కి జరుగుతున్న వివక్ష కి వ్యతిరేకంగా మన నీళ్లు, మన నిధులు, మన నియామకాలు మనకే దక్కాలి అనే నినాదంతో కెసిఆర్ తెలంగాణా రాష్ట్ర సమితి అనే పార్టీ ని స్థాపించి తెలంగాణా రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చచ్చుడో, తెలంగాణా వచ్చుడో అనే సంకల్పం తో 9 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి, తెలంగాణా లోని అన్ని వర్గాల ని కలుపుకొని ఢిల్లీ పాలకుల మెడలు వంచి 2014 లో తెలంగాణా ర్నాష్ట్ర సాధించిన తెలంగాణా బాపు కెసిఆర్ అని అన్నారు. సాధించిన తెలంగాణా రాష్టానికి తొలి ముఖ్యమంత్రి అయ్యి దేశం లోనే ఏ రాష్ట్రం లో లేని విధంగా అభివృద్ధిలో, సంక్షేమలో తెలంగాణా ర్నాష్ట్ర ని ముందు వరుస లో నిలిపిన ఘనత కేసిఆర్ గారిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్, పీఏసీఎస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్స్, జిల్లా మరియు అర్బన్ పార్టీ నాయకులు, వార్డ్ అధ్యక్షులు, యువజన, మహిళా, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆస్పత్రిలో ఆవిర్భావ వేడుకలు

భూపాలపల్లి, జూన్ 02, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్, మినిమం వేజెస్ అడ్వైజర్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి ఏరియా హాస్పిటల్ ఫిట్ సెక్రెటరీ మెహబూబి ఐ ఎన్ టి యు సి గద్దె వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తదనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఐఎన్టీయూసీ మహిళా అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం, టెంపుల్ కమిటీ చైర్మన్ డి విద్యాసాగర్ హాస్పిటల్ ఇంచార్జ్ ఎంవి రామచందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ఎం జీవ కుమారి, టెంపుల్ కమిటీ సభ్యులు, సెంట్రల్ కమిటీ సెక్రటరీ శ్రీమతి శ్వేత తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా మద్దినేని శేషారత్నం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడడం జరిగింది.

## ఘనంగా ఐఎన్టీయూసీ నాయకుని పుట్టిన రోజు వేడుకలు

భూపాలపల్లి, జూన్ 02, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ సింగరేణి విశ్రాంతి గృహంలో సోమవారం ఐఎన్టీయూసీ నాయకులు అజ్మీరా తిరుపతి నాయక్ 35 వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడమే నా లక్ష  ్యం అని... నేను ఎమ్మెల్యే గా గెలవడం లో తిరుపతి ముఖ్య పాత్ర పోషించాడని అన్నారు. ఐఎన్టీయూసీ నాయకులు పసునూటి రాజేందర్ బి మధుకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, నాయకులు చల్లూరి మధు, అప్పం కిషన్, సిరుప అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ టౌన్,జూన్2,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పలు కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించి అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో:** బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముందుకు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపి మాలోతు కవిత మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌తో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనేక ఒడిదొడుకులు ఎదుర్కొన్ని రాష్ట్రాన్ని సాదించుకున్నామని కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అందరికి న్యాయం జరిగిందన్నారు. ఆమె వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న, మాజీ వార్డు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



**-గిరిజన సామాజిక చైతన్యవేధిక ఆధ్వర్యంలో:** గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్తానిక అమరవీరుల స్థూపం వద్ద పలు సంఘాల నాయకులతో కలసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు వలసవాద ఆంధ్ర పాలకుల చేతిలో తెలంగాణ దోపిడికి గురై ఎన్నో త్యాగాల పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. ఆయన వెంట మైస శ్రీనివాస్, హలావత్ లింగనాయక్, సామ పాపన్న, దేవెందర్, సత్యనారాయణ, ఆనంద్, రమేష్, గణేష్, నీలేష్‌రాయ్, రావిష్‌లు ఉన్నారు.

**-టిఎన్‌జీ వోస్ ఆధ్వర్యంలో:** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని టిఎన్‌జీవోస్ భవన్‌లో టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రం సాదించిన విజయాలను వివరించారు. ఆయన వెంట జిల్లా కోశాధికారి మైస రోహిత్, శ్రీనివాస్, తహశీల్దారు కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



# జిల్లా కోర్టులో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

మహబూబాబాద్ టౌన్,జూన్2,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రం సాదించిన విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కోర్టు ఉద్యోగులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# నేటి నుండి 13వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

బయ్యారం,జూన్2,ప్రభాతవార్త:



భూభారతిపై తెలంగాణ రాష్ట్ర రైతుల కోసం కొత్త చట్టాన్ని అమలుపరిచేందుకు మండలంలో నేటి నుండి ఈ నెల 13వరకు 17రెవెన్యూ గ్రామాల పరిధిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని మండల తహశీల్దారు నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ నెల 3న గురిమెళ్ల, వెంకటాపురం, 4న గౌరారం, కొమరారం, 5న మెట్లతిమ్మాపురం, కంబాలపల్లి, 6న రామచంద్రపురం, లింగగిరి, 9న జగత్రావుపేట, కొత్తపేట, 10న గంధంపల్లిం, ఉప్పలపాడు, 11న ఇర్సులాపురం, సింగారం, 12,13న బయ్యారం, ధర్మాపురం, 13న కాచనపల్లి పరిధిలో ఉదయం 9గంటల నుండి 4గంటల వరకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# బయ్యారంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

బయ్యారం,జూన్2,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వాన్ని పురస్కరించు కొని మండల కేంద్రంతో పాటు మంలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలను ఘనం గా నిర్వహించుకున్నారు. ఎంపిడివో కార్యాలయంలో జెడ్పీసీఈవో పురుషోత్తం, ఎంపిడివో విజయలక్ష్మి, తహశీల్దా రు కార్యాల యంలో తహశీల్దారు నాగరాజు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాంజీనాయక్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తిరుపతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయ్‌కుమార్, యూనినా ఆసుపత్రిలో డాక్టర్ శంకర్, కొత్తపేట విద్యుత్ఉపకేంద్రంలో ఎఈ సుమన్, సొసైటి కార్యాలయంలో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బిజెపి కార్యాలయంలో నాయిని శ్రీనివాస్‌రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యం, పంచాయతీ కార్యాలయాల్లో సెక్రటరీలు జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు తిరుమల ప్రభాకర్‌రెడ్డి, తుమ్మల శ్రీనివాస్, తిరుమల చంద్రారెడ్డి, వేల్పుల శ్రీనివాస్, వెంకటపతి, సుమన్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

మరిపెడ,జూన్2,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని డోర్నకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్అండ్‌బి అతిధి గృహం ఎదుట మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడకముందు ఉమ్మడి రాష్ట్ర పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారన్నారు. కేసీఆర్ కృషి ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాదించుకొని 10సంవత్సరాలు నిర్విరామంగా పరిపాలించుకొని అభివృద్ధిలో ముందున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు, గుగులోతు వెంకన్న, నాగేశ్వరరావు, బాలాజి, వెంకన్న, వస్రాం, లతీఫ్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

గార్ల, జూన్2 ప్రభాతవార్త:



ఇటివల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన మండల పరిధి బుద్దారం గ్రామపంచాయితీ తాళ్ళూరి నర్సయ్య నగర్‌కు చెందిన కాంపాటి ఎలిసాకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి మండల నాయకులతో కలిసి అందజేశారు. మాజీ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ద్వారా సిఎం రిలీఫ్‌ఫండ్ కింద 16,500రూపాయలు మంజూరైనట్లు ఆచెక్కును బాధజతురాలికి అందజేయడం జరిగిందని ఆమే తెలిపారు. రిలీఫ్‌ఫండ్ చెక్కు మంజూరుకు సహకరించిన ప్రతి ఒక్కరికి బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల మాజి కార్యదర్శి మెదరమట్ల గిరిప్రసాద్, నాయకులు శ్రీను, మౌనిక, కొండల్, సంగు నాగేంద్రపవన్ కుమార్, అశోక్, తదితరులున్నారు.

# జుగల్‌కిషోర్ ఐపిఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన యువత

గార్ల, జూన్2 ప్రభాతవార్త:

డిఐజిగా పదోన్నతి పొందిన బాణోత్ జుగల్‌కిషోర్ ఐపిఎస్‌ను తన సొంత గ్రామం మండల పరిది అంజనాపురం గ్రామంలోని సొంతనివాసంలో అంజనాపురం యూత్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. డిఐజిగా పదోన్నతి పొందినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అంజనా పురం గ్రామ యూత్ నాయకులు బాణోత్ రాజు, అజ్మీర వెంకన్న, సాయికుమార్, సంపత్, మురళి, కిరణ్, సురేష్, బాలు, నరేష్, తదితరులున్నారు. .

# పట్టణ అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## -మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి

మరిపెడ,జూన్2,ప్రభాతవార్త:




సుస్థిరమైన పురపాలక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మరిపెడ మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలో పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన మున్సిపాలిటిలో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనే సామర్థ్యం కలిగిన పట్టణ ప్రాంతంగా నిర్మించే దిశగా ఏర్పాటు చేసిన 100రోజుల ప్రణాళికలో భాగంగా నేడు ఒక చర్య, ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 10వ తేదీ వరకు 100రరోజుల ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తుందన్నారు. పట్టణ ప్రజలు పరిశుభ్రమైన మున్సిపాలిటికి సహకరించాలన్నారు. అందరి సహకారంతోనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. వారి వెంట మున్సిపాలిటి సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

బయ్యారం,జూన్2,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బయ్యారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావం తరతరాల ఆవేదన, ఆత్మగౌరవ పోరాట గాథ అని రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ నాయకత్వంలో పరిపాలనలో ప్రగతి ఫలాలు ప్రతి ఇంటికి అందాయని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలో వెల్లివిరిశాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ఐలయ్య, మురళినాయక్, లక్ష్మణ్‌నాయక్, జగన్, వీరన్న, రాంకోటి, శ్రీను, దేవోజి, సంపత్‌యాదవ్, కీర్తి ఉదయ్, గణేష్, రవి, చందు, సందీప్, చంద్రమౌళి, మునేందర్, హరీష్, అనిల్, రాజేష్, లింగస్వామి, వీరబాబు, శరత్, పుల్లయ్య, రాము, యాకయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

తొర్రూరు జూన్ 02 ప్రభాతవార్త



రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తోరూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి రైతులు రుణపడి ఉంటారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నేపథ్యం, ప్రజల పోరాటాలు, ఉద్యమ నాయకుల త్యాగాలను గురించి మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు సాకారం అయ్యేలా పనిచేయడానికి తాను కట్టుబడి ఉన్నానని వారు తెలిపారు. ప్రజా ప్రభుత్వం లోనే రైతుల కళ్ళలో ఆనందం ఉందన్నారు. అమరవీరుల ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్, డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకట చారి, సంధ్యారాణి భాస్కర్ రెడ్డి, రేణిగుంట్ల విశ్వ ప్రసాద్, భాస్కర్, నరేందర్, మల్లేశం, ఏక సాయిలు, వెంకటరెడ్డి, కొమ్ము వాసు, మార్కెట్ సెక్రటరీ నిరంజన్, సూపర్వైజర్ రమేష్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తొర్రూరు, జూన్ 2, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జడ్జి ధీరజ్ కుమార్ దామెర పతాకావిష్కరణ చేసి వందన సమర్పన చేసినారు అదేవిధంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తెలంగాణ జేఏసీ కన్వీనర్ ఉద్యమకారులు ప్రవీణ్ రాజును జడ్జి ధీరజ్ కుమార్ న్యాయవాదులు ఘనంగా సన్మానించి వారు చేసిన సేవలను కొనియాడారు అనంతరం న్యాయవాదులు స్థానిక అమరవీరుల స్థూపం వద్ద మోనం పాటించి నివాళులర్పించారుఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అయిలినేని ముకుందరావు ,ఏజిపి లింగాల శ్రీనివాస్. ప్రధాన కార్యదర్శి మైలపాక అశోక్ సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న ,వల్లపు మధుసూదన్ , పొనుగంటి ఏకాంబరం, వల్లపు ఐలోని గంగాధర విజయ ప్రవీణ్ యాకేందర్ గోపాల్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది కోర్టు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమ అమరవీరులకు అవమానం

తొర్రూరు జూన్ 02 ప్రభాత వార్త



తొర్రూరు పట్టణ కేంద్రంలో నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం మున్సిపల్ అధికారుల నిరక్ష్యం వల్ల అవమానానికి గురైందని జెఎసి కన్వీనర్ కల్వకొలను ప్రవీణ్ రాజ్ అన్నారు సోమవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూమున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన గాని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపాన్ని అలంకరించక పోవడం పై కమిషనర్ కు తెలంగాణ ఉద్యమకారుల పట్ల తెలంగాణ అమరవీరుల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధి తెలంగాణ ఉద్యమాన్ని అవమాన పరిచేటట్లుగా ఉందని విమర్శించారు కోట్లల్లో ఆదాయం ఉన్న మున్సిపాలిటీ కమిషనర్ కు లంచాల పై ఉన్నటువంటి శ్రద్ధను తెలంగాణ ఉద్యమం పట్ల లేక పోవ్నట తెలంగాణ ఉద్యమానికి అవమానంగా భావిస్తున్నాం అని తెలిపారు.

## రెపరెపలాడిన జాతీయ జెండా

నరసింహుల పేట. జూన్ 2 ...



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండలంలోని అన్ని కార్యాలయంలో ఘనంగా ఎగరవేశారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రమేష్ వ్యవసాయ కార్యాలయంలో ఏవో వినయ్ కుమార్ పోలీస్ స్టేషన్లో ఎస్సై సురేష్ ఎంఈఓ కార్యాలయంలో రామ్మోహన్రావు ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో చైర్మన్ సోంపేట రాము గౌడ్ వెటర్నరీ డాక్టర్ సామ్య గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో యాకయ్య జాతీయ జెండాను ఘనంగా ఎగరవేశారు .

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 2



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఇనుగుర్తి మండలంలో ఘనంగా నిర్వహించారు స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపీడీవో హరిప్రసాద్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కుసుమ రవీందర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్ జయశ్రీ, రైతు వేదికలో ఏవో భూక్యా మహేందర్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు ఈ కార్యక్రమంలో అధికారులు వివిధ గ్రామాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో వేలియనున్న జయశంకర్ సార్ విగ్రహం

**-కురిమిళ్ళ సుదర్శన్ చారి**

నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త



నర్సంపేటలో జయశంకర్ సార్ విగ్రహం వేలియనున్నది అని కురిమిళ్ళ సుదర్శన్ చారి అన్నారు. నర్సంపేట పట్టణం యందు సోమవారం తెలంగాణ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం భవన కమ్యూనిటీ హాల్ చైర్మన్ కురిమిళ్ళ సుదర్శన్ చారి ఆధ్వర్యంలో నర్సంపేట డివిజన్ విశ్వకర్మ విశ్వబ్రహ్మణ సంఘం నాయకుల సమావేశంలో కొత్తపెల్లి ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని ప్రతిష్టాపన చర్చాలో తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు కురిమిళ్ళ సుదర్శన్ చారి మాట్లాడుతూ నర్సంపేట యందు మల్లంపల్లి రోడ్డు డివైడర్ పై మన కుల బాంధవుడు అగు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన జాతిపిత కొత్తపెల్లి ప్రొఫెసర్ జయశంకర్ సార్ కౌస విగ్రహాన్ని ప్రతిష్టాపన గత కొద్దికాలం నుండి కుల సంఘం నాయకులు ప్రముఖ మేధావులు ఆలోచన నిర్ణయాల మేరకు స్థానిక ఎమ్మెల్యే శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అనుమతించగా జూన్ 21 22 రోజులలో విగ్రహ ప్రతిష్టాపన చేయడం నర్సంపేట డివిజన్‌కు మంచి గుర్తింపు వస్తుంది అని ఆనందం వ్యక్తపరుస్తూ అన్ని మండలాల కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు కురిమిళ్ళ రమేష్, నర్సంపేట, ఖానాపురం, నల్లబెల్లి, దుగ్గొండ, చెన్నారావుపేట మండలాల నాయకులు ఆసం చంద్రమౌళి, సత్యం, కాసోజు రాము, పోనుగంటి రవి, మొగులోజు కోటిలింగా చారి, కొండ్రోజు చంద్రమౌళి, రాగి నరేష్, సలేంద్ర రుద్రచారి, రామడుగు శ్రీనివాసు ప్రసాద్, కురుపాల జగదీశ్వర్, కొత్తపెల్లి రమణాచారి, అరిగెల చంద్రచారి, వెలుసోజు శ్రీను, రాగి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి భూభారతి రెవిన్యూ సదస్సులు

చెన్నారావుపేట, జూన్ 2, ప్రభాతవార్త

మండలంలో నేటి నుండి భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఫణికుమార్ తెలిపారు. ముందుగా ఈ నెల 3న అక్కల్‌చెడ, లింగాపురం, 4న చెన్నారావుపేట, జల్లి, 5న లింగగిరి, కోనాపురం, 6, 9న అమీనాబాద్, ఎల్లాయిగూడెం, 10న ఉప్పరపల్లి, పాపయ్యపేట, 11న తిమ్మరాయినిపహాడ్ గ్రామాల్లో సదస్సులు ఉంటాయన్నారు. రైతులు తమ యొక్క భూ సమస్యలపై దరఖాస్తులు ఇచ్చి ఎలాంటి సందేహాలు అనుమానాలు ఉన్నా నివృతి చేసుకోవాలన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

చిన్నగూడూరు,జూన్2,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను చిన్నగూడూరు మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు మహబూబ్‌అలీ, పోలీస్ స్టేషన్‌లో ప్రవీణ్‌కుమార్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో రాష్ట్రం సాదించిన విజయాలను స్మరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, బిక్కునాయక్, గ్రామపార్టీ అధ్యక్షుడు రమేష్, శ్రీను, శేఖర్, గంధసిరి ఉపేందర్, జహంగీర్, జీవన్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు

చిన్నగూడూరు,జూన్2,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు డి.ఎస్ రాంసింగ్, మంగపతిరావు, కరే ధారాసింగ్, ఉపేందర్, చెన్నారెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, ప్రభాకర్, చిరంజీవి, బాదావత్ సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పురస్కార అవార్డు అందుకున్న కస్తూర్బా విద్యార్థినిలు

చిన్నగూడూరు,జూన్2,ప్రభాతవార్త:

పదోవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థినిలు దేవిప్రియ 567/600, బి.సమత 562, ఎన్.రక్షిత 562 లకు జిల్లాకేంద్రంలో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ విద్యార్థినిలను అవార్డులతో సత్కరించారు. విద్యార్థినిలు ప్రతిభా పురస్కారాలు అందుకోవడంతో పాఠశాల ఎస్.ఓ లలితను, విద్యార్థినిలను జిసిడిఓన విజయ్ కుమారి అభినందించారు.



## అస్తవ్యస్తంగా రోడ్డు సైడు నిర్మాణ పనులు
## వేగంగా ముందుకు సాగని పనులు

*గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త*

ఎన్‌హెచ్ నిర్మాణ పనుల్లో భాగంగా మూడు మాసాల క్రితం పట్టణ కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా చేపట్టిన సిసి ప్లాట్‌ఫాం పనులు అస్తవ్యస్తంగా, ఆలస్యంగా కొనసాగుతున్నాయి. పనుల్లో చోటు చేసుకుంటున్న జాప్యం కారణంగా అటు రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాసారసముదాయాల నిర్వాహకులు, ఇటు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం ఎన్‌హెచ్ నిర్మాణంలో భాగంగా గూడూరు పట్టణంలో అటు మహబూబాబాద్ రోడ్డులోని తహసిల్ కార్యాలయం నుండి ఇటు నర్సంపేట రోడ్డులోని పెట్రోల్‌బంక్ వరకు పలు పనులు చేస్తున్నారు. ఇరువైపులా సైడ్‌డ్రెయిన్స్, డివైడర్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తికాగా మూడు మాసాల క్రితం రోడ్డుకు ఇరువైపులా సిమెంట్ బిళ్లలతో ప్లాట్‌ఫాం పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే తొలుత రోడ్డుకు ఒకవైపు మాత్రమే ఈ పని ప్రారంభించినప్పటికీ సిమెంటు బిళ్లలు పరిచే పనిలో జాప్యం జరుగుతోంది. ఈ నిర్మాణం కొరకు రోడ్డు పొడవునా కందకం తీసి ఉంచారు. అందులో క్రషర్ మిక్స్ పౌడర్ చదను చేసి బిళ్లలు పరుస్తున్నారు. అయితే ఈ పని జరగని చోట డస్ట్ కుప్పలు అలాగే పోసి ఉన్నాయి. అంతేకాకుండా ఇటీవల కురిసిన వర్షానికి తీసిన కందకం బురదమయంగా మారింది. రోడ్డుకు మరోవైపు కూడా మట్టితీసి ఉంచడంతో అదికూడా అక్కడక్కడ నీరు చేరి బురదగా మారింది. ఇదిలా ఉండగా సిమెంట్ బిళ్లలు పెట్టిన చోట ఒక ప్రాంతంలో ఇప్పటికే అది కుంగిపోయి కనిపిస్తున్నది. మధ్యమధ్యన గ్యాప్ కూడా వదిలివేసిన తీరు ప్రశ్నార్థకంగా మారింది. మొదటి నుండి ఇక్కడ ఎన్‌హెచ్ నిర్మాణం పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి. పట్టించుకునే వారు లేని పరిస్థితిలో పనుల తీరు యదావిధిగా కొనసాగుతోంది. అధికారుల పర్యవేక్షణ కూడా అంతంతమాత్రంగానే ఉంటున్నదన్న ఆరోపణలు కూడా చేస్తున్నారు. ఇప్పటికే వర్షాకాలం ప్రారంభం కాగా ముందుముందు ఈ పనులకు మరింత ఆటంకం ఏర్పడనున్నందున ఇప్పటికైనా సిమెంటు ప్లాట్‌ఫాం పనులు వేగవంతం చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు. లేకుంటా ప్రధాన రహదారి ఇరువైపులా జలమయమయ్యే ప్రమాదం ఉందని, నీటి కుంటలను తలపించే పరిస్థితి ఏర్పడుతుందని అంటున్నారు. ఒకవైపు సిమెంటు బిళ్లలు పరిచే పని నత్తనడకన కొనసాగుతూ అది పూర్తికాకుండానే సోమవారం రోడ్డుపక్క ఇప్పటికే సిమెంటు బిళ్లలు పరచిన ప్రాంతంలో ఇనుప రెయిలింగ్ పనులు ప్రారంభించడం స్థానికులను ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. పనుల్లో జరుగుతున్న జాప్యంపై ఎన్‌హెచ్ డిఇఇ అమీర్‌ను ప్రశ్నించగా పనులు వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. కూలీల కొరత కారణంగా పని ఆగిపోతున్నదని చెపుతున్నారన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## అమరుల త్యాగఫలితమే తెలంగాణ

*కేసముద్రం, జూన్ 2, ప్రభాతవార్త*

అమరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు గుగులోతు వీరునాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం



కేసముద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయజెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కొరకు కెసిఆర్ ప్రాణత్యాగానికి కూడా సిద్దపడిన తీరును గుర్తు చేసుకున్నారు. ఈ కారక్రమంలో మాజీ జెడ్పీటీసి శ్రీనాథ్‌రెడ్డి, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు నీలం దుర్గేష్, నజీర్, శివకుమార్, రవీందర్‌రెడ్డి, నజ్జు, వెంకన్న, వెంకటేశ్వర్లు, లలితవెంకన్న, వీరన్న పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే ప్రజాప్రభుత్వ ధ్యేయం

*గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా శరవేగంగా పని చేస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. గూడూరు పట్టణ ప్రజల తాగునీటి సౌకర్యాన్ని మరింత మెరుగుపరచే దిశగా మీషన్ భగీరథ పైపులైన్‌కు అదనంగా సిడిపి నిధులతో నిర్మించిన నూతన పైపులైన్ నిర్మాణాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమంతో పాటు ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందించి దాని పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. గూడూరులో గతంలో రక్షిత మంచినీటి పథకం కింద ప్రధాన తాగునీటి వనరుగా ఉపయోగించిన బొమ్మాయికుంట నల్లాలబావిని తిరిగి ఉపయోగంలోకి తెచ్చే దిశంగా నూతన పైపులైన్ నిర్మాణం కొరకు రెండు మాసాల క్రితం స్థానిక నాయకులు తన ధృష్టికి తెచ్చారని, తాను స్వయంగా ఈ పరిస్థితిని పరిశీలించి పైపులైన్ అవసరాన్ని గుర్తించి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పార్టీ జిల్లా నాయకుడు కొమ్మాలునాయక్ నేతృత్వంలో భగీరథ అధికారుల సమన్వయంతో నెలరోజుల్లోనే పైపులైన్ నిర్మాణ పనిని పూర్తి చేసి ఓహెచ్ఎస్ఆర్‌కు నీరు అందించే విధంగా చేసిన తీరును ఆయన అభినందించారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ధరణి కారణంగా ఎంతోమంది ఎన్నో రకాల అవస్తలు పడ్డారని, దాని నుండి విముక్తిని కలిగించేందుకు తెచ్చిన భూభారతి చట్టం అమలులో భాగంగా గ్రామగ్రామాన నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, భూ సమస్యలకు పరిష్కారం పొందాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీ శ్రేణుల కూడా రెవెన్యూ సదస్సులు విజయవంతమయ్యేలా సహకరించాలని కోరారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని ఓహెచ్ఎస్ ఆర్ వద్ద రిబ్బన్ కట్ చేసి, ట్యాప్ ఆన్ చేసి ఎమ్మెల్యే నూతన పైపులైన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ వీరస్వామి, భగీరథ డిఇ శ్రీనివాస్, ఎంపిఓ సత్యనారాయణ, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, కార్యదర్శి కొమ్మాలుతో పాటు బొల్లికొండ మధు, చంటి స్వామి, రసూల్, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.



## ఆగ్రోస్ ఫెర్టిలైజర్ సీజ్..

**- జీలుగ విత్తనాలు పట్టివేత**

**- అక్రమ తరలింపు విక్రయాలపై కేసునమోదు**

**- మండల వ్యవసాయాధికారి విద్యాకర్‌రెడ్డి**

*బచ్చన్నపేట, జూన్ 2 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందజేసిన జీలుగ విత్తనాలను అక్రమంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలిస్తుండగా తొర్రూరు లో పోలీసులు పట్టుకున్నట్లు ఎస్ ఐ ఎస్ కే హమీద్ , మండల వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి , ఎమ్ఆర్ఐ వంశీకృష్ణ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ప ట్టణ కేంద్రానికి చెందిన చలువాది ఉపేందర్ అనే వ్యక్తి, జనగామ జిల్లా తరిగొప్పులలో ఆగ్రోస్ డీలర్ సురేష్ , బచ్చన్నపేటలో ఆగ్రోస్ డీలర్ కామిడి శ్రీనివాస్ రెడ్డిల దగ్గరి నుంచి 106 బస్తాల జీలుగ సబ్సిడీ విత్తనాలను ప్రభుత్వ ధరకు కొనుగోలు చేశాడన్నారు. తొర్రూరులోని తన ఇంటివద్ద నిలువ చేసి ప్రభుత్వ లోగో తో ఉన్న నకిలీ బస్తాల్లో నింపి, రెండు టాటా లేల్యాండ్ వాహనాల్లో తరలిస్తుండగా, సమాచారం మేరకు పోలీసులు దాడిచేసి స్వాధీనం చేసుకున్నారన్నారు. 30కిలోల బరువు కలిగిన 106 బస్తాలవిత్తనాల విలువ సుమారు రూ.4.75లక్షలు ఉంటుందన్నారు. ఈదాడుల్లో రెండు వాహనాలు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. తెలంగాణాలో జీలుగ విత్తనాలు ప్రభుత్వం సబ్సిడీపై అందించడంతో అవి రైతుల పేరుతో కొనుగోలు చేసి ఆంధ్రాలో అధిక ధరలకు విక్ర యిస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని నర్సరావుపేటకు చెందిన శేషాద్రి కొనుగోలు చేస్తున్నాడని, మరిన్ని వివరాలు రాబట్టేందుకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేశామని, పోలీసుల విచారణ లో కొనసాగుతున్నదన్నారు. అక్రమ వ్యాపారం చేస్తున్న వారిని సకాలంలో గుర్తించి నిందితులను పట్టుకున్నట్లు వెల్లడించారు. బచ్చన్నపేట ఆగ్రోస్ ఫెర్టిలైజర్ , ఎరువుల గోదాంను సీజ్ చేసినట్లు, డీలర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎస్‌కే హమీద్, మండల వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డి, ఎంఆర్ఐ వంశీకృష్ణ, రెవెన్యూ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



## గూడూరులో రాష్ట్రావతరణ వేడుకలు

*గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు ముందుగా నిర్దేశించిన ప్రకారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో జాతీయ జెండాలను ఎగురవేసారు. గూడూరులో తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ నాగభవాని, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, గ్రామపంచాయతిలో కార్యదర్శి అశోక్, పిఆర్ ఇంజనీరింగ్ కార్యాలయంలో డిఇ రాంబాబు, వ్యవసాయ కార్యాలయంలో ఎఓ మాలిక్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ, టిఆర్ఎస్ కార్యాలయంలో టౌన్ అధ్యక్షుడు చీదురు వెంకన్న, బిజెపి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు జాతీయ జెండాలను ఎగురవేసారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ స్థాయిల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.



## మాడల్ స్కూల్ విద్యార్థులకు షీల్డులు

*కేసముద్రం, జూన్ 2, ప్రభాతవార్త*

మండలంలోని కల్వల మాడల్ స్కూల్ నుండి ఎస్ఎస్‌సి జిల్లా టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ చేతుల మీదుగా షీల్డులు అందుకొని సన్మానం పొందారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు కొంత మనస్విని, యోగేష్‌లను కలెక్టర్ సన్మానించారు.



## ఆయిల్‌ఫామ్ మెగా ప్లాంటేషన్ మేళా

**-జిల్లా ఉద్యానవన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి మరియన్న**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్2,ప్రభాతవార్త:*

జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాశా, ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని నేరడ, తట్టుపల్లి, ఆలేరు, వీరాపురం గ్రామాల్లో ఆయిల్‌ఫామ్ మెగా ప్లాంటేషన్ నిర్వహించి ఆయిల్‌ఫామ్ మొక్కలు ప్లాంటేషన్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ బోర్ల కింద ఆయిల్‌ఫామ్, పండ్లతోటలు, కూరగాయాలు, పూలు, మల్బారీ తదితర ఉద్యానవన పంటలు సాగుచేయాలని సూచించారు. పెరిగిన ఫామాయిల్ గెలల ధర రూ.21వేలు ఒక ఏకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు. ఒక ఏకరానికి లక్షకు పైగా నెలనెల స్థిర ఆదాయం పొందవచ్చన్నారు. ప్రతి రైతు పొలం గట్లమీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్‌ఫామ్, పండ్లతోటలలో అంతర పంటలుగా కూరగాయలు సాగుచేసుకోవాలన్నారు. కూరగాయల సాగులో మెలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ఎత్తు మడులు, మల్చింగ్, బిందుసేద్యం, ఫర్టిగేషన్, వేపపిండి, ఆముదంపిండి, వేపనూనె పిచికారి చేయడం, పందిరిపై కూరగాయాల సాగు, ట్రెల్లిస్ మెథడ్‌లో టమాటా సాగు తదితర పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫామ్ రైతులు సత్యపాల్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, సీతారాంరెడ్డి, ఉద్యానవన అధికారులు శాంతిప్రియదర్శిని, మానస, బిందుసేద్య ఇంజనీర్ రాజకిషోర్, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ అధికారులు నాగరాజు, అఖిల్, పునిత్, అశోక్, శంకర్, కారంత్, రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జూన్ 3వ తేదీ నుండి ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులు సమర్థవంతంగా, లక్ష్యాలను చేరుకునే విధంగా నిర్వహించాలని సోమవారం క్యాంపు కార్యాలయం నుండి రెవెన్యూ సదస్సులపై రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించిన సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడానికి రెవెన్యూ సదస్సులు ప్రభుత్వం. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహణకు మండల వారిగా తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, సదస్సులపై అన్ని మండలాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. భూ సంబంధించిన అంశాలలో ప్రజలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో పారదర్శకత ఉండాలని సూచించారు. ప్రతి మండలంలో ప్రజల సమస్యలు, భూ సంబంధిత వివాదాలు, పట్టాదారుల రికార్డులు, జనరల్ రెవెన్యూ పనితీరు మొదలైన అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని సమీక్షి ంచాలని తెలిపారు. అధికారులందరూ పూర్తిస్థాయిలో పాల్గొని ప్రజలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో ఈ సదస్సులను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి సదస్సులో వచ్చిన అభ్యర్థనలపై తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని, అవసరమైతే పక్కా రికార్డుల ఆధారంగా సమస్యలను పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తు పక్కాగా రిజిస్టర్ లో నమోదులు చేయాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తున్నందున, ఈ సదస్సులు విజయవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ సదస్సులు నిర్వహణపై ముందస్తుగా టామ్ టామ్ ద్వారా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసిల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధి ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం

**-రాష్ట్ర రెవెన్యూ,సమాచార**

**పౌరసంబంధాల**

**శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి**

*మరిపెడ,జూన్2,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల అభివృద్ధి ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ, పదొవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌తో కలసి బహుమతులు పంపిణి చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. అప్పుల ఊబిలో చిక్కుకున్న రాష్ట్రాన్ని మెరుగుపరిచి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. భూభారతితో రైతులకు మేలు జరుగుతుందన్నారు. రైతును రాజు చేయాలనే సంకల్పంతో రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తూ రూ.500 బోనస్ అందజేయడం జరుగుతుం దన్నారు. తెల్లరేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి 6కిలోల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ మాట్లాడుతూ పేద,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఇసుక, బెల్లం దందా, బియ్యం దందా చేసి కార్యకర్తలను పోషించారన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలను దశల వారిగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, యుగంధర్‌రెడ్డి, రాంలాల్, తాజుద్దీన్, ఐలమల్లు, రవినాయక్, అప్జల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త*

నర్సంపేట మండలం దాసరిపల్లె యాదవుల కుల దైవం గంగమ్మ తల్లి రేణుక ఎల్లమ్మ ద్వితీయ వార్షిక మహోత్సవానికి వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లిని దర్శించుకొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు. కిస్టోజు బ్రహ్మచారి తదిరత కుల బాంధవులు పాల్గొన్నారు.



## కత్తి వెంకటస్వామి కెయుపిఎంప కలిసిన కమిటీ సభ్యులు

*నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త*



ఏఐసిసి ఓబిసి నేషనల్ కో ఆర్డినేటర్ డా.కత్తి వెంకట స్వామిని కెయుపి ఎంప కమిటీ సభ్యులు కలిశారు. తమ సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహా రాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకువెళ్లాలి అని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నవంబర్ నెల నుంచి నేటి వరకు ఇచ్చిన మాట నిలుపుకోలేదు అని వివరించారు. కనీసం ఈ నెలలో అయినా ఉపకాల వేతనాలు రాకపోతే యాజమాన్యాలకు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశాలు ఉన్నవి అని వివరించారు. స్పందించిన కత్తి వెంకటస్వామి తక్షణమే మీ సమస్యలను ప్రభుత్వం మరియు నటరాజన్ దృష్టికి తీసుకువస్తాను అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో కెయుపిఎంప కమిటీ సభ్యులు సన్మానించారు.

# సింగరేణి ఆధ్వర్యంలో తెలంగాణ రన్

**అవతరణ వేడుకలను ఘనంగా**

**నిర్వహించిన సింగరేణి సంస్థ !!!**

**బతుకమ్మలతో ఆటపాట !!!**

**వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కలెక్టర్**

*భూపాలపల్లి, జూన్ 02, ప్రభాతవార్త*



తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడే విధంగా సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను సోమవారం జయశంకర్ భూపాలపల్లి ఏరియాలో ఘనంగా నిర్వహించింది. సింగరేణి జీఎం కార్యాలయంలో ముందు తెలంగాణ రన్ ను జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. జీఎం కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగిన తెలంగాణ రన్ అమరవీరుల స్థూపం వరకు చేరింది. అనంతరం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి సింగరేణి జీఎం పూలమాలవేసి నివాళులర్పించారు. విగ్రహం ముందు తెలంగాణ సాంప్రదాయం గుర్తుపడే విధంగా మహిళలతో కలిసి బతుకమ్మలతో ఆటపాట నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సుభాష్ కాలనీ గ్రామంలో సోమవారం సాయంత్రం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా 60 ఏళ్ల సింగరేణి ప్రస్థానంలో చేపట్టిన పలు అంశాలను సమావేశానికి హాజరైన అతిథులు వివరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ మారుతి, సింగరేణి అధికారులు జ్యోతి, సురేఖ, డాక్టర్ పద్మజ, వెంకటరామిరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, గుండు రాజు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎం రమేష్, ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి మధుకర్ రెడ్డి అధిక సంఖ్యలో కార్మిక కుటుంబాలు హాజరయ్యాయి.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు

*భూపాలపల్లి, జూన్ 02, ప్రభాతవార్త*



తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా జెండా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనరల్ సెక్రటరీ శ్రవణ్ రావు అధ్యక్షత వహించగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దిలీప్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కాంప్లెక్స్ భూపాలపల్లి నందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలబోజు శ్రీనివాస్ చారీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ జాయింట్ సెక్రటరీ సంఘం రవీందర్, ప్రియాంక, కోశాధికారి మంగళపల్లి రాజ్ కుమార్, లైబ్రరీ సెక్రటరీ అక్షయ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయక్, వేశాల రవీందర్, ఎక్స్ ఆఫీసియో కం స్పెషల్ పబ్లిక్ పి పి నిమ్మల విష్ణు వర్ధన్ రావు, అరెల్లి వెంకటస్వామి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై రెవిన్యూ సదస్సులు

*టేకుమట్ల జూన్ 2 ప్రభాతవార్త:*



టేకుమట్ల మండలం లోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ విజయలక్ష్మి తెలిపారు. టేకుమట్ల మండలంలో ప్రతి రెవిన్యూ గ్రామాలలో నిర్దేశించిన తేదీలు03.06.2025 నా అంకుషాపూర్ గ్రామ పంచాయతీలో, 04.06.2025 నా బోర్నపల్లి గ్రామపంచాయతీలో, 05.06.2025 నా ఎం పి పి ఎస్ పాఠశాల దుబ్యా లలో, 06.06.2025 నా ఏం పేడు గ్రామ పంచాయతీలో, టేకుమట్ల గ్రామం టేకుమట్ల రైతు వేదికలో, 09.06.2025 నా గర్మిల్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో, వెలిశాల గ్రామం వెలిశాల ప్రభుత్వ పాఠశాలలో, 10.06.2025 నా గుమ్మడవెల్లి గ్రామం గుమ్మడవెల్లి గ్రామపంచాయతీలో, వెలంపల్లి గ్రామం వెలంపల్లి రైతు వేదికలో, 11.06.2025 నా కలి కోట ఎం పి ఎస్ ప్రభుత్వ పాఠశాలలో, వెంకట్రావు పల్లె గ్రామం వెంకట్రావు పల్లె గ్రామపంచాయతీలో, 12.06.2025 నా కుందన పల్లి గ్రామం జెడ్ పి ఎస్ ఎస్ కుందన పల్లి పాఠశాలలో,13.06.2025 నా పంగిడి పల్లె గ్రామం పంగిడిపల్లి రైతు వేదికలో,16.06.2025 నా రాఘవపూర్ గ్రామం రాఘవపూర్ గ్రామపంచాయతీలో, 17.06.2025 నా రాఘవరెడ్డి పేట గ్రామం రాఘవరెడ్డి పేట గ్రామపంచాయతీలో, 18.06.2025 నా రామకృష్ణాపూర్ టి రామకృష్ణాపూర్ ఎంఆర్సి బిల్డింగ్ లో, 19.06.2025 నా రామకృష్ణాపూర్ వి. గ్రామపంచాయతీలో, 20.06.2025 నా సోమనపల్లి గ్రామం సోమనపల్లి గ్రామపంచాయతీలో. గ్రామాల్లో నిర్దేశించిన తేదీలలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుంది. మండలలోని రైతులు తమరికి సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు నిర్దేశించిన తేదీలో నిర్దేశించిన ప్రదేశం నాకు హాజరై తమ యొక్క దరఖాస్తులను సమర్పించుకోవాలని తాసిల్దార్ కే విజయలక్ష్మి అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

*టేకుమట్ల జూన్ 2 ప్రభాతవార్త:*



టేకుమట్ల మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఉద్యమాకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జూన్ 2 స్వరాష్ట్ర స్వప్నం సా కారం, ఆరున్నర దేశబ్దల ఆకాంక్షలు నెరవేరిన రోజు నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవం నిదానం. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన ఉద్యమకారుడు భైరగాని కుమారస్వామిగౌడ్

*గణపురం జూన్ 2 ప్రభాతవార్త*



గణపురం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు భైరగాని కుమారస్వామి గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గంజి జన్నయ్య,మాజీ సర్పంచ్ లు రామంచ భద్రయ్య,పెంచాల రవీందర్,గంధం ఓదాకర్,మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు ఏడెల్లి మల్లారెడ్డి, వైనాలా వెంకటేష్,రాంనర్సింహా రావు,పులిగిల్ల సమ్మయ్య,ఈడబోయిన సంతోష్, నాయకులు మార్త సుధాకర్,గండు శ్రీధర్,బోట్ల స్వామి,జాలిగాపు రవి,భాషబోయిన నాగరాజు,పుల్లూరి తిరుపతి రావు, చెరుకు శివాజి,పసుల రవి,అమరాజు తిరుపతి,యాత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, వాజిత్, పాశికంటి రామకృష్ణ, మార్క సాయి గౌడ్, తాళ్లపెల్లి సాయి వర్ధన్ గౌడ్,పబ్బ రాము,సింహాచలం,మార్క వికాస్,అరెల్లి అభి,హఫీజ్ తదితరులు పాల్గొన్నారు..

## స్వాతంత్ర సమరయోధుడు బుర్ర రాజిరు మృతి

*భూపాలపల్లి రూరల్, జూన్ 2, ప్రభాతవార్త:*



తెలంగాణ సాయుధ పోరాట స్వాతంత్ర్య సమరయోధుడు బుర్ర రాజిరు (103) స్వర్గస్తులయ్యారు.. బుర్ర రాజిరు తన వారసత్వంగా తన కుమారులు మనవళ్లు రాజకీయంగా ప్రజలకు చేరువగా ఉంటూ నిస్వార్థ సేవ చేయాలంటూ కుటుంబ సభ్యులకు తెలియజేసేవారు. రాజీరు మరణంతో భూపాలపల్లి మున్సిపాలిటీలో విషాద ఛాయలు నెలకొన్నాయి.. వారి అంత్యక్రియలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## టేకుమట్ల మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భవ వేడుకలు

*టేకుమట్ల జూన్ 2 ప్రభాతవార్త:*



టేకుమట్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిపారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కే విజయలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో అనిత, పోలీస్ స్టేషన్లో ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష, 60 ఏళ్ల ఆరాటం, ప్రజల ఆస్తిత్వపు ఆత్మగౌరవ పోరాటం, తెలంగాణ మహనీయుల ఆశయాలతో ఆశయ సిద్ధాంతకై అమరవీరుల ఆత్మర్పణ ఫలితంగా అవతరించిన నెల తెలంగాణ అని వారు గుర్తు చేశారు.

## పది ఇసుక ట్రాక్టర్ల పట్టివేత...?

*చిట్యాల, జూన్ 2 ప్రభాతవార్త :*

మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న పది ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. చిట్యాల, రేగొండ, భూపాలపల్లి మండలాలకు చెందిన ట్రాక్టర్లు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు దాడులు జరిపి పది ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్ కు తరలించినట్లు తెలిసింది. కాగా ఈ విషయమై ఎస్సై శ్రావణ్ కుమార్ ను వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

## చిట్యాల లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చిట్యాల జూన్ 2 ప్రభాతవార్త :*



మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలను ఆవిష్కరించి , తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఆకట్టుకునేలా ఉత్సవాలను నిర్వహించారు. తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇమామ్ షేక్ బాబా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ,, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రావణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను అధ్యక్షుడు కటుకూరి మొగిలి ఆవిష్కరించారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ను మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, పార్టీ జెండాను టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి, హై స్కూల్లో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతి, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సదయ్య, కాకతీయ హైస్కూల్లో కరస్పాండెంట్ ఎండి రాజ్ మహమ్మద్, గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఎస్సీ, బీసీ హాస్టల్లో వేణు సింగ్, విక్రమ్, రైతు వేదికలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఏవో శ్రీనివాస్ రెడ్డిలు ఆవిష్కరించారు.

## హరితలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*కాళేశ్వరం, జూన్ 2, ప్రభాతవార్త*



కాళేశ్వరం హరిత హోటల్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హరిత హోటల్ మేనేజర్ జక్కం సురేష్ సిబ్బందితో కలిసి జాతీయ జెండా ఎగురావేసి సంబరాలు చేసుకున్నారు గ్రామపంచాయతీ కార్యాలయంలోగ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ గ్రామస్తులతో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు ఎంతోమంది అమరవీరుల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రం రోజురోజుకు అభివృద్ధి పథంలో పరిగెడుతుందని వారు ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అమరుల త్యాగ ఫలం తెలంగాణ రాష్ట్రం

### -పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక

### -కాటారం పిహెచ్‌సీలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

*కాటారం, జూన్ 2, ప్రభాతవార్త*

కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో



సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక పతాక ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..ఎందరో అమరవీరుల త్యాగఫలంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం జరిగిందన్నారు. ఆంధ్ర పెత్తందారుల చేతి నుండి ఈ రాష్ట్రం విముక్తి చెందినదని, ఎంతోమంది యువకుల ప్రాణాల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ స్థానిక వైద్యాధికారిని డాక్టర్ మౌనిక జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు డాక్టర్ మౌనిక, డాక్టర్ హారిక ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్లు తిరుపతి రెడ్డి, డాక్టర్ ప్రియాంక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, యుడిసి సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, స్టాఫ్ నర్స్ కృపావరం, ఏఎన్ఎంలు సిహెచ్.సరోజన, మనోరమ, పద్మావతి, లక్ష్మీ, సుజాత, సరళ, కె.రజిత, నాగరాణి, శ్యామల, విజయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ సాగర్, ఫార్మసిస్టు రసియా, సబ్‌ఆర్డినేట్ ఇమ్మానియేల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**-విద్యుత్ సిబ్బందికి వినియోగదారులు సహకరించాలి**

**-విద్యుత్ శాఖ ఏఈఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి**

*మహముత్తారం, జూన్ 2, ప్రభాతవార్త*

మహముత్తారం, పోలంపల్లి ఫీడర్‌లలో ఉన్నటువంటి చెట్ల కొమ్మలను కొట్టడం దృష్ట్యా నేడు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ మహముత్తారం ఏఈఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున మహముత్తారం, కొత్త ముత్తారం, పోలపల్లి, మహబూబ్‌పల్లి, కోనంపేట గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈఈ కోరారు.

# దేవరాంపల్లిలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

*కాటారం, జూన్ 2, ప్రభాతవార్త*




కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కారం కావాలని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బోర్లకుంట రాజయ్య, కుసుమ బానయ్య, తూటి మనోహర్, కొండపర్తి మురహరి, ఎండి జావీద్, ఎండి ముజాయిద్, జనగాం పడువలి, కామిడి ప్రమోద్, బండం లక్ష్మీనారాయణ, జిముడ వంశీ, జిముడ రమేష్, సోదారి తిరుమల్, జనగాం మధూకర్, చిలువేరి స్వామి, ముడుతనపెల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

*కాటారం, జూన్ 2, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఆంగోత్ సుగుణ, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు అజీజ్, భూపెల్లి రాజు, గద్దె సమ్మిరెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, మహేష్ రవీందర్ రావు,కొట్టె ప్రభాకర్, చీమల రాజు, కొట్టె శ్రీహరి, ఎలుబాక సుజాత, అయిత శకుంతల, గద్దల రమేష్, పసుల మొగిలి, అంగజాల అశోక్ కుమార్, కడారి విక్రమ్, మంత్రి ప్రభాకర్, అజయ్, కుమ్మరి రమేష్, కాంగ్రెస్ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసు నమోదు

*మహదేవపూర్, జూన్ 2, ప్రభాతవార్త*

మాహాదేవపూర్ గ్రామానికి చెందిన పోలం శ్యామల అనే మహిళా మే 28న బయటకి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయిందని మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తెలిపారు. సోమవారం శ్యామల భర్త పోలం మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే.పవన్ కుమార్ తెలిపారు.

# నాణ్యమైన విత్తనం రైతు నేస్తం

*కాటారం, జూన్ 2, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం మహదేవపూర్ ఏడిఏ శ్రీపాల్, కాటారం మండల వ్యవసాయ అధికారిణీ పూర్ణిమల ఆధ్వర్యంలో సోమవారం 'నాణ్యమైన విత్తనం-రైతు నేస్తం'(విత్తుకొద్దీ పంట)లో భాగంగా పంపిణీ చేశారు. వరి విత్తనాలు డబ్ల్యుజిఎల్-962 రకం-10కేజీ బ్యాగ్ ధర రూ.50/6, పెసర ఎంజిజి-385 3కేజీల బ్యాగ్ ధర రూ.50/- తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇట్టి విత్తనాలు ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో తయారు చేసినవి వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దీనికి గాను ప్రతి రెవెన్యూ గ్రామానికి వరి 2సంచులు, పెసర 1సంచి చొప్పున కాటారం మండలంలోని 30రెవెన్యూ గ్రామాలకు గాను 90సంచులు(60వరి, 30పెసర) అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ శ్రీపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓలు ఎన్.దీపక్, ఎండి అస్మ, జె.రాజన్నలు, రైతులు పాల్గొన్నారు.

# ర్యాష్ డ్రైవింగ్‌తోనే ప్రమాదం..!

**-ఇంటిలోకి దూసుకెళ్లిన కారు..ఇద్దరు మృతి**

**-తీవ్రగాయాల పాలైన మల్లయ్య, దానియేలు**

**-గంగారం గ్రామంలో ఘోర ప్రమాదం**

*కాటారం, జూన్ 2, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గంగారం గ్రామంలో సోమవారం కారు ఇంట్లోకి దూసుకెళ్లిన సంఘటనలో ఇద్దరు మృత్యువాత పడ్డ సంఘటన చోటుచేసుకుంది. అతివేంగా ర్యాష్ డ్రైవ్ చేయడం మూలంగానే కారు అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లి ప్రమాదం చోటుచేసుకున్నట్లు పలువురు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.గంగారం గ్రామానికి చెందిన మారపాక మధునమ్మ(80), నీలాల బాలయ్య(65), మల్లయ్య, వీరి మనవడు దానియేలు ఇంటి ముందు ఆవరణలో రహదారి పక్కనే కూర్చొని ఉన్నారు. కాళేశ్వరం వెళ్లి దామెరకుంట వైపు నుంచి వస్తున్న కారు ఒక్కసారిగా అదుపు తప్పి వీరిపైకి దూసుకెళ్లి ఇంట్లోకి దూసుకెళ్లింది. ఇట్టి ప్రమాదంలో మధునమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్ర గాయాలపాలై పరిస్థితి విషమంగా ఉన్న బాలయ్యను చికిత్స నిమిత్తం భూపాలపల్లి 100పడకల ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మరో ఇద్దరైనా మల్లయ్య, దానియేలుకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద జరిగిన తీరును పరిశీలించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం పోలీసులు వెల్లడించారు.



# రాష్ డ్రైవింగ్‌కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ**

**-ప్రమాద బాధిత కుటుంబాలకు ఎంపి పరామర్శ**

*కాటారం, జూన్ 2, ప్రభాతవార్త*



కాటారం మండలం గంగారంలో కారు బీభత్స ఘటన స్థలాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పరిశీలించారు. యాక్సిడెంట్ గల కారణాలను అడిగి తెలుసుకున్న ఎంపీ, ప్రమాదం జరిగి గంట అవుతున్న పోలీసులు స్పందించకపోవడంతో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ చేసిన ఎందుకు స్పందించడం లేదని, ప్రజల ప్రాణాలతో ఎందుకు చెలగాటం ఆడుతున్నారని, ఫైర్‌డ్రింక్ చేసి, రాష్ డ్రైవింగ్ పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేయకుండా ఎందుకు నిరక్ష ్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతి చెందిన డెడ్ బాడీని, తీవ్ర గాయాల పాలైన కుటుంబ సభ్యులను పరమర్శించి ఓదార్చారు. భాదితులను న్యాయం జరిగేలా చూస్తామని ఎంపి వంశీకృష్ణ హామీ ఇచ్చారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం, అభివృద్ధి చెందడంలో రాష్టం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ సేవలను గురించి ప్రసంగించారు. "తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పోలీస్ శాఖ కీలక భూమిక పోషిస్తోందని, ప్రజల రక్షణ మరియు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల కృషి ప్రశంసనీయమైనదనీ, పోలీసు అధికారులు, సిబ్బంది నిబద్ధతతో క్రమశిక్షణతో సేవలందించాలని పేర్కొన్నారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, న్యాయం, సమానత్వం, భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తోందనీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని మరియు అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు, కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఎస్పీ కిరణ్ ఖరే కోరారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఎస్పీ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆంగోతు నరేష్ కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ వి. శ్రీనివాస్, డీఎస్పీలు సంపత్ రావు, నారాయణ నాయక్, డిపిఓ ఏఓ వసీం ఫర్హాన, జిల్లా పరిధిలోని సీఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్‌లు, ఎస్సై పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

**-రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్**

**చైర్మన్ పొదెం వీరయ్య**




ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

అభివృద్ధి సంక్షేమంలో మన రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథి విచ్చేసిన ఆయన అమర వీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయానికి చేరుకుని పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ శాఖల ద్వారా అమలు జరిగిన అభివృద్ధి సంక్షేమ. కార్యక్రమాలను వివరించారు. బ్యాంకు లింకేజీ మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్ద పీట వేసిన ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 6 వేల 384 సంఘాలకు 255 కోట్ల 82 లక్షలు బ్యాంకు లింకేజి రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3 వేల 98 సంఘాలకు 256 కోట్ల మంజూరు చేశాం. 6 వేల 255 సంఘాలకు 10 కోట్ల 53 లక్షలు వడ్డీలేని రుణాలు మంజూరు చేశామన్నారు. స్త్రీనిధి గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాధులు పెంపుకు చేపట్టిన ఈ పథకానికి 24 కోట్ల 56 లక్షలు బ్యాంకు రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 16 కోట్ల 37 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. మహిళాశక్తి మహిళల ఆర్థిక స్వావలంబనకు మహిళాశక్తి చేపట్టామని, మహిళా శక్తి క్యాంటీన్ల బ్రాండ్ గా ఎదిగి ఆదర్శంగా నిలిచేందుకు అవగాహన కల్పించామన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా స్వయం ఉపాధికల్ కల్పనకు వ్యాపారాలు నిర్వహణకు 13 రకాల అవకాశాలు కల్పించామని, ఇందుకు 14 వేల 561 మందికి ఉపాధి కల్పన లక్ష్యం కాగా 4 వేల 877 మందిని ఎంపిక చేశామని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం అక్క చెల్లెమ్మలకు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తొలి సంతకంతో ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణ సౌకర్యంతో ఆర్థిక భారం తగ్గడంతో పలు కుటుంబాలకు లబ్ది జరుగుతోందని, జిల్లాలో ఇప్పటి వరకు ఒక లక్షా 24 వేల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేయగా కోటి 23 లక్ష 88 వేల కోట్ల రూపాయలు ఆదా జరిగిందని, ఈ పథకం అమలుకు అయ్యే ఖర్చును ప్రభుత్వం ఆర్టీసికి చెల్లిస్తున్నదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు సొంత జాగా ఉండి ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేట్టామని, మహిళల పేరునే ఇండ్లు మంజూరు చేస్తున్నామని, జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు 5 వేల 233 ఇండ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణం చేపట్టిన లబ్దిదారులకు ప్రతి సోమవారం నిధులు మంజూరు చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదోళ్ల సొంతింటి కలను సాకారం చేశామని తెలిపారు. రైతుభరోసా ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కృషి చేస్తోందని, పేదోడి రాజ్యం రావాలని, ప్రజా ప్రభుత్వం కావాలన్న ప్రజాభీష్టం మేరకు రైతుభరోసా అమలు చేయడానికి క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్ణయాలు తీసుకోవాలని భావించిన ప్రభుత్వం అన్ని ఉమ్మడి జిల్లాలలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అర్హులైన రైతులను గుర్తించి రుణమాఫీ చేశామని, జిల్లాలో ఒక లక్షా ఒక వేయి 479 మంది రైతులకు 94 కోట్ల 97 లక్షల రూపాయలు రుణ మాఫీ జరిగిందన్నారు. ఈ సంవత్సరం సీజన్ ముందుగానే ప్రారంభం కావడంతో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉంచామని, నకిలీ విత్తనాలు, ఎరువులు నియంత్రణకు పిడి యాక్టు నమోదు చేస్తున్నామని తెలిపారు. విత్తనాలు, ఎరువుల విక్రయాలు టాస్క్ ఫోర్సు టీములు ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. రైతుబీమా మరణించిన రైతన్నల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుందని. వార్షిక ప్రీమియం చెల్లిస్తూ రైతుబీమా అమలు చేస్తున్నామని, అకాల మరణం చెందిన రైతు కుటుంబానికి 5 లక్షలు పరిహారం అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఈ పథకానికి 72 వేల 188 మంది రైతులు నమోదు కాగా మరణించిన 189 రైతు కుటుంబాలకు 9 కోట్ల 45 లక్షలు ఆర్థికసాయం అందించామని వివరించారు.



-ధాన్యం సేకరణ : గత రెండు సంవత్సరాల కంటే ఈ యాసంగి సీజన్ లో ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతోందని అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం ఏ గ్రేడ్ రకానికి 2,320, సాధారణ రకానికి 2,300 మద్దతు ధరను ప్రకటించినట్లు తెలిపారు. సన్నరకం ధాన్యానికి 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. వానాకాలంలో 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ద్వారా 21,779 మంది రైతుల నుండి 1,04,210 వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి 162 కోట్ల 84 లక్షలు అదేవిధంగా సన్నరకం ధాన్యానికి 41 కోట్లు బోనస్ చెల్లించా మన్నారు. యాసంగి ధాన్యానికి సంబంధించి గత సంవత్సరంలో ఇప్పటి వరకు 43 వేల 990 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు కాగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 12 వేల 319 మంది రైతుల నుండి నుండి 74 వేల 425 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి 79 కోట్ల 68 లక్షలు చెల్లింపు చేశామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తున్నామని పేర్కొన్నారు.

-సహకారశాఖ 10 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా 34 వేల 122 మంది రైతులకు 76 కోట్ల 52 లక్షల రుణాలు మంజూరు చేశామన్నారు. సహకార సంఘాలు, డిసిఎంఎస్ ద్వారా 12 కోట్ల 72 లక్షల విలువ గల 16 వేల 445 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు సరఫరా చేశామని తెలిపారు. ఈ సంవత్సరపు సీజన్ 10 సహకార సంఘాల ద్వారా 2 వేల 471 మెట్రిక్ టన్నుల ఎరువులు, 3.9 మెట్రిక్ టన్నుల విత్తనాలు సరఫరా చేశామన్నారు.

-భూభారతి ధరణి భూతంతో ప్రజలు ఎన్నో కష్టాలను అనుభవించారని, ధరణి లోపాలను సరిచేసేందుకు తెచ్చిన భూ మాత చట్టంపై సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసి దేశవ్యాప్తంగా అధ్యయనం చేసి పటిష్టమైన చట్టాన్ని తెచ్చి శాసనసభ ఆమోదం ద్వారా చట్టాన్ని తెచ్చామని అన్నారు. రెవిన్యూ పరిపాలనలో సురక్షిత, వినూతనమైన అత్యాధునిక ఆన్లైన్ పోర్టల్ భూ మాత ద్వారా భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని, భూ భారతి చట్టంపై జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించామని, రేగొండ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 11 రెవిన్యూ గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజల నుండి భూ సమస్యల దరఖాస్తులు, అదేవిధంగా చట్టంపై సలహాలు, సూచనలు తీసుకున్నామని, భూ సమస్యలపై ప్రజల నుండి దాదాపు 5 వేల 112 దరఖాస్తులు రాగా వచ్చిన పిర్యాదుల ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులకు పట్టాలు అందచేస్తున్నారు. త్వరలో అన్ని రెవిన్యూ గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నాం. ప్రజలు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను అన్నారు.

-పౌరసరఫరాల శాఖ పేద ప్రజల ఆహార భద్రత కల్పనే ధ్యేయంగా 277 చౌక దుకాణాల ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో మొత్తం లక్షా 25 వేల 589 కార్డులు ద్వారా 3 లక్షల 65 వేల 10 మంది కుటుంబ సభ్యులకు 2 వేల 365 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేశామని తెలిపారు. 9 వేల 355 అంత్యోదయ కార్డుదారులకు ప్రతి నెలా 35 కిలోలు చొప్పున ఉచితంగా బియ్యం ఇస్తున్నామని, అదే విధంగా 36 అన్నపూర్ణ కార్డుదారులకు 10 కిలోలు చొప్పున ఉచితంగా బియ్యం ఇస్తున్నామని, జిల్లాలోని 62 సంక్షేమ వసతి గృహాలకు, 479 పాఠశాలల విద్యార్థులకు, 644 అంగన్వాడీ కేంద్రాలకు ప్రతి నెలా 1694 క్వింటాళ్ల పోర్టిఫైడ్ సన్నరకం బియ్యం సరఫరా చేస్తున్నామని, మార్చి 2025 మాసం నుండి 2 వేల 375 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, అదేవిధంగా 12 వేల 200 మందిని చేర్పులు చేశామన్నారు. ప్రజాపాలన, కులగణన కార్యక్రమంలో 29 వేల 344 నూతన రేషన్ కార్డులకు దరఖాస్తులు రాగా పరిశీలించి 8 వేల 758 మంది అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



-మహాలక్ష్మి గ్యాస్ పథకం ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలన్న సంకల్పానికి వెరవకుండా ముందుకు తీసుకెళుతూ 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్లు అందించడానికి మహాలక్ష్మి పథకాన్ని ప్రజా ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు ఒక లక్షా 95 వేల 518 గ్యాస్ సిలెండర్లు సరఫరా చేసి 54 కోట్ల రూపాయలు సబ్సిడిని చెల్లించామన్నారు.

-విద్యుత్ శాఖ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించడానికి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, వ్యవసాయంతో పాటు మిగిలిన అన్ని రంగాలకు 24 గంటలు నిరంతరాయ విద్యుత్తు ఇస్తున్నామని, జిల్లాలో 46 వేల 36 ఉచిత వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, రెండు వందల లోపు విద్యుత్ వినియోగించుకున్న 55 వేల మంది వినియోగదారులకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 20 కోట్ల 97 లక్షలు ప్రభుత్వమే చెల్లింపు చేసిందని, 250 యూనిట్లులోపు విద్యుత్ వినియోగించుకున్న 1234 మంది సెలూన్, లాండరీ, ధోబీ ఘాట్ వినియోగదారులకు, 206 సియం గిరివికాసం లబ్దిదారులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఇందుకు గాను కోటి రూపాయలు మంజూరు చేశామన్నారు.

-మహిళా శిశు వయోవృద్దుల మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ రెండు ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో 644 అంగన్వాడీ కేంద్రాలున్నాయని, 55 మిని అంగన్వాడీ కేంద్రాలను అప్ గ్రేడ్ చేశామన్నారు. ఇటీవలే కిశోర బాలికలకు ఇందిరమ్మ అమృతం పథకానికి శ్రీకారం చుట్టి 14 నుండి 18 సంవత్సరాల వయస్సున్న కిశోర బాలికలకు రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు చర్యలు చేపట్టామని, ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న వారికి 15 చిక్కీల ప్యాకెట్లు అంగన్వాడీ కేంద్రాలు ద్వారా అందచేయనున్నామని తెలిపారు. ఈ పథకానికి 7 వేల 338 మంది నమోదయ్యారని తెలిపారు.

-సరస్వతి పుష్కరాలు: మే 15 నుండి 26వ తేదీ వరకు కాళేశ్వరంలో నిర్వహించిన సరస్వతి పుష్కరాలు కుంభమేళాను తలపించాయని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందని, అశేష భక్తజనంతో కాళేశ్వరం జనసంద్రంగా మారిందని దాదాపు 30 లక్షల మందికి పైగా భక్తులు పుష్కరా స్నానాలు ఆచరించి సరస్వతి మాతా ఆశీస్సులు, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే నేతృత్వంలో జిల్లా యంత్రాంగం 12 రోజులపాటు అలుపెరగని నిర్విరామ సేవలు అందించిన యంత్రాంగం భక్తుల మన్ననలు పొందారని, జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో సరస్వతి పుష్కరాల్లో విస్తృత ప్రచారం చేశారని ప్రత్యేకంగా పాత్రికేయుల సేవలను అభినందించారు. ఈ సందర్భంగామారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న మన జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డికి, పార్లమెంటు, శాసనమండలి, శాసనసభ్యులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగారాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరవీరుల కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించారు. అనంతరం రైతులకు మేలు రకం విత్తనాలను పంపిణీ చేశారు. తదుపరి పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన తెలంగాణ ఉద్యమ గీతాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, భూపాలపల్లి ఆర్డిఒ రవి, ఏఎస్పి నవీన్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారు

చెన్నారావుపేట, జూన్ 2, ప్రభాతవార్త



ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి తెలంగాణ ప్రజలు ఎప్పటికి రుణపడి ఉంటారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు మంజూరి అయిన పత్రాలను సమావేశంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఇది ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. పేదలను గుర్తించి పథకాలు అందించడం కాంగ్రెస్ పార్టీద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అయ్యాయని రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి మొగిళివెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, నాయకులు భద్రునాయక్, తూటి పావని, రమేష్, భాస్కర్, సంపత్‌రెడ్డి, అమిరోద్దిన్, బండి పద్మ, రమాబాయి, మహబూబ్‌సింగ్, బండి హరీష్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ చైర్మన్ మృతిపట్ల సంతాపం

చెన్నారావుపేట, జూన్ 2, ప్రభాతవార్త



సొసైటి మాజీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి మృతిపట్ల కాంగ్రెస్ నాయకులు సంతాపం ప్రకటించారు. చెన్నారావుపేట సహకార సంఘం మాజీ చైర్మన్ ఇటీవలే అకస్మాత్తుగా మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు నెక్కొండ మండలం ముదిగొండలో ఆయన ఇంటివద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పదవిలో ఉన్న సమయంలో సత్యనారాయణరెడ్డి రైతులకు చేసిన సేవలను సంఘం అభివృద్ధికి పాటుపడ్డాడంటూ వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు రంజిత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్, రావుల హరీష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పెండ్యాల హరిప్రసాద్, నన్నెబోయిన రమేష్‌యాదవ్, సంపత్‌రెడ్డి, జయేందర్‌రెడ్డి, వెంకన్న, ఈర్యనాయక్, నాని, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట,జూన్ 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు పురస్కరించుకొని స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఫణికుమార్, పోలిస్టేషన్‌లో ఎస్ఐ రాజేష్‌రెడ్డి మండల పరిషత్‌లో ఎంపిడివో శ్రీవాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని సరోజ, కస్తూర్బా గురుకులంలో ప్రిన్సిపాల్ జ్యోతి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో గోపాల్‌రెడ్డి, విద్యుత్ శాఖలో ఏఈ జోగానంద్, చెన్నారావుపేట, అమీనాబాద్ సహకార సంఘాల్లో చైర్మన్లు చింతకింది వంశీ, మురహరి రవి, మోడల్ కళాశాలలో ప్రిన్సిపాల్ జ్యోతిలు జెండావిష్కరణ చేశారు. అలాగే మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో సైతం జాతీయ జెండాలు ఎగురవేశారు.

## పాత్రికేయుడికి నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, జూన్ 2, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో మండల పాత్రికేయుడు ముత్యం రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరామర్శించారు. ఇటీవలే పాత్రికేయుడు అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఇంటికి చేరుకొని పాత్రికేయున్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వీరివెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిచేరు రాజేందర్, తూటి రమేష్, బానోతు వీరన్ననాయక్, బోనగిరి సారయ్య, బాదావత్ వీరు, ముత్యం భద్రయ్య, బాలునాయక్, పూల్‌సింగ్, ఆకుల అశోక్, తేజావత్ భద్రు, కరెడ్ల శివ, ఫయాజ్, సురేష్, నవీన్, అశోక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే పేదల ఇంటికల సహకారం అవుతుంది

### -టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ, జూన్ 2, ప్రభాతవార్త



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లులేని ప్రజలకు సొంతింటి కల సహకారం అవుతుందని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. సోమవారం నెక్కొండ మండల కేంద్రంలో ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో వివిధ గ్రామాలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పంత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ చైర్మన్, రావుల హరీష్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఆవుల శ్రీనివాస్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి నాగేంద్రమ్మ, శిరీష, గరికపాటి హనుమంతరావు, బొల్ల శివకుమార్, షబ్బీర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సంక్షేమ పథకాలు వరం లాంటివి

దుగ్గొండి, జూన్ 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటివని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముందుగా 34 గ్రామపంచాయతీలకు 300 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ ఆడర్ కాపిలను పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ గృహాలు లేని నిరుపేదలకు ఇందిరమ్మ గృహాల పత్రాలను పంపిణి చేస్తున్నామన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఆరు గ్యారంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరిచేవిధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు హింగోలి రాజేశ్వర్‌రావు, చుక్క రమేష్, మాజీ ఎంపిపి బూరుగు రవీందర్, నాయకులు హింగె రామారావు, అజ్మీర దంజ్యానాయక్, ఆవుల నర్సింహారెడ్డి, రొట్టె రమేష్, కొలిపాక బుచ్చయ్య, పొగాకు వెంకటేశ్వర్లు, రాజబాబు, రాజేశ్వరచారి, పెండ్లి వెంకటేశ్వర్లు, సక్కుబాయి, కోతి మమత, సుజాత, శాంత, నరేష్, శివాజి, కొత్తకొండ రవివర్మ, సుకినె రాజు, కమలాకర్, బండారి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

గార్ల, జూన్2, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామపంచాయితీ, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ కళాశాలు, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో సంబందిత ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, పంచాయితీ సిబ్బంది, సంబందిత అధికారులు, ప్రిన్సిపాల్, ప్రధానోపాద్యాయులు, ప్రిన్సిపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రక్షకభట నిలయంలో ఎస్సై షేక్ రియాజ్‌పాష పోలీస్ సిబ్బందితో, మేజర్ పంచాయితీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎంపిడిఓ మంగమ్మ, వ్యవసాయ సొసైటి కార్యాలయంలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ కావటి రామారావు, ప్రభుత్వ ఆసుపత్రిలో సంబందిత అధికారి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శారధ, ప్రభుత్వ కార్యాలయాల్లో సంబందిత అధికారులు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ మంగమ్మ, మండల అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు చేసిన కృషిని కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు, గ్రామపంచాయితీ కార్యదర్శులు, ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది, తదితరులున్నారు.

## పెద్దచెరువు శిఖం భూములకు ట్రంచ్ ఏర్పాటు చేయాలి

గార్ల, జూన్2 ప్రభాతవార్త:

గార్ల పెద్దచెరువులో కబ్జాకు గురైన చెరువు శిఖం భూములకు వెంటనే ట్రంచ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి,లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మంగపతిరావు భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మండల కమిటి సమావేశంలో వారు మాట్లాడుతు ప్రభుత్వ, రైతులెక్కల ప్రకారం సుమారు 18వందల ఎకరాల భూముల వరిపంటకు నీరందించే పెద్ద చెరువు శిఖం భూములను యదేచ్ఛగా ఆక్రమించుకొని పట్టాలు చేసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం సమీపించడంతో రెవిన్యూ అధికారులు శిఖం భూములు కబ్జాకు గురికాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కందునూరి ఈశ్వరలింగం, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, ఇమ్మడి గోవిందు, చింత ఎల్లయ్య, చింత మౌనిక, బొబ్బా ఉపేందర్‌రెడ్డి, బాగం లోకేశ్వరావు, కైబాబు, మౌలానా, మౌనిక, అలవాల రామకృష్ణ, కుంట రామకృష్ణ, తదితరులున్నారు.

## అమరవీరుల త్యాగాల ఫలమే తెలంగాణస్వరాష్ట్ర

### -టివివి రాష్ట్ర ఉపాద్యక్షులు జంపాల విశ్వ

గార్ల, జూన్2 ప్రభాతవార్త:

ఎందరో అమరవీరుల ప్రాణాల త్యాగాల ఫలమే తెలంగాణ స్వరాష్ట్రమని తెలంగాణ విద్యావంతుల వేధిక రాష్ట్రుపాద్యక్షులు జంపాల విశ్వ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా సోమవారం స్థానిక అమరవీరుల స్మారక స్థూపం వద్ద వివిధ పార్టిల నాయకులు, ప్రముఖులు, విద్యావేత్తలు, తెలంగాణ ఉద్యమనాయకులతో కలిసి ఆయన అమరవీరులకు ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ పాలకుల అసమర్థత, నిధుల దుర్వినియోగం, వినీతి, బంధుప్రీతి, ప్రాంతీయ వివక్షత, ప్రాంతీయ నిధుల మళ్ళింపు, నీళ్ళదోపిడి, అవలక్షణాలతో ప్రజల అకాంక్షలకు తగ్గట్టుగా తెలంగాణ అభివృద్ధికి అడ్డంకిగా మారాయని ఆవేధన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంతర్గత జలదోపిడి, నిధుల దోపిడికి సీతారామ లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రత్యక్ష నిదర్శమన్నారు. ప్రాంతేతరుడు దోపిడి చేస్తే ప్రాంతం దాటేదాక తన్నితరుముదామని, ప్రాంతవాడే దోపిడి చేస్తే ప్రాంతంలోనే పాతరవేద్దామనే కాళోజీ మాటలను గుర్తు చేస్తు అంతర్గత దోపిడి, వివక్షతలను ఎదురిస్తు పోరాటాలకు రాష్ట్ర ప్రజలు సిద్దంకివాలని ఆయన పిలుపునిచ్చారు. సంక్షేమకార్యక్రమాలే అభివృద్ధిగా భావించడం వలన భవిష్యత్ సమాజానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. టివివి జిల్లా నాయకులు వజ్రం నాగేశ్వరావు, తెలంగాణ జనసమితి రాష్ట్రనాయకులు గిన్నారపు మురళితారక రామారావు, టిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, వివిధ పార్టిల నాయకులు పోతుల నర్సింహారావు, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంపారదర్శకంగా

## ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

## పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల జూన్ 2 (ప్రభాత వార్త)*

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంతింటి కల నెరవేరిందని ,పారదర్శకంగా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక చేయనున్నట్లు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సోమవారం పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డులో నియోజకవర్గం లోని అర్హులైన లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య , అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరి పత్రాలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా స్టాల్స్, ఫ్లెక్సీల రూపంలో ఏర్పాటు చేసిన వారిని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇండ్లు,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన బాధితులకు 863 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు.పేదింటి సొంత కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందన్నారు.గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు.భారత దేశంలోనే రూ.5 లక్షలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే ఏకైక పథకం అని అన్నారు. తెలంగాణ స్ఫూర్తిని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని అభినందిస్తూ అమరులైన వారికి నివాళులర్పిస్తూ పండుగ వాతావరణం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అని అన్నారు.పరకాల నియోజకవర్గంలోని అర్హులైన లబ్దిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు.తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకు పోతుందని అన్నప్పటికీ కూడాతెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియమ్మ అని,పార్లమెంటులో బిల్లు పెట్టినప్పుడు ఫామ్ హౌస్ లో పడుకున్నావారు,తెలంగాణ తెచ్చింది మేమే అని కొన్ని సంవత్సరాలు పాలిచ్చి ఇదంతా దోచుకుని దనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు అని తెలిపారు. తెలంగాణ వస్తే రైతులు బాగుపడతారని ఆశిస్తే ఐదు ఆత్మహత్యలలో దేశంలోనే మూడవ స్థానంలో బీఆర్ఎస్ పాలకులు తెలంగాణను నిలిపారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా మహ్మద్ అజీజ్ ఖాన్

*ప్రభాతవార్త సుబేదారి:*



ఆదివారం రోజు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి ఈ ఎన్నికల్లో హనుమకొండ జిల్లా నుండి నుండి మహమ్మద్ అజీజ్ ఖాన్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు రాష్ట్ర కార్యవర్గంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఆకుల సారంగపాణి రిఫరీ కమిటీ సభ్యులుగా శ్రీనివాస్ టెక్నికల్ సభ్యులుగా అక్రమ్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కి ఉపాధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్ కృతజ్ఞతలు తెలియజేశారు

# పింగిళి కళాశాలలో ఘనంగా జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) జూన్ 2 :*



స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల,(అటామస్) హనుమకొండలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ (డా). వి. సర్ బి. చంద్రమౌళి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ,అమరవీరుల త్యాగ ఫలితంగా తెలంగాణ సిద్ధించిందనీ, అమరులైన మహనీయులను స్మరించుకుంటూ తెలంగాణ అవతరణ దినోత్సవ ప్రాధాన్యతనుతెలియజేశారు.తెలంగాణ దేశంలో అగ్రగామి రాష్ట్రంగా రూపొందడానికి విద్యార్థులు,యువత శ్రమించాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.జి.సుహాసిని,ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ డా. డి.సురేశ్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం.అరుణ, వివిధ విభాగాల అధిపతులు,బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండా అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం.

## మాజీ జెడ్పిటిసి వంగాల రమాదేవి నారాయణరెడ్డి

*.శాయంపేట,జూన్ 2, (ప్రభాతవార్త)*

గులాబీ జెండా అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని శాయంపేట మాజీ జడ్పిటిసి వంగాల రమాదేవి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె రాజేందర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ నీళ్లు, నిధులు,నియామకాల ఎజెండాతో ఏర్పడ్డ నాటి టిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాలుగు కోట్ల ప్రజల గొంతుకలను ఒకటి చేసి కేంద్రంలో ఉన్న ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. గత 10 ఏండ్లు అధికారంలో ఉండి దేశంలోనే మొట్టమొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోయిన నాయకులు కేసీఆర్ అని వెల్లడించారు. నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను గారెడి చేస్తున్నారని అన్నారు.అనంతరం మండలం ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దూదిపాల బుచ్చిరెడ్డి, గంట శ్యాంసుందర్ రెడ్డి, మారపెల్లి నందం, మారపెల్లి మోహన్, కొమ్ముల శివ, వల్పదాసు చంద్రమౌళి, దైనంపల్లి సుమన్,చల్ల శ్రీనివాస్ రెడ్డి, గడిపే విజయ్,పసుల ప్రవీణ్ కుమార్,దైనంపల్లి కరుణ్ బాబు, రంగు మహేందర్, మారపెల్లి ప్రభాకర్, పెద్దిరెడ్డి ఆదిరెడ్డి,కుతాటి రమేష్, మోతే సమ్మయ్య, రాజిరెడ్డి, తాటికంటి కుమారస్వామి, కోగిల తిరుపతి, కోగిల రవి కిరణ్, రాజ్ మహమ్మద్, సంతోష్, బాబు పాల్గొన్నారు.



# గోవిందాపూర్ యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక.

*శాయంపేట జూన్ 2,(ప్రభాతవార్త)*



శాయంపేట మండలం గోవిందాపూర్ యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సముద్రాల సురేష్, ఉపాధ్యక్షులు ఆకుతోట వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బైరి ప్రవీణ్,కార్యదర్శి దాసి శివకృష్ణ, కోశాధికారి సర్రా నవీన్,,ఎండి చోటు , బొత్త అభి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైయ్యారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కొమ్ముల మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దుగ్యాల రజనీకాంత్ పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

*రాయపర్తి ప్రభాత వార్త జూన్ 2*

రాయపర్తి మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిఅనంతరం: తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అమరవీరుల త్యాగఫలం నాలుగు కోట్ల ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో స్థానిక నాయకులతో కలిసి పాల్గొని, అమరవీరులకు నివాళులర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించి, రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి.ఈ వేడుకలో పాల్గొన్న నాయకులందరూ రాష్ట్ర సహకారం కోసం ప్రాణాలను అర్పించిన అమరులందరికీ నివాళులర్పించారు, వారు రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకునితెలంగాణ అమరవీరులకు ఈ వేడుకలు అంకితమని,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు,ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్ల పూర్తై పన్నెండో సంవత్సరంలో అడుగుపెడుతోందన్నారు,రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డీ గారు స్మరించుకున్నారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అమరవీరుల ఆశయాలు నెరవేరుతాయని,గత ప్రభుత్వం అమరవీరుల త్యాగాలను విస్మరించిందని,తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉందని అన్నారు,ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ నినాదంతో ఆర్థిక వృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తున్నది అన్నారు, అమరవీరుల ఆశయాలు సాధిస్తామని తెలిపారు.నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి వెంట ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బ్లాక్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి, గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## జెండాను ఆవిష్కరించిన సీఐ సత్యనారాయణ రెడ్డి

*ప్రభాతవార్త సుబేదారి:*

నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు సాయుధ పోరాటం మరియు ఆనాటి భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పోలో (పోలీస్ చర్య) ద్వారా హైద్రాబాద్ రాష్ట్రం భారత్ విలీనం కాబడినది. ఆనాటి హైదరాబాద్ రాష్ట్రంలో తెలంగాణ, మరాఠ్వాడా, కన్నడ ప్రాంతాలు ఉండేవి. 1956 కి భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ చట్టం (ఫజిల్ అలీ కమిషన్ ద్వారా బలవంతంగా తెలంగాణ ప్రాంతాన్ని మద్రాస్ రాష్ట్రం నుండి విడిపోయిన ఆంధ్ర ప్రాంతంతో కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని.. ఏర్పరచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన మొదటి రోజు నుండే తెలంగాణ ప్రాంత ప్రజలపై వివక్ష మొదలైనది.ఆంధ్ర ప్రాంత వలసవాదులు, పెట్టుబడి దారులు హైద్రాబాద్ నగరాన్ని వలసవాద నగరంగా మార్చారు. తెలంగాణ ప్రాంతంలో రెండు పెద్ద నదులు ప్రవహిస్తున్న వాటిపై ఎలాంటి ఆనకట్టలు, బ్యారేజీలు నిర్మించకుండా వీటినంతా ఆంధ్ర ప్రాంతానికి తరలించారు. ఒక్క నీళ్లే కాకుండా తెలంగాణ ప్రాంత నిధులు, ఉద్యోగాలు కూడా దక్కని తెలంగాణ సమాజ సంస్కృతిని అవమానించారు. దీనికి తిరుగుబాటుగా 1969 లో తెలంగాణ ఉద్యమం మొదలైంది. ఈ ఉద్యమంలో 369 మంది విద్యార్థులు అమరులైనారు. ఆ తర్వాత 1990 దశకంలో తెలంగాణ మలిదశ ఉద్యమం మొదలైంది. ఈ ఉద్యమంలోవిద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు,... ఇలా సబ్బండ వర్గాలు ఉద్యమంలో పాల్గొని. భారత పార్లమెంటులో అది ప్రవేశ పెట్టించి తెలంగాణ రాష్ట్రాన్ని 2014 సం) ఎర్పరుచుకున్నాము. ఈ మలిదశ ఉద్యమంలో కూడా ఎంతోమంది అమరులైనారు. శ్రీ. జయశంకర్ సార్, కొండా లక్ష్మణ్ బాపూజీ, బియ్యాల జనార్దన్,ఆర్. విద్యాసాగర్, కేశవరావ్ జాదవ్ లాంటి మేధావులు వారి జీవిత మంతా తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పించారు.ఇలా ఇందరి త్యాగాల ఫలితాన ఎర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపించుటకు, చేయూత నందించుటకు ప్రతి తెలంగాణ వ్యక్తి కృషి చేయాలని కోరుకుంటూ.



## టిఎన్జిఓ భవన్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*హనుమకొండ టౌన్:*

హన్మకొండ జిల్లా అలంకర్ జంక్షన్ టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ జిల్లాలోని ఉద్యోగులందరికీ, అధికారులకు , ప్రజా ప్రతినిధులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో టీఎన్జీవో యూనియన్ కీలకపాత్ర పోషించిందని, ఉద్యోగాలను పణంగా పెట్టి సకలజనుల సమ్మెలో పాల్గొన్నామని, ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికేల రాజేష్ గారు, గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్, కేంద్ర సంఘ నాయకులు రామునాయక్, లక్ష్మీ ప్రసాద్, జిల్లా బాధ్యులు రాజమౌళి, సురేష్, రాజేష్ ఖన్నా, ప్రసాద్,కృష్ణ,రాజు, శ్రీనివాస్,రమేష్,హమీద్,ప్రణయ్,రాజీవ్, అనూప్,సిద్ధు,మహబూబ్,రఫీ, అశోక్, వినయ్,తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్రంలో సీనియర్ సిటిజన్స్ ప్రజలకు మరింత సేవాలందించాలి

**జిల్లాసంక్షేమ అధికారిని శ్రీమతి జయంతి**

*జూన్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తెలంగాణ రాష్ట్రంలో సీనియర్ సిటీజన్స్ సమైక్యంగా మెరుగైన సమాజం కోసం మరిన్ని సేవలందించాలని జిల్లాసంక్షేమ అధికారిని శ్రీమతి జయంతి అన్నారు. జూన్ 2, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వృద్ధుల డేకేర్ సెంటర్ లో ముఖ్య అతిథిగా హాజరై పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలతోపాటు వయోవృద్ధులు క్షేమంగా ఉండాలని, ప్రభుత్వం 2007 వయోవృద్ధుల సంక్షేమ చట్టాన్ని, అమలుపరచటంద్వారా వారి యోగక్షేమాలకు పాటుపడాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ వారి వారి అనుభవాలతో సమాజ హితంకోసం పాటు పడాలని అన్నారు. సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన ఈ కార్యక్రమంలో బన్ను, స్వచ్ఛంద సంస్థ చైర్మన్, ఫిజియోతెరపిస్టు ఉషాస్త్రి తేరాల యుగంధర్, శంకర్, రవీందర్ గౌడ్, లక్ష్మీనారాయణ, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ మెంబర్ అణితారెడ్డి ఇతర అధికారులు, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు మారేయాా నాగులగాము నరసయ్య, ఎఫ్ ఆర్ ఓ కృష్ణ, యాదగిరి మలహర్రావు,రాజేందర్ సీతారామయ్య లు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసి ఉన్నారు.



## శాయంపేట పోలీస్ స్టేషన్ లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సిఐ పి.రంజిత్ రావు.**

*శాయంపేట, జూన్ 2, (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శాయంపేట పోలీస్ స్టేషన్ లో ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



ఈ మేరకు సోమవారం పరకాల రూరల్ సిఐ పి రంజిత్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు,పోలీసు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని వెల్లడించారు.ప్రశాంత వాతావరణం,శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కుమారస్వామి,హెడ్ సీ లక్ష్మణ్,రవీందర్, పోలీస్ సిబ్బంది ప్రసాద్,శంకర్,రాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాల స్మృతిలో రాష్ట్రంలో ప్రజాపాలన.

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి.**

*శాయంపేట, జూన్ 2, (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్రాన్ని సుసంపన్నం చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా, సాంకేతికంగా పురోగతి చెందుతుందని పేర్కొన్నారు. మండల ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా చక్రపాణి, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, చిందం రవి, మసికే కుమార్, సాధు నాగరాజు, మరపెల్లి రాజేందర్, బాసని రవి, వరదరాజు, ప్రపంచ రెడ్డి, లడే రాజ్ కుమార్, పత్తి శీను, సుదర్శన్, విష్ణు పాల్గొన్నారు.



# మార్కెట్లోకి నకిలీ విత్తనాలు!!

**గ్రామాలకు విస్తరించిన కంపెనీలు!!**

**నామమాత్రంగా అధికారుల తనిఖీలు!!**

**నష్టపోతున్న రైతులు**

*(పరకాల ప్రభాత వార్త)*

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాకముందే గ్రామాల్లో వివిధ రకాల మోసపూరితమైన కంపెనీలు నాసిరకం విత్తనాలను ఇప్పటికే ఏజెంట్ల ద్వారా నిల్వ ఉంచినట్లు సమాచారం. ఖరీఫ్ సీజన్ జూన్ రెండవ వారంలో ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో రైతులు దుక్కులు దున్నడానికి సిద్ధమవుతున్నారు. కానీ నకిలీ విత్తనాలను అరికట్టేందుకు అధికారులు నామమాత్రపు తనిఖీలు చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు పంటల సాగుకు సమాయత్తమవుతున్నారు. విత్తనాలు, ఎరువులు సమకూర్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. ప్రతి సీజన్ ప్రారంభంలో అన్నదాతలకు నకిలీ నాసిరకం విత్తనాలు అంటగట్టి సొమ్ము చేసుకోవడానికి కంపెనీలు వారికి సహకరించే వ్యాపారులు గ్రామాల్లో ఇప్పటికే నాసిరకం విత్తనాలు విస్తరించినట్లు తెలిసింది. రైతులకు మాయమాటలతో నకిలీ విత్తనాలు అంటగడుతూ మోసాలకు పాల్పడుతున్న ఘటనలు చాలా ఉన్నాయి. వివిధ రకాల కంపెనీలు అధిక దిగుబడులు వస్తాయని ఏజెంట్లు రైతులను నమ్మించి పోస్టర్ ఆవిష్కరణ కరపత్రాలు పంపిణీ చేయడంతో రైతులు ఆకర్షించడానికి బ్రోకర్లు మోసపూరితమైన మాటలతో ఎన్నో ప్రయోగాలు చేస్తున్నారు. గత సంవత్సరం నకిలీ విత్తనాలకు మోసపోయిన రైతులు పరకాల డివిజన్ పరిధిలో చాలానే ఉన్నారు. వారికి ఎలాంటి నష్టం చెల్లించిన దాఖలాలు లేవు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యవసాయ యంత్రాంగం ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామాల్లో పెస్టిసైడ్ దుకాణాలను తనిఖీ చేస్తున్నప్పటికీ నామమాత్రంగా తనిఖీ చేయడంతో నకిలీ విత్తనాలను గుర్తించలేకపోతున్నారని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి.. ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో నకిలీ విత్తనాల కంపెనీల ఏజెంట్లు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద మొత్తంలో నకిలీ విత్తనాలను దిగుమతి చేసుకొని గ్రామాల్లో రైతులకు అధిక దిగుబడి వస్తాయని అప్పచెప్తున్నారు. ముఖ్యంగా పత్తి, మిరప, కూరగాయల విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మహారాష్ట్ర , ఆంధ్రా నుంచి నకిలీ విత్తనాలు ఇప్పటికే గ్రామాల్లో చేరినట్లు సమాచారం.పరకాల లో నకిలీ విత్తనాల విక్రయం చాపకింద నీరులా కొనసాగుతోంది. మహారాష్ట్ర, ఆంధ్రా ప్రాంతాల నుంచి వచ్చే విత్తనాలు అధిక దిగుబడులు ఇవ్వకపోవడంతో గత సంవత్సరం రైతులు చాలా నష్టపోయారు. వరి, మొక్కజొన్న, పత్తి విత్తనాలు నకిలీ రావడంతో రైతులు నష్టపోయే అవకాశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ఆయా మండలాల్లో రైతులు అధిక శాతం పత్తి పంటను సాగు చేస్తున్నప్పటికీ సమీప రాష్ట్రాలైన మహారాష్ట్ర నుండి సరిహద్దు ప్రాంతాల్లోకి నకిలీ విత్తనాలు గ్రామాల్లో ఇప్పటికే విక్రయించినట్లు సమాచారం.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హసన్ పర్తి, జూన్ 2, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బి ఆర్ ఎస్ హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీ కుమార్ ఆధ్వర్యంలో



నిర్వహించుకున్నారు. మండలంలోని సీతంపేట క్రాస్ రోడ్డు వద్ద జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజిని కుమార్ మాట్లాడుతూ అలుపెరుగని పోరాటాలతో, విద్యార్థుల ప్రాణ త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణను అంతే ప్రణాళికతో అభివృద్ధి పథంలో నిలుపుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అంకుటిత దీక్షతో, అపర చాణక్య నీతితో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలు నడిపించాడని గుర్తు గుర్తు చేశారు. ఈ వేడుకల్లో భాషా బోయిన రవీందర్, గంగిళ్ళ భాస్కర్ రెడ్డి, సీతంపేట, ఎల్లాపూర్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగికి ఆర్థిక సహాయం

హసన్ పర్తి, జూన్ 2, (ప్రభాతవార్త)

కొత్తపల్లి గ్రామపంచాయతీలో పంపు ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న కూరాకుల రవీందర్ అకాల మరణం చెందారు, సోమవారం మృతుడి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారికుటుంబ



సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.రవీందర్ భార్య లక్ష్మి కి గ్రామపం చాయతీ ఉద్యోగుల పక్షాన రూ:12100/ ఆర్థిక సహాయం అందజేశారు. ,ప్రభుత్వం నుండి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించి,ఇన్సూరెన్స్, క్లైమ్ సహితం ఇప్పించడంలో సహాయపడి రోడ్డున పడ్డ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం అని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం సభ్యులు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కారోబార్,బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల సదానందం,పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు సంతోష్,కారోబార్,బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం హసన్ పర్తి మండల నాయకులు కేతపాక కొమురయ్య, చీకటి కొమురయ్య,మారపెల్లి రాకేష్,బండి రమేష్,అంబాల కుమార్,తగరం చిరంజీవి, కుక్కముడి నరేష్, బొక్క శోభన్,కూనమల్ల రమేష్, పిట్ట రాజు,తోగర ఐలయ్య, ఇల్లందుల సదానందం,పాల్గొన్నారు

# నేడు సిద్దేశ్వర దేవస్థానంలో హక్కుల బహిరంగ వేలం పాటలు

బచ్చన్నపేట, జూన్2 (ప్రభాతవార్త)

బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ స్వయంభూ సిద్దేశ్వర స్వామి ఆలయంలో నేడు (మంగళవారం) సీల్డ్ టెండర్ బహిరంగ వేలం పాటలను నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి చిందం వంశీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో భక్తులు సమర్పించిన టెంకాయలు పోగు చేసుకునే హక్కు వేలం పూజా సామాగ్రిని, అమ్ముకునే హక్కు వేలం, స్వామివారి ప్రసాదం పులిహోర, లడ్డు, తయారు చేసి విక్రయించుకునే హక్కు వేలం, ఆలయంలో కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు వేలం. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి భక్తులు తమ తలనీలాలు ఇవ్వడం,పై ఇట్టి తలనీలాలు పోగు చేసుకునే వారి హక్కు వేలం పాటలు నిర్వహించబడతాయని, ఈ వేలంకు డిపాజిట్ డీడీలు సకాలంలో చెల్లించి, మంగళవారం జరిగే వేలంపాటలో పాల్గొనాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఆలయ ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, అర్చకులు, పలువురు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ ఆవిర్భావం

## బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తంపుల మోహన్

ఐనవోలు,జూన్02,(ప్రభాతవార్త)

ఎందరో అమరవీరుల త్యాగ ఫలి తమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిం దని,అమర నిరాహార దీక్ష చేపట్టిమరణం అంచుల వరకు వెళ్లి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకు డు కెసిఆర్ అని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తంపుల మోహన్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా ని ర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ మండల కన్వీనర్ తంపుల మోహన్,మండ ల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కలపల్లి చందర్ రావు హాజరై జాతీయ జెం డాతో పాటు బిఆర్ఎస్ పార్టీ జెం డాను ఎగర వేశారు.అనంతరం స్వీ ట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ నిర్విరామ పోరాటం,అమర నిరాహార దీక్ష చే పట్టి మరణం అంచుల వరకు వెళ్లి ఢిల్లీ మెడలు వంచి ఒక్క ఓని పట్టు దలతో తెలంగాణ స్వరాష్ట్రాన్ని సా ధించినందుకు బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు ప్రజలు పదేళ్లపాటు అధి కారం కట్టబెట్టారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ హయాంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిం దన్నారు.తెలంగాణ ధనిక రాష్ట్రం మిగులు బడ్జెట్ అని చెప్పిన ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలతో గద్దనెక్కి నేడు రాష్ట్ర పరిపాలన చేతగాక రాష్ట్రం అప్పులతో ది వాలా తీసిందని బహిరంగంగా చెప్పడం హాస్యస్పదమన్నారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్య క్షులు తాటికాయల కుమార్,మం డల నాయకులు కావటి స్వామి,కాటబోయిన అశోక్,గడ్డం రఘు వంశీ, దుపెల్లి రాజు, పట్టాపురం ఎల్ల గౌడ్, బొక్కల స్వామి,గద్దల ప్రభాకర్ ,సంతోష్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

**కక్కిరాలపల్లిలో...**

కక్కిరాలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా మాజీ సర్పంచ్ కంజర్ల ర మేష్ తెలంగాణ అమరవీరుల త్యా గాలను స్మరించుకొని జాతీయ జెం డాతో పాటు బిఆర్ఎస్ జండా ను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో గ్రా మ పార్టీ అధ్యక్షులు అల్లం సోమ య్య,మాజీ ఎంపీటీసీ కోల శ్రీని వాస్,మాజీ ఉప సర్పంచ్ బొల్లం ప్రకాష్,మాజీ వార్డ్ మెంబర్ కుమా రస్వామి,నాయకులు పడిదల యా దగిరి, వెంకటేశ్వరరావు,అరూరి ఎ లియా,తాడెం మోహన్, మొగిలి, రాజు, శ్రీను,యాదగిరి,కుమా ర స్వామి,రాజేందర్,రవీంద్రాచారి తది తరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## మహాలక్ష్మి పథకం ఆర్టిసికి జీవం పోసింది

## ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

జూన్ 2, (ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రీజినల్ మేనేజర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ డి. విజయభాను జెండా ఆవిష్కరణ చేశారు. తెలంగాణ ఉద్యమంలో అనేకమంది అసువులు బాసారని, తెలంగాణ ఉద్యమం వరంగల్ జిల్లా నుంచి ప్రారంభమైందని, ముఖ్యంగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల నుంచి ఉద్యమం మొదలైందని, ఉద్యమ స్ఫూర్తి కి ప్రధాన కారణం ప్రొఫెసర్ జయశంకర్, బిరియాల జనార్దన్, మరియు అనేకమంది త్యాగాల ఫలితంగా తెలంగాణ వచ్చిందని అన్నారు. ఆర్టీసీ పిఓ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కార్మికుడు తిరుపతి కుమారుడు కడివండి నీరజ్ భరద్వాజ్ బీటెక్ చదువుతూ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ కోసం ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. తెలంగాణ ఆవిర్భావంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర ఎనలేని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు మనం తెలియజేయాలని వాటి ఫలితాలు పొందేందుకు అందరం కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకం ఆర్టిసికి జీవం పోసిందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం నష్టాలలో ఉన్న ఆర్టీసీని లాభాల బాటకు తీసుకువచ్చిందని అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రీజియన్ ఈ ఆర్థిక సంవత్సరం అన్ని పరామీటర్ లో మంచి పురోగతిని సాధించడం జరిగింది అని అన్నారు. దానికి ప్రధాన కారణం రీజినల్ మేనేజర్ డి. విజయభాను యొక్క మార్క్ ఉందని అన్నారు. వారి యొక్క సూచనలు సలహాలు మేరకు ఈరోజు ఆర్టీసీ వరంగల్ రీజియన్ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు. ముఖ్యంగా గత సంవత్సరం జూన్ నెలలో వరంగల్ రీజినల్ మేనేజర్ గా డి. విజయభాను చార్జి తీసుకున్న దగ్గర నుండి ఆర్టీసీ కార్మికుల శ్రేయస్సు కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ముఖ్యంగా డ్రైవర్ ల యొక్క ఆరోగ్య స్థితిగతుల కోసం ప్రతి డిపోలో హెల్త్ వాలంటీర్లను, సేఫ్టీ వార్డెన్, డి ఐ లను ప్రవేశపెట్టి ఎప్పటికప్పుడు డ్రైవర్ల యొక్క ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని వారికి కావలసిన మెడికల్ సదుపాయం అందించడం వలన సిక్ లు బాగా తగ్గాయని, అలాగే ఆర్టీసీ డాక్టర్లు మంచి ట్రీట్మెంట్ ఇవ్వడం వలన ఓ పి ప్రతి రోజు 200 పైచిలుకు పెరిగిందని, ఆర్టీసీ కార్మికుల ఆరోగ్యంపై హనుమకొండ డిస్పెన్సరీ డాక్టర్లు కీర్తి , మన్మోహన్లు కార్మికులకు మంచి ట్రీట్మెంట్ ఇవ్వడం వల్ల డ్రైవర్ కండక్టర్ యొక్క ఆరోగ్య పరిస్థితి మెరుగు పడటమే కాకుండా సిక్కులు కూడా బాగా తగ్గాయని అన్నారు. అంతేకాక ఆర్టీసీ కార్మికులు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లకుండా ఆర్టిసి హాస్పిటల్ లోనే ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని వారికి మంచి మెడిసిన్స్ అందించడం వల్ల హన్మకొండ డిస్పెన్సరీకి రద్దీ పెరిగిందని అన్నారు. కార్మికుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ చూపిస్తున్న డాక్టర్లను ఆయన అభినందించారు. అలాగే ఆర్టీసీ ఆదాయం తిప్పిన కిలోమీటర్ల విషయంలోఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 వరకు గత సంవత్సరంతో పోలిస్తే 29.51 లక్షల కిలోమీటర్లు, 134.66 కోట్ల రూపాయలు ఆదాయం సముపార్జించడం జరిగింది అని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఆక్యుపేషియ రేషియో 13 పాయింట్లు (77 నుండి 90 కి) పెరిగింది. ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు వరంగల్ రీజియన్ బస్సులలో సుమారు 1387 లక్షల మహిళా ప్రయాణికులు ప్రయాణించి సుమారు 617.18 కోట్ల రూపాయలు ఆదా చేసుకోవడం జరిగింది. ఇదేవిధంగా మే నెలలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రకటించిన గ్రాండ్ పీక్ ఛాలెంజ్ లో కూడా వరంగల్ రీజియన్ టార్గెట్ ఆదాయం మీద 109!! అధిక ఆదాయం సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడం జరిగింది. ఇదేవిధంగా మే 15 నుండి 26 వరకు జరిగిన సరస్వతీ నది పుష్కరాల సందర్భంగా వరంగల్ రీజియన్ మొత్తం 1503 బస్సులు నడిపి సుమారు 4.86 లక్షల ప్రయాణికులను సురక్షితంగా చేరవేయడం జరిగింది. ఈ పుష్కరాలు 12 రోజులపాటు 24 గంటలు బస్సులను నడిపి ఎలాంటి ప్రమాదాలు బ్రేక్ డౌన్ లేకుండా ప్రయాణికులకు సురక్షిత ప్రయాణాన్ని అందించినందుకు గాను జిల్లా అధికారుల నుండి ప్రత్యేక మన్ననలు పొందడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రవీందర్, రీజనల్ మేనేజర్ కార్యాలయ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, హనుమకొండ ఆర్టిసి డిస్పెన్సరీ డాక్టర్ మన్మోహన్ సింగ్, పి ఓ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ వీరన్న, ఏవో ఆఫీస్ సూపర్నెంట్ సురేందర్, పిఓ ఆఫీస్ డిప్యూటీ సూపర్నెంట్ జయప్రకాష్, ఆర్టీసీ విజిలెన్స్ సెక్యూరిటీ ఎస్ ఎస్ ఐ సతీష్ కుమార్, ఎఎస్ఐ జె. కవిరాజు, హెడ్ కానిస్టేబుల్ బాసని రవి. టీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి సాంబయ్య, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి నాగయ్య, చీఫ్ అడ్మినిస్ట్రేషర్ ఎల్లయ్య, మరియు రీజినల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది, ఏవో సెక్షన్ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానికులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేటలో అట్టహాసంగాసాగిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

**సన్న బియ్యం పంపిణీతో పేదల కండ్లల్లో ఆనందం**

**ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలి.**

**దేవుని చుట్టూ దెయ్యాలు ఉన్నాయట**

**తాయితలు కట్టడానికి సిద్ధంగా ఉండండి**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అవకతవకలకు పాల్పడొద్దు**

**జాగృతి పేరుతో వస్తున్నారు మహిళలు జర జాగ్రత్త.**

**నేను నాయకుడిని కాదు వర్ధన్నపేట ప్రజలందరికీ సేవకున్ని.**

**ఇందిరమ్మ ఇండ్ల పట్టాల కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**

**ఇండ్ల నిర్మాణంలో వర్ధన్నపేట రాష్టంలోనే ముందంజ**

**నిర్దేశించిన గడువులోగా లబ్ధిదారు ఇల్లు నిర్మించుకోవాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

*వరంగల్ కలెక్టరేట్ జూన్ 2 ప్రభాతవార్త:*

తెలంగాణ 12వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం సోమవారం అట్టహాసంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొనగా, దమ్మన్నపేట గ్రామానికి చెందిన మహిళా సంఘాల ప్రతినిధులు కోలాటాలతో నృత్యం చేస్తూ ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టాల పంపిణీ కార్యక్రమానికి వర్ధన్నపేట శాసనసభ్యులు మాజీ ఐపీఎస్అధికారి ముఖ్య అతిథిగా ముఖ్యంగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, నాడు ఇందిరమ్మ పేదల కోసం కన్న కలల సహకారం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కూడు,గుడ్డ, గూడు అందించడానికి కృత నిశ్చయంతో పనిచేస్తుందని అన్నారు. ఎందరో విద్యార్థులు త్యాగాల మీద పునాదులు వేసి, దళితులను ముఖ్యమంత్రి చేస్తానంటూ దగాకూరు మాటలతో అధికారంలోనికి వచ్చిన నాటి టిఆర్ఎస్ నేటి టిఆర్ఎస్ ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేసి వారి జీవితాల్లో అందాకారము నింపిన ఘనత వారికి దక్కిందన్నారు. ప్రజలందరి మద్దతుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీల పథకం ఎన్ని అడ్డంకులు వచ్చిన అమలు చేయడం జరుగుతుందన్నారు. అధికారం వచ్చిన అనతి కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని తెలిపారు. అందులో భాగంగానే ప్రతి పేదవారికి సన్నబియ్యం అందించి పేదలకన్నల్లో ఆనందం చూస్తున్నామని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు అయినందున మరో 15 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభ్యర్థించానని, అందుకు ముఖ్యమంత్రి త్వరలో మంత్రి మండలి లో చర్చించి ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గాలకు అదనంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తానని సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో క్షేత్రస్థాయిలో ఎలాంటి అవకతవగలకు పాల్పడవద్దని పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఎవరైనా ఇల్లు మంజూరు చేశానని అక్రమాలకు పాల్పడినట్లయితే లబ్ధిదారులు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. టిఆర్ఎస్ పార్టీ అధికారం పోవడంతో విచక్షణా కోల్పోయి దేవుని చుట్టూ దయ్యాలు ఉన్నాయంటూ మాట్లాడుతున్నారని, మరి ఆ దయ్యాలు తరిమికొట్టుటకు మీరందరూ తాయితలతో సిద్ధంగా ఉండాలని ఉద్భోదించారు. అంతేకాకుండా రైతు సంక్షేమం కోసం రైతు భరోసా మహిళల కోసం మహాలక్షి ్మ లో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం మొదలగు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు పేద విద్యార్థుల కోసం అత్యుత్తమ పాఠశాలను తీసుకురావడం జరిగిందని, వర్ధన్నపేటలోని నిర్మించుటకు అధికారుల సమన్వయ సహకారంతో ప్రభుత్వ భూమిని సూచించినట్లయితే పేదలకు మెరుగైన విద్య అందించుటకు సహకరించవనితారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారు నిర్దేశించిన గడువులోగా ఇండ్లను నిర్మించుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివిధ కారణాలతో ఇల్లు నిర్మించుకొని పేదల ఇండ్లను జిల్లాలోని ప్రజాప్రతినిధుల సహకారంతో తొలగించడం జరుగుతుందని వారి స్థానంలో వెయిటింగ్ లిస్టులో ఉన్న పేదలకు ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటి నిర్మానుల దశలవారీగా లబ్ధిదారులకు నిధులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు నిధుల మంజూరు లో ఎవరి ప్రమేయం ఉండదని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక ఆప్ ద్వారానే పనులను ఎప్పటికప్పుడు సమీక్షాలు నిర్వహించి మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వర్ధన్నపేట మండలం వెంకట్రావుపల్లి ముందంజలో ఉండడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మారినేని రవీందర్రావు, వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కమ్మగాని ప్రభాకర్ జక్కి గోపాల్ పర్వతగిరి రాయపర్తి వర్ధన్నపేట హసన్పర్తి మండలాల తాసిల్దార్లు ఎంపీడీవోలు వెంకటరమణ శంకర్ వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు మహిళా గ్రామైక్య సంఘాల అధ్యక్షులు వివోఏలు సభ్యులు భారీ ఎత్తున తరలివచ్చారు.



## పేదల కలలు నెరవేరుస్తాం..

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పేదలు కన్న కలలు నెరవేరుస్తాంసీయం నాయకత్వంలో పేదల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని అందుకే పేదలు కన్న కలలు నెరవేరుస్తామని రాష్ట్ర ఆర్థిక గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డితో కలిసి క్యాంప్ కార్యాలయంలో సోమవారం మంత్రి విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన పనులు కొనసాగిస్తూనే, పేదలకోసం అనేక సంక్షేమం పథకాలు చేపట్టామన్నారు.ధరణి స్థానంలో భూభారతి చట్టం తీసుకురావడం జరిగిందని భూభారతితో ప్రతీ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్రంలో నాలుగు జిల్లాలలోని 4మండలాలను పైలట్ ప్రాజెక్టు గా తీసుకోవడం జరిగిందని, తదనంతరం 28జిల్లాలలోని 28మండలాలను తీసుకోవడం జరిగిందన్నారు. జూన్ మూడవ తేదీ నుండి 20వ తేదీ వరకు 18రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాల్లో దరఖాస్తులు ఇచ్చి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు.సాధ్యమైనంతవరకు ప్రతీ గ్రామంలో అధికారులు సమస్యలను, ఆగస్టు 15నాటికి పరిష్కరించనున్నట్లు చెప్పారు.సర్వేయర్‌ల సమస్య పరిష్కారం చేసేవిధంగా ప్రభుత్వం పనిచేస్తుందని, లైసెన్సింగ్ సర్వేయర్‌లు 6వేల మందిని తీసుకునేందుకు పదివేల మంది వద్ద దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. వీరందరికీ శిక్షణ ఇచ్చి పరీక్ష పెట్టి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. 10,956 రెవెన్యూ గ్రామాలకుగాను 3500మందిని ఎంపిక చేసి పంపించినట్లు తెలిపారు.మొత్తంగా ఈ ఐదు సంవత్సరములలో 20లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు ఒకటిన్నర సంవత్సరంలోనే నాలుగున్నర లక్షల ఇళ్లు మంజూరు చేసినట్టు చెప్పారు. 400చదరపు అడుగుల నుండి 600చదరపు అడుగుల లోపు మాత్రమే నిర్మించుకోవాలని బిల్లులను వెంటనే చెల్లించడం జరుగుతుందన్నారు. పేదలకు అండగా ప్రభుత్వం 200యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు 500రూపాయలకే గ్యాస్ సిలిండర్, 10లక్షలతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయడమే కాక హామీఇవ్వకపోయినా పేదల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సన్న బియ్యం పంపిణీ చేపట్టమన్నారు.17లక్షల మందిని రేషన్ కార్డులలో కొత్తగా నమోదు చేశామని, కొత్త రేషన్ కార్డులు త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. యువతకు 58 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. సన్నరకం వడ్లకు 500రూపాయలు బోనస్‌గా ఇచ్చామన్నారు.రాజీవ్ యువ వికాస కార్యక్రమం సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన వారికి ఇవ్వాలని కొంత సమయాన్ని తీసుకుంటున్నట్లు చెప్పారు.అంతకుముందు పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి తో కలిసి పాలకుర్తి చౌరస్తాలో తెలంగాణ తెలుగు తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు సమర్పించి నమస్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డిసిపి రాజమహేంద్ర నాయక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమానికి కృషిచేయాలి

**- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**

*జనగామ టౌన్, జూన్2 ప్రభాతవార్త:*

పేదల సంక్షేమానికి కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం, జిల్లా కేంద్రంలోని సాయిరామ్ ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్, ఆర్డీఓ గోపీరామ్, గృహ నిర్మాణ పీడీ మాతృనాయక్, డీఏఓ రామారావునాయక్, ఆర్టీఏ సభ్యులు చిలువేరు అభిగౌడ్, తహసీల్దార్ హుస్సేన్ లతో కలిసి ముఖ్య



అతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ముందుగా అందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభదినాన ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించండం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతినిరుపేదకు ఇల్లు రావాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. నిజమైన పేదలకు మాత్రమే ఈ ఇందిరమ్మ ఇళ్లను అందించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదల సంక్షేమానికి పాటుపడాలన్నారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు నియోజకవర్గాల వారీగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఇవ్వడం జరుగుతుందని, మొదటి విడతలో 272మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరవ్వగా, 170మంది అర్హులు బేస్మెంట్ స్థాయిలో నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. మరికొందరు పైకప్పు స్థాయి వరకు, గోడలు, కిటికీలు, తలుపుల వరకు నిర్మాణాలు పూర్తి చేశారన్నారు. ప్రతి దశలో లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని వెల్లడించారు. ఈ పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తదనంతరం అర్హులైన 110మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను అందజేశారు. అలాగే నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా పలువురు రైతులకు వరి, పెసర విత్తనాల సంచులను అందించారు.అంతకుముందు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పాటలకు చేసిన నృత్యాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈఓ భోజన్న, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, మత్స్యశాఖ అధికారి రాణా ప్రతాప్, జీసీడీఓ గౌసీయా బేగం, వివిధ మండలాల ఎంపిడిఓలు, ఇతర అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

*నర్మెట, జూన్ 2 ప్రభాతవార్త:*

నర్మెట మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలుచేసి అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు జండాలను ఆవిష్కరించారు. రాజకీయ పార్టీలు కుల యువజన సంఘాలు ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ రామానుజాచార్యులు, సిఐ అబ్బయ్య, ఎంపీడీవో బోడపాటి అరవింద్ చౌదరి, బీఆర్ఎస్ తదితర పార్టీల బాధ్యులు డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, చింతకింది సురేష్, పలుపార్టీల నాయకులు ప్రజ్ఞాపురం శ్రీధర్, భూక్య జయరాం, బాల్ సింగ్, పరుశురాములు, తీగుళ్ల రవీందర్, గోల్కొండ రవి, పరిధిల యాదయ్య, బండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధే నా ఎజెండా..

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతానని స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. సోమవారం స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం లోని శివునిపల్లి లోని సిరిపురం గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, నియోజకవర్గ శాసన సభ్యులు కడియం శ్రీహరి, ముఖ్య అతిధులుగా పాల్గొని తెలంగాణ తల్లి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాల సమర్పించి నమస్కరించారు. తదనంతరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ...నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, అందుకు నిరంతరం శ్రామిస్తానన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు అయ్యాయని, ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షల చొప్పున సుమారు 175 కోట్లు ఖర్చవుతుందన్నారు. ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోమని లబ్ధిదారులు లంచం ఇచ్చి ఇల్లు మంజూరు చేసుకుంటే రద్దు చేయిస్తామన్నారు. అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. అవినీతికి తావులేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. తదనంతరం సాంస్కృతి కార్యక్రమాలలో చాగల్లు జడ్పీ హైస్కూల్, కేజీబీవీ, జనగామ కూచిపూడి కళాక్షేత్రం విద్యార్థినుల నృత్యాలు ప్రేక్షకులను అలరింప చేశాయి. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు శాసనసభ్యులు చేతుల మీదుగా ఎనిమిది కోట్ల 40 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 39మంది రైతులకు విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ డిఎస్ వెంకన్న డిఆర్డిఓ వసంత డిపిఓ స్వరూప మున్సిపల్ కమిషనర్ రవీందర్ మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిని ఫ్లోరెన్స్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు చిల్పూర్ గుట్ట చైర్మన్ శ్రీధర్ మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ తల్లివిగ్రహం ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

పాలకుర్తి, జూన్ 2 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్రంలో రెండవ తెలంగాణ తల్లివిగ్రహాన్ని ఆవిష్కరించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలో మొదటి నూతన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. అనంతరం రెండవ విగ్రహాన్ని పాలకుర్తిలో ఆవిష్కరించడం విశేషంగా నిలిచింది. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాంస్కృతికంగా, రాజకీయంగా ఎంతో గొప్పదైన చరిత్ర కలిగిందని, తెలంగాణ తల్లి విగ్రహం మన జాతియైన ఆకాంక్షలకు, మన భవిష్యత్తుకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. పాలకుర్తిలో ఈ విగ్రహం ఏర్పాటవడం గొప్ప విషయమని, ఇక్కడి ప్రజలు గొప్ప చరిత్రను కలిగి ఉన్నారన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ విగ్రహం స్థానిక ప్రజల ఆత్మగౌరవానికి, మహిళల సంక్షేమానికి ఒక ప్రతీక. తెలంగాణ ఆడబిడ్డ ఎదుగుదలకు ఇది చిహ్నంగా నిలుస్తుందన్నారు. పాలకుర్తిలో రెండవ విగ్రహం ఏర్పాటు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ద్వారా మన సంస్కృతి, మన మూలాల పట్ల గౌరవాన్ని వ్యక్తీకరించాయని, ఇది కేవలం విగ్రహ ఆవిష్కరణ మాత్రమే కాక, మహిళా శక్తికి అంకితమైన ఘట్టం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలతో అలంకరించడం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రఘునాథపల్లి, జూన్2 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు సోమవారం రఘునాథపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఏండీ మోసిన్ ముస్తభా, ఎంపీడీఓ కార్యాలయంవద్ద స్పెషల్ ఆఫీసర్, స్థానిక సర్కిల్ కార్యాలయంలో సిఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద ఏస్ఐ సరేష్. రైతు వేదిక ఏఈఓ కళ్యాణి, మండలకేంద్రంలో బస్టాండ్ వద్ద బీఆర్ఎస్, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రేస్ పార్టీ నాయకులు జాతీయ జెండాలను ఏగురవేశారు. గ్రామపంచాయితీల వద్ద పంచాయితీ కార్యదర్శిలు, స్పెషల్ ఆఫీసర్లు జాతీయ జెండాను ఏగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

– కస్తూర్బా స్కూల్లో..:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమ వారం మండలంలోని ఖిలాషా పురం గ్రామ శివారులో గల కస్తూర్బా స్కూల్లో కస్తూర్బా స్కూల్ స్పెషల్ ఆఫీసర్ జి.హేమలత జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణలో అమరుల త్యాగాలు మరువలేనీవంటు వారికీ ఘనంగా నివా ళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్కూల్ సిఆర్టిలు, సిబ్బంది పాల్గొన్నారు.

– బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల పార్టీ ఇంచార్జ్ ఎర్రోళ్ల కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, లోక్కుంట్ల శృజన్, కొర్ర రాజేందర్ నాయక్, మడ్ల పల్లి సునీత, దుబ్బాక హరీష్ గౌడ్, ఎడ్ల బాల రాజు, ముక్క పురుష రాములు, మాడ్లపల్లి రాజు, ముప్పిడి సాంబ, కోళ్ల అశోక్, కదిరి శ్రీనివాస్, దుబ్బాక సైదులు, మధు, సురేష్, ఉమేశ్, రోహిత్, సుమన్, నితిన్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు

బచ్చన్నపేట, జూన్ 2 ప్రభాతవార్త :

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం చేపట్టనున్న రెవెన్యూ సదస్సులను ఆయా గ్రామాల రైతులు వినియోగించుకోవాలని ఇన్చార్జ్ తహసీల్దార్ ఫణికిషోర్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 23రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ గ్రామంలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. భూ సమస్య లు ఉన్న రైతులు సంబంధిత పత్రాలతో ఈ సద స్సుకు హాజరై నిర్దేశిత నమూనాలో అర్జీని నింపడా నికి తమ సిబ్బంది సహాయ పడుతారని, పూర్తి చేసిన అర్జీని ఈ సదస్సులో అందజేయాలన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులను వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాల వారిగా ఈ నెల 3న బసిరెడ్డిపల్లి, 4న బండనాగారం, సాల్వాపూర్, 5న కేసిరెడ్డిపల్లి, మన్సాన్ పల్లి, 6న కొన్నె, 9న తమ్మడపల్లి, లింగంపల్లి, 10న పోచన్నపేట, దబ్బగుంటపల్లి, 11న చిన్నరామన్ చర్ల, 12న నారాయణపురం, పుల్లగూడ, 13న పడ మటికేశ్వాపూర్, నాగిరెడ్డిపల్లి, 16న కట్కూర్, గం గాపూర్, 17న ఆలంపూర్, 18న బచ్చన్నపేట, 19న లక్ష్మాపూర్, 20న కొడవటూర్ గ్రామాల్లో సదస్సులు ఉంటాయన్నారు. తహసీల్దార్ ఫణికిషోర్, సీనియర్ అసిస్టెంట్ రాకేష్, ఆర్ఎ వంశీకృష్ణ, సర్వేయర్ నర్మద, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, రాజపో చయ్య ఒక టీం, నయాబ్ తహసీల్దార్ స్రవంతి, ఎం పీఎస్ఓ నాగరాజు, ఏఆర్ఎ మున్వర్, జూనియర్ అసిస్టెంట్ యాకన్న, రికార్డు అసిస్టెంట్లు రజిత, గంగాస్వప్న మరో టీంగా వెళ్లి గ్రామ సదస్సుల్లో అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు.



# టిజిఓ ఆధ్వర్యంలో సుసంపన్న జనగామచరిత్ర ఫోటోగ్యాలరీ ప్రారంభం

జనగామ టౌన్, జూన్ 2 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వ అధికారుల (టి.జి.ఓ) జనగామ బృందం రూపొందించిన జనగామ జిల్లా యొక్క సుసంపన్న చరిత్ర, వారసత్వం, ప్రొఫైల్, ప్రముఖ వ్యక్తుల పరిచయాలతో కూడిన అద్భుతమైన ఫోటో గ్యాలరీని సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్, గౌరవఅతిథులు ప్రారంభించి తిలకించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం 10గంటలకు జనగామలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్ మీడియా సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ముఖ్య అతిథులు ప్రభుత్వ విప్ బీర్ల ఇలయ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆలోచనకు ప్రతిరూపంగా రూపొందిన ఈ ఫోటో గ్యాలరీలో టిజిఓ జనగామ బృందం డైరీ/హ్యాండ్బుక్ 2025-26 కోసం సిద్ధం చేసిన ఆకర్షణీయ చిత్రాలను ప్రదర్శించారు. ఇది జిల్లా యొక్క సాంస్కృతిక, చారిత్రక వారసత్వానికి నిదర్శనంగా నిలుస్తూ, జనగామ యొక్కప్రత్యేక గుర్తింపుతో కూడిన దృశ్య కథనాన్ని అందిస్తుందనీ కలెక్టర్ అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిజిఓ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాసు, సభ్యులు, జిల్లా అధికారులు, మీడియా ప్రతినిధులు, అతిథులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, బీర్ల ఇలయ్య కడియం శ్రీహరిలు ఈ ప్రాజెక్టును విజయవంతం చేసిన టిజిఓ జనగామ బృందం అంకితభావం సృజనాత్మకతను ప్రశంసించారు. ఈ గ్యాలరీ జిల్లా వారసత్వాన్ని ప్రోత్సహించడంలో భవిష్యత్ తరాలను ప్రేరేపించడంలో కీలక పాత్ర పోషిస్తుందనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. తమఆలోచనను మాతో పంచుకొని ప్రోత్సహించి మద్దతు ఇచ్చిన కలెక్టర్కు టిజిఓ అధ్యక్షుడు శ్రీనివాసు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా యొక్క శక్తివంతమైన వారసత్వ చరిత్ర చిత్రాలను తిలకించి తమ అభిప్రాయాలు, సూచనలు దిగువ సెల్ నెంబర్ కు వాట్సాప్ ద్వార మేసేజ్ ద్వారా లేదా కాల్ చేసి చెప్పవచ్చునని శ్రీనివాస్ తెలిపారు.



# ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ప్రాంగణ నియామకాలలో ఉద్యోగాలు

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ కొత్తగూడెం విద్యార్థులు హైదరాబాద్, హైటెక్ సిటీ లోని డి.ఎస్.కే. సాఫ్ట్ వేర్ కంపెనీ లో"ఫ్రంట్



ఎండ్ డెవలపర్"లుగా 6గురు కంప్యూటర్ సైన్సు ఇంజనీరింగ్ విద్యార్థులు డి.సత్యారెడ్డి, ఎం.సాయి పవన్, ఎస్.అరవింద్, టి. పుష్కరాణి, ఎం.మనస్వి, ఎం.వర్షిత ప్రాంగణ నియామకాలు పొందినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ టి.జగన్మోహన్ రాజు, యూనివర్సిటీ ప్లేస్ మెంట్ డైరెక్టర్ డాక్టర్ చిర్రా రాజు ఒక ప్రకటనలో తెలిపారు, ఎంపిక అయిన విద్యార్థులు హైదరాబాద్, హైటెక్ సిటీ లో పని చేయవలసి ఉంటుంది, వీరికి వార్షిక వేతనం 6లక్షలు ఉంటుంది అని, మొదటి మూడు నెలలు ట్రైనింగ్ ఉంటుంది అని, అనంతరం హైటెక్ సిటీ లోని డి.ఎస్.కే. సాఫ్ట్ వేర్ కంపెనీ లో పూర్తీ స్థాయిలో పనిచేయవలసి ఉంటుందని, వీరిని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, కాలేజీ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ వి. రాము, అబినందించారు.

# యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య నరసింహచారి

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ సుబేదారి, పి.జి.కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా కామర్స్ విభాగ ఆచార్యులు



ఆచార్య ఎస్. నరసింహచారి ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు. ఆచార్య నరసింహచారి ప్రస్తుత ప్రిన్సిపాల్ ఆచార్య పి. వరలక్ష్మి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు, గతం ఆచార్యచారి అడ్మిషన్‌ల సెల్ డైరెక్టర్‌గా, ఇంటర్నల్ క్వాలిటీ అస్స్యురేన్సు సెల్ సంచాలకులుగా, పరిక్షల విభాగ నియంత్రణ అధికారి గా పని చేసారు. పలువురు బోధనా, బోధంతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య నరసింహచారిని అబినందించారు.

# కే హబ్ ఇన్చార్జి కోఆర్డినేటర్ గా కిరణ్ కుమార్

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల సి.ఎస్.ఇ విభాగ ఒప్పంద అధ్యాపకుడు బి.కిరణ కుమార్ కు కే-హబ్ కు ఇంచార్జ్ కోఆర్డినేటర్‌గా నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు. పలువురు బోధనా, బోధంతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు బి.కిరణ్ కుమార్‌ను అబినందించారు.

# మహిళా పిజికళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా సుంకరి జ్యోతి

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త :**

సుబేదారి లోని కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా పి.జి.కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా తిరిగి ఉత్తర్వులు వచ్చేంత వరకు, యూనివర్సిటీ ఆర్ట్సు అండ్ సైన్సు కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.జ్యోతిని నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ డాక్టర్ జి.మధుశ్రీ పదవి కాలం పూర్తీ కావటం తో ఈ ఖాళి ఏర్పడింది. పలువురు బోధనా, బోధంతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య జ్యోతిని అబినందించారు.

# ఐఐటి అడ్వాన్సులు 2025 ఫలితాల్లో శివాని జూనియర్ కాలేజ్ ప్రభంజనం

**జూన్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఐఐటి 2025 ఫలితాల్లో శివాని జూనియర్ కాలేజ్ విద్యార్థులు టాప్ ర్యాంకులతో జిల్లాలో ప్రభంజనం సృష్టించారు. సోమవారం ప్రకటించిన ఐఐటి అడ్వాన్సుడ్ 2025 ఫలితాల్లో శివాని జూనియర్ కాలేజ్ విద్యార్థులు జాతీయస్థాయి పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి అత్యున్నత ర్యాంకులు సాధించారు. ప్రతిభవంతులైన విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం అందరికీ సాధ్యమే కానీ, సాధారణ విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం శివా నీకే సాధ్యం. గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలను సాధిస్తూ సోమవారం ప్రకటించిన ఐఐటి అడ్వాన్స్ 2025 ఫలితాల్లో జాతీయస్థాయి ర్యాంకులను సాధించిన శివాని విద్యార్థిని విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ పి .స్వామి ప్రిన్సిపల్ జి. సురేందర్ రెడ్డి, వి. చంద్రమోహన్, డైరెక్టర్లు టి. రాజు , ఎన్. రమేష్, ఏ. మురళీధర్, వి. సురేష్, కే. సంతోష్ రెడ్డి లు అభినందనలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. శివాని విద్యార్థుల జాతీయస్థాయి ఐఐటి 2025 ర్యాంకులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.1) బి. అభినయ్ హాల్ టికెట్ నెంబర్ 256198018, ఆల్ ఇండియా ర్యాంక్ 98,2) జి. రమేష్. హాల్ టికెట్ నెంబర్ 256195012, ఆల్ ఇండియా ర్యాంక్ 536, 3) జె. సురేందర్ హాల్ టికెట్ నెంబర్ 256195234, ఆల్ ఇండియా ర్యాంక్ 548.4) జీ. తరుణ్, హాల్ టికెట్ నెంబర్ 256196032, ఆల్ ఇండియా ర్యాంక్ 632.5) బి. సందీప్ హాల్ టికెట్ నెంబర్ 256127166, ఆల్ ఇండియా ర్యాంక్ 1756.6) జే. యాకేష్. హాల్ టికెట్ నెంబర్ 256195143, ఆల్ ఇండియా ర్యాంక్ 1944.7) బి గణేష్ హాల్ టికెట్ నెంబర్ 256196077, ఆల్ ఇండియా ర్యాంక్ 2361. ఐఐటి ఫలితాల్లో జాతీయస్థాయిలో శివాని జూనియర్ కాలేజ్ పై ర్యాంకుల ను సొంతం చేసుకుంది.



SHIVANI JUNIOR COLLEGE

IIT-అడ్వాన్స్‌డ్ -2025 ఫలితాలలో శివాని ప్రభంజనం

| Sl. No. | Hall Ticket No. | Name of the Student | RANK |
| --- | --- | --- | --- |
| 1 | 256198018 | B. ABHINAY | 98 |
| 2 | 256195012 | G. RAMESH | 536 |
| 3 | 256195234 | J. SURENDAR | 548 |
| 4 | 256196032 | G. THARUN | 632 |
| 5 | 256127166 | B. SANDEEP | 1756 |
| 6 | 256195143 | J. YAKESH | 1944 |
| 7 | 256196077 | B. GANESH | 2361 |

# గంగారం లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

**గంగారం జూన్ 02ప్రభాతవార్త**

గంగారం మండల లో సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్బంగా పలు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ చేశారు ఎంపిడిఓ కార్యాలయంలో,ఎంపిడిఓ అప్పారావు,తహసిల్దార్ కార్యాలయంలో,



తహసిల్దార్, బాలకిషన్, పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ రవికుమార్,ప్రభుత్వ పాఠశాలలతో పాటు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గంగారం మండల కేంద్రం లో జండా ఆవిష్కరణ చేశారు అనంతరం తెలంగాణ ఉద్యమాల్లో వీరమరణం పొందిన అమరవీరులకు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ అధికారులు,ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిపి,సువర్ణపక సరోజన జగ్గారావు, మాజీ జడ్పిటిసి,ఈసం రామా,వైస్ ఎంపిపి,మూడీగా వీరభద్ర పోతయ్య,మండల కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# విజేత జర్నలిస్ట్ టీమ్...

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మానకొండూరు నియోజకవర్గం క్రికెట్ టోర్నమెంట్స్ కొనసాగుతున్నాయి, అందులో భాగంగా సోమవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తుపల్లమల్లేశం తో




కలిసి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ టాస్ వేసి ప్రెస్ వర్సెస్ పొలిటికల్ మ్యాచ్ ప్రారంభించారు, ప్రెస్ వర్సెస్ పొలిటికల్ టీం మ్యాచ్ రసవత్తరంగా కోనసాగింది. ఇందులో ప్రెస్ టీం 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ టోర్నమెంట్ ఈనెల 10వ తేదీన ఎమ్మెల్యే జన్మదినోత్సవ సందర్భంగా ముగింపు కార్యక్రమం ఉంటుందని, ఈ టోర్నమెంట్లో మన కొండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా 32 టీంలు పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజమని, యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గంలో నడవాలని, క్రీడాలపై దృష్టి సారించి శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.

# నేటి నుండి గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు

**ఈ నెల 3 నుండి 20వ తేదీ వరకు గ్రామాల్లో నిర్వహన**

**తహసీల్దార్ ముద్దసాని రమేష్**

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

రైతుల భూ సమస్యల పరిష్కారం అత్యంత వేగవంతం చేయుటకు తెలంగాణ ప్రభుత్వం, రెవెన్యూ శాఖ ప్రారంభించిన భూభారతి రైతు రెవెన్యూ సదస్సు లు చిగురుమామిడి మండలం లో వివిధ గ్రామాల్లో ఈ నెల 3నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ముద్దసాని రమేష్ సోమవారం రోజున విలేకరుల సమావేశం లో తెలిపారు. వీరు మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న రైతులు తమ అర్జీని నిర్దేశించిన అప్లికేషన్ ఫారం లో పూర్తి వివరాలు పూరించి, సంబందించిన భూ ఆధార పత్రాలతో ఇచ్చి రసీదు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. అర్జీదారు వివరాలతో బాటు ఆధార్ కార్డు నెంబర్, ఫోన్ నెంబర్ కూడా అప్లికేషన్ ఫారం మీద తప్పకుండా రాయాలన్నారు. భూ సదస్సులు 03 వ తేదీ కొండాపూర్,04, 05, ముల్కనూర్,06 నుండి 09 వరకు ఇందుర్తి,09, 10 చిగురుమామిడి11,నవాబుపేట12,రేకొం13,బొమ్మనపల్లి16, 17 తేదీల్లో సుందరగిరి18, రామం19, ముదిమణిక్యం20 వ తేదీ ఉల్లంపల్లి గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ఉంటుందన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహణ కొనసాగినప్పుడు భూ సమస్యలు ఉన్న రైతులు తప్పకుండా కార్యక్రమంలో హాజరై సమస్యలు తెలపాలన్నారు. మీ ఊరిలో జరిగే ఈ కార్యక్రమం లో రైతులు పాల్గొని విజయవంతం చేసుకోవాలని తహసీల్దార్ కోరుతున్నారు.

# నేటి నుండి పల్లెల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు..

**.రైతులు సద్వినియోగం చేసుకోవాలి..**

**మానకొండూర్ తాహసిల్దార్ విజయ్ కుమార్..**

**మానకొండూర్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారం కోసం నేటి నుండి ఈనెల 20 వరకు మండలంలోని ప్రతి పల్లెలో నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సులను మండల రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు మండల తాహసిల్దార్ విజయ్ కుమార్ సోమవారం తెలిపారు. మండలంలో మంగళవారం ముంజంపల్లి, ఈదుల గట్టపెల్లి, ఈనెల 5న మానకొండూర్, చెంజర్ల, 6న గట్టుదుద్దనపల్లి, 9న గంగిపల్లి, 10 న కొండపలకల, 11న అన్నారం, 12 న వెల్ది, 13 న పచ్చునూర్, 16న ఊటూర్, 17 న వేగురుపల్లి, లింగాపూర్, 18 న కెల్లేడు, 19 న వన్నారం, 20 న లలితాపూర్, దేవంపల్లి, గ్రామాలలో తేదీల వారిగా భూభారతి రెవెన్యూ సదస్సులు ప్రభుత్వ నిర్వహిస్తుందని, రైతులు రెవెన్యూ సదస్సులో పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని తాహసిల్దార్ కోరారు.

# శ్రీ సోమేశ్వరస్వామికి బంగారు నాగాభరణం

**పాలకుర్తి, జూన్ 2 ప్రభాతవార్త :**
స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి వారికి ఓ అజ్ఞాతభక్తుడు బంగారు నాగాభరణం సమర్పించినట్లు ఆలయ ఈవో



సల్వాది మోహన్ బాబు తెలిపారు. సోమవారం అజ్ఞాత భక్తులు సోమేశ్వర స్వామిని దర్శించుకొని రూ.24లక్షల విలువైన 449గ్రాముల బంగారు నాగాభరణం స్వామివారి ప్రాణమట్టంపై అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మహామండపంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబుకు అందజేశారు. భక్తుడిని ఈవో, అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలలో ఎమ్మెల్యే శ్రీహరి


**రఘునాథపల్లి, జూన్ 2 ప్రభాతవార్త :**
ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని అశ్వరావుపల్లిలో



గౌడ కులస్తుల ఆద్వర్యంలో జరిగిన శ్రీ కంఠమహేశ్వరస్వామి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ కంఠమహేశ్వరస్వామి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు, దీవెనలు గ్రామస్తులందరిపై ఉండాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దాసరి అనిత, కోళ్ల రవి గౌడ్, గౌడ సంఘం నాయకులు కుర్ర పాపయ్య, పరుశరాములు, నామాల బుచ్చయ్య, కుర్ర రాజు, రాగుల కొమురయ్య, చెరుకు శంకరయ్య, సాయిలు, రావుల అంజనేయులు, భీమగోని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బచ్చన్నపేట, జూన్ 2 ప్రభాతవార్త :**
మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్వీట్లు పంచి పెట్టారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఫణికిశోర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద మల్లికార్జున్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై హమీద్, మండల ఆరోగ్యశాఖలో డాక్టర్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీలో ప్రత్యేకాధికారి రామారావునాయక్, శ్రీనిధి కార్యాలయం వద్ద ఏపీఎం నాగేశ్వర్రావు, విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఈవో వెంకట్ రెడ్డి, ఆదర్శ పాఠశాల వద్ద ప్రిన్సిపల్ భారతీదేవి. తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట మేనేజర్ గురుప్రీత్సింగ్, సెంట్రల్ బ్యాంకు వద్ద గోపి నాయక్ ,ఎస్సీ హాస్టల్‌వద్ద వార్డెన్ గొర్రె మహేందర్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల పార్టీగద్దెల వద్ద ఆయా పార్టీల నేతలు నరేందర్, మహత్మచారి, మహేశ్, చెంద్రారెడ్డి, బాలకిషన్ గౌడ్, నూకల బాల్‌రెడ్డి, మసూద్, నరెడ్ల బాల్‌రేడ్డి, గంగం సతీశ్ రెడ్డి, పోచన్నపేటలో పార్టీ గద్దె వద్ద మహేందర్‌రెడ్డిలతో పాటు ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి చేయూత

**తరిగొప్పుల, జూన్ 2 ప్రభాతవార్త:**
అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మంచినీళ్ల రామచంద్రం (70) ఇటీవల



అనారోగ్యం తో మృతి చెందాడు. రెయిన్బో యూత్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మృతుని కుమారుడు రమేష్ ను పరామర్శించి 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందించి సానుభూతి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు భోగం అనూప్, మాజీ అధ్యక్షుడు అంకం రాజు, సభ్యులు మంచినీళ్ల హరిప్రసాద్, జొన్నగోని రవీందర్, అక్తర్, సాంబరాజు పాల్గొన్నారు.

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బచ్చన్నపేట, జూన్ 2 ప్రభాతవార్త :**
మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్వీట్లు పంచి పెట్టారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఫణికిశోర్, ఎంపీడీవో



కార్యాలయం వద్ద మల్లికార్జున్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై హమీద్, మండల ఆరోగ్యశాఖలో డాక్టర్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీలో ప్రత్యేకాధికారి రామారావునాయక్, శ్రీనిధి కార్యాలయం వద్ద ఏపీఎం నాగేశ్వర్రావు, విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఈవో వెంకట్ రెడ్డి, ఆదర్శ పాఠశాల వద్ద ప్రిన్సిపల్ భారతీదేవి. తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట మేనేజర్ గురుప్రీత్సింగ్, సెంట్రల్ బ్యాంకు వద్ద గోపి నాయక్ ,ఎస్సీ హాస్టల్‌వద్ద వార్డెన్ గొర్రె మహేందర్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల పార్టీగద్దెల వద్ద ఆయా పార్టీల నేతలు నరేందర్, మహత్మచారి, మహేశ్, చెంద్రారెడ్డి, బాలకిషన్ గౌడ్, నూకల బాల్‌రెడ్డి, మసూద్, నరెడ్ల బాల్‌రేడ్డి, గంగం సతీశ్ రెడ్డి, పోచన్నపేటలో పార్టీ గద్దె వద్ద మహేందర్‌రెడ్డిలతో పాటు ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో రాష్ట్ర అవతరణ వేడుక

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా ముందుకు పోవాలంటే మనమందరం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. తెలంగాణలో వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం విద్యా వైద్య రంగాలు కూడా పురోగమిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహాన్ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం అవుదాం

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త :**
"తెలంగాణా రాష్ట్ర ప్రగతి లో భాగస్వామ్యం అవుదాం" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణం లో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అధ్యక్షతన నిర్వహించిన "తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ




దినోత్సవ సంబరాల" కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు, దశాబ్దాల కాల రాష్ట్ర ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణా ను సాకారం చేసుకున్నాం, దానికి అసువులు బాసిన అమరులకు శ్రద్ధాంజలి ఘటించాలి అన్నారు, ఆత్మాభిమానం, నీళ్ళు, నిధులు, నియామకాలు, భావోద్వేగాల తెలంగాణా శాంతియుతంగా సాదించటంలో, మహనీయుల స్ఫూర్తి మరువలేము అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయం తెలంగాణా ఉద్యమం లో కీలక పాత్ర వహించింది అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం స్వాగత ఉపన్యాసంలో మాట్లాడుతూ రైజింగ్ తెలంగాణ దిశగా, దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణా ఎదుగుతున్న క్రమంలో మన అందరితోడ్పాటు అవసరం అన్నారు. అంతకు ముందు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి.రమ, డాక్టర్ చిర్రా రాజు, అనితారెడ్డితోపాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల సంయోజకులుగా వ్యవహరించారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కృతిక ప్రియ చందనకు అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త :**
కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం వాలంటీర్, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని కృతిక ప్రియ చందన జూన్ 5, 6 తేదిలలో, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ, మినిస్ట్రీ అఫ్ యూత్ ఎంపవర్‌మెంట్ అండ్ స్పోర్ట్స్ అధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలోని మంగుళూరు లోని, యోనేపోయా డీమ్డ్ యూనివర్సిటీ లో జరుగు "గ్లోబల్ యూత్ సమ్మిట్-2025" కు ఎంపిక అయినట్లు విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కూడా కృతిక ప్రియ చందన జి 20 దేశాల ప్రెసిడెన్సీ వక్తృత్వ పోటీలలో రాష్ట్ర స్థాయి రెండవ బహుమతి సాదించి, గవర్నర్ తమిళిసై నుంచి అభినందనలు పొందారు. న్యూఢిల్లీ, పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో నిర్వహించిన యూత్ పార్లమెంట్‌లో పాల్గొన్నారు. ఐ.ఐ.టి రుర్కిలో జరిగిన కార్యక్రమం ఏక భారత శ్రేష్ఠ భారత్ కు ఎంపిక అయినట్లు తెలిపారు. కృతిక ప్రియ చందనను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.భిక్షాలు అభినందించారు.

